LGTV
# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,118 | పేజీలు -12 | మంగళవారం - 24 - ఫిబ్రవరి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

## తెలంగాణ ప్రయోజనాలపై
# రాజీపడేది లేదు

- నీటి సమస్యలపై అసెంబ్లీలో చర్చకు రావాలని కేసీఆర్‌కు సూచన
- కాళేశ్వరం ప్రాజెక్టును వృథాగా పోనివ్వమని స్పష్టం
- రెండేళ్లలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని హామీ
- దేవాదుల భూసేకరణకు రూ. 600 కోట్లు కేటాయిస్తామని ప్రకటన




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు నదీ జలాలను మళ్లించేందుకు తాను మద్దతిస్తున్నానంటూ చేస్తున్న విమర్శల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర నీటి హక్కుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని ఉద్ఘాటించారు. మిగతా.. 2లో

## డీజీపీ గారూ... అవి ఫేక్ న్యూస్ క్లిప్పింగ్స్




- సోషల్ మీడియాలో రెచ్చగొట్టేలా ఫేక్ న్యూస్ క్లిప్పుల ప్రచారం
- ఇది పోలీసు వ్యవస్థ విశ్వసనీయతపై జరుగుతున్న దాడి అని హరీశ్ రావు ఆరోపణ
- ఫేక్ న్యూస్ వెనుక ఉన్నవారికి సీఎం అండదండలు ఉన్నాయా అని ప్రశ్న
- దుష్ప్రచారం చేస్తున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

## తిరుమల అప్‌డేట్: 25 కంపార్ట్‌మెంట్లలో భక్తులు.. భారీగా హుండీ ఆదాయం



తిరుమలలో భారీగా కొనసాగుతున్న భక్తుల రద్దీ

సర్వదర్శనానికి సుమారు 15 గంటల సమయం



# పెద్దల సభ కు ఎవరు..?

- రాష్ట్ర కాంగ్రెస్‌లో రాజ్యసభపై చర్చ... అధిష్టానం కోటాలో సింఘ్వికి రెన్యువల్
- మరో స్థానం కోసం తీవ్ర పోటీ... ఎస్టీ, బీసీ, రెడ్డి సామాజిక వర్గాలకు అవకాశం?

హైదరాబాద్: ఈసారి రాష్ట్రం నుంచి పెద్దల సభ కు ఎవరు వెళ్తారన్న చర్చ ఇప్పుడు అధికార కాంగ్రెస్‌లో జోరుగా సాగుతోంది. ప్రస్తుతం రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న అభిషేక్ మను సింఘ్వి (కాంగ్రెస్), కేఆర్ సురేశ్‌రెడ్డి (బీఆర్ఎస్)ల పదవీ కాలం ఏప్రిల్ 9తో ముగియనున్న నేపథ్యంలో వారి స్థానంలో ఏర్పడే ఖాళీల భర్తీ కోసం కేంద్ర ఎన్నికల కమిషన్ ఇటీవల షెడ్యూల్ విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం వచ్చే నెల 5లోపు నామినేషన్లు మిగతా.. 2లో

## బంగారం, వెండి దిగుమతులపై
# ఆందోళన లేదు

- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎప్పటికప్పుడు పరిశీలిస్తోంది
- కేంద్ర బ్యాంకులు పెద్ద మొత్తంలో పసిడి కొనుగోలు చేస్తుండడమే బంగారం ధరల పెరుగుదలకు కారణం
- బ్యాంకులు తమ కోర్ బిజినెస్‌పై దృష్టి సారించాలి
- ఐడీఎఫ్‌సీ ఫస్ట్‌లో మోసంపై ఆర్‌బీఐ




ముంబయి: దేశంలోకి బంగారం, వెండి దిగుమతులు ఆందోళనకర స్థాయిలో ఏమీ లేవని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వాటిని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎప్పటికప్పుడు పరిశీలిస్తోందని పేర్కొన్నారు. కేంద్ర బ్యాంకులు పెద్ద మొత్తంలో పసిడి కొనుగోలు చేస్తుండడమే బంగారం ధరల పెరుగుదలకు కారణమని చెప్పారు. బంగారం దిగుమతులపై ఆందోళన చెందడం లేదని, కరెంట్ ఖాతా లోటు నిర్వహించదగిన స్థాయిలోనే ఉందని పేర్కొన్నారు. మిగతా.. 2లో

## మమతా బెనర్జీ నాయకత్వంతోనే ఇండియా కూటమికి మనుగడ



కాంగ్రెస్ బహిష్కృత నేత మణిశంకర్ అయ్యర్ సంచలన వ్యాఖ్యలు

సారథ్యం దీదీకి అప్పగించాలని రాహుల్ గాంధీకి సూచన

ఎంపీ పదవి కోసమే అయ్యర్ తాపత్రయం అంటూ మండిపడ్డ బెంగాల్ కాంగ్రెస్ చీఫ్



## అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే టార్గెట్ చేస్తున్నారు: విజయ్

- పార్టీ నిర్వహించే బహిరంగ సభలకు కూడా డీఎంకే ప్రభుత్వం అనుమతి ఇవ్వట్లేదు
- రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలను కలవలేకపోతున్నా
- టీవీకే ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన అనంతరం ప్రతి గ్రామాన్ని సందర్శిస్తా

## డిజిటల్ మోసాలను అరికట్టే విషయంలో
# ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

- ఓటీపీలు చెప్పకండి.. పాస్‌వర్డ్‌లు మార్చండి
- "ఓటీపీలనే కాదు.. ఆధార్ సంఖ్య, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరికీ వెల్లడించవద్దు
- 'మీ ఖాతాదారును తెలుసుకో' (కేవైసీ) అనే నిబంధనను పూర్తి చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి
- కాలాలకు అనుగుణంగా దుస్తులు, ఆహారంలో మార్పులు చేసుకున్నట్లే పాస్‌వర్డ్‌లను మార్చుకోవడం తప్పనిసరి



ఢిల్లీ: లావాదేవీల్లో ఓటీపీలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఎవరికీ చెప్పొద్దని, కాలాలకు అనుగుణంగా దుస్తులు, ఆహారంలో మార్పులు చేసుకున్నట్లే పాస్‌వర్డ్‌లను మార్చుకోవడం తప్పనిసరి అని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. డిజిటల్ మోసాలను మిగతా.. 2లో

## 'రాష్ట్ర సంపదను కాంగ్రెస్ అధిష్ఠానానికి రేవంత్‌రెడ్డి ధారపోస్తున్నారు



- ఏఐసీసీకి ఏటీఎంలా తెలంగాణను మార్చినట్లు సీఎం ఒప్పుకొన్నారు
- తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ వీధుల్లో తాకట్టు పెడుతున్నారు
- ఈ రెండేళ్లలో అప్పుగా రూ.3 లక్షల కోట్లను తెచ్చింది
- రాష్ట్రంలో ఒక్క ఇటుకను కూడా పేర్చిన దాఖలాలు లేవు

హైదరాబాద్: ఏఐసీసీకి తెలంగాణను ఏటీఎంలా సీఎం రేవంత్‌రెడ్డి మార్చారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. గత రెండేళ్లుగా ఈ విషయాన్ని చెబుతున్నామని, ఇప్పుడు రేవంత్‌రెడ్డి స్వయంగా మిగతా.. 2లో

# ఏపీ మోడల్‌గా ఉండాలి

## తపాలాశాఖ సేవలను మరువలేం

- జీడీఎస్‌ల ద్వారా రాష్ట్రప్రభుత్వ పౌరసేవలు
- ఏపీలో ఎలక్ట్రిక్ సైకిల్ మోడల్‌కు శ్రీకారం చుట్టండి



అమరావతి: 'ప్రపంచమంతా నిపుణులను పంపి అధ్యయనం చేయించి జీడీఎస్ వ్యవస్థను మెరుగ్గా తీర్చిదిద్దుతానని జ్యోతిరాదిత్య సింధియా చెప్పారు. ప్రతి జీడీఎస్‌కు ఎలక్ట్రిక్ సైకిల్ ఇస్తామన్నారు. ఏపీని మోడల్‌గా తీసుకుని ఆ ప్రాజెక్టును అమలుచేయాలని కోరుతున్నా. రాష్ట్రప్రభుత్వ సేవలను గ్రామీణ డాక్ సేవక్‌ల ద్వారానే ఇచ్చేలా కేంద్రమంత్రులిద్దరూ డ్రైవ్ చేయాలి' అని సీఎం కోరారు 'తపాలాశాఖ సేవలను ఎప్పటికీ మరువలేం. 150 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ వ్యవస్థ దేశానికి స్వాతంత్ర్యం రాక ముందునుంచీ పనిచేస్తోంది. స్వాతంత్ర్య ఉద్యమంలోనూ సమరయోధుల మధ్య లేఖలు, పత్రికలు, మనియార్డర్లు చేరవేయడంలో తిరుగులేని పాత్ర పోషించింది. ఇప్పుడూ సరైన లక్ష్యాలు, మార్గనిర్దేశనం చేస్తే గ్రామీణ డాక్ సేవక్‌లు అద్భుతాలు చేయగలరు. ఆ దిశగా పనిచేస్తూ దేశంలో పటిష్ఠమైన లాజిస్టిక్ వ్యవస్థగా తీర్చిదిద్దుతాం. రాష్ట్రప్రభుత్వ పౌరసేవలన్నీ జీడీఎస్ (గ్రామీణ డాక్ సేవక్)ల ద్వారా అందించేందుకు అనువైన అంశాలపై సమగ్ర అధ్యయనం చేస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా తపాలాశాఖతో తన అనుబంధాన్ని, దేశచరిత్రలో గ్రామీణ డాక్‌సేవక్‌ల భాగస్వామ్యాన్ని వివరించారు. 'మిమ్మల్ని చూస్తే నాకు పాతరోజులు గుర్తుకొస్తున్నాయి. మిగతా.. 2లో

## రాజమండ్రి కల్తీ పాల ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్



- రాజమండ్రి కల్తీ పాల ఘటనపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఈ ఘటనలో పలువురు మృతి, 13 మందికి పైగా అస్వస్థత
- బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం
- ల్యాబ్ రిపోర్టుల తర్వాత నిందితులపై కఠిన చర్యలని స్పష్టం

## రాజమండ్రి కల్తీ పాల ఘటనపై
# సీఎం చంద్రబాబు సీరియస్

అమరావతి: రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి పలువురు మృతి చెందడం, మరికొందరు తీవ్ర అస్వస్థతకు గురైన ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని ఆయన అధికారులను తీవ్రంగా ఆదేశించారు. ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. రాజమండ్రిలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్, లాలాచెరువు ప్రాంతాల్లో కల్తీ పాలు సేవించడం వల్లే ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇప్పటివరకు నలుగురైదుగురు మరణించగా, 13 మందికి పైగా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. బాధితుల్లో చాలామంది కిడ్నీలు పూర్తిగా పనిచేయకపోవడంతో (అనూరియా) బాధపడుతున్నట్లు వైద్యులు ప్రాథమికంగా గుర్తించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, పాలు సరఫరా చేసిన కొంకొందరు మండలానికి చెందిన గణేష్ అనే విక్రేతను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అధికారులు ప్రభావిత ప్రాంతాల్లోని సుమారు 106 కుటుంబాలపై సర్వే చేపట్టారు. 75 మంది నుంచి రక్త, మూత్ర నమూనాలతో పాటు, పాల శాంపిళ్లను సేకరించి పరీక్షల కోసం విశాఖపట్నం ల్యాబ్‌కు పంపారు. ఈ ల్యాబ్ నివేదికలు వచ్చిన తర్వాత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

## ప్రభుత్వ వైఫల్యమే కారణం..
# కల్తీ పాల ఘటనపై జగన్ ఫైర్

అమరావతి: రాజమండ్రిలో కల్తీ పాలు సేవించి నలుగురు మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ సంఘటనపై మాజీ సీఎం, వైఎస్సీపీ అధినేత జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన ఆయన, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆహార భద్రత అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లిందని జగన్ ఆరోపించారు. ఈ దారుణానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి విషాదాలు జరుగుతున్నాయని, భవిష్యత్తులో ఇవి పునరావృతం కాకుండా తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సూచించారు. బాధితులందరికీ మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్య శాఖ వెంటనే రంగంలోకి దిగాలని, అవసరమైతే నిపుణులైన వైద్య బృందాలను పంపాలని జగన్ కోరారు. ఆహార భద్రత తనిఖీలను కట్టుదిట్టం చేసి, పాల వంటి నిత్యావసరాలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని విజ్ఞప్తి చేశారు. తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి నగరంలోని లాలా చెరువు, చౌడేశ్వరి నగర్ ప్రాంతాల్లో గత రెండు రోజులుగా నలుగురు మరణించారు. మూత్రం రాకపోవడం (అనూరియా) లక్షణాలతో వీరు మృతి చెందగా, దీనికి కల్తీ పాలే కారణమని అనుమానిస్తున్నారు. ఆదివారం రాత్రి ఎస్. శేషగిరిరావు (72), రాధా కృష్ణమూర్తి (74) మరణించారు. అంతకుముందు మరో ఇద్దరు చనిపోయారు. ఈ నెల 15 నుంచి సుమారు 14 మంది అనారోగ్యంతో వివిధ ఆసుపత్రుల్లో చేరారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉన్నారు. బాధితులంతా ఒకే పాల వ్యాపారి వద్ద పాలు కొనుగోలు చేయడంతో కల్తీ జరిగి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

# డీజీపీ గారూ... అవి ఫేక్ న్యూస్ క్లిప్పింగ్స్

హైదరాబాద్: బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తనపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారంపై తీవ్రంగా స్పందించారు. "పోలీసుల అంతు చూసేదాకా వదలబోము" అంటూ తన పేరిట ఓ ఫేక్ వీడియో క్లిప్ సర్క్యులేట్ అవుతుండటంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో నిందితులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ అండదండలు ఉన్నాయా? అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీని ట్యాగ్ చేస్తూ హరీశ్ రావు సోమవారం ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. "తెలంగాణ డీజీపీ గారూ, పోలీసులను, ప్రజలను రెచ్చగొట్టి, తప్పుదోవ పట్టించేందుకు ఉద్దేశపూర్వకంగా కొన్ని ఫేక్ న్యూస్ క్లిప్పులను ప్రచారంలోకి వదులుతున్నారు. ఇది నేరుగా సంస్థాగత విశ్వసనీయతపై చేస్తున్న దాడి. ఈ విషయంలో తెలంగాణ పోలీసులు తక్షణమే చర్యలు తీసుకుంటారా? లేదంటే ఇలాంటి తప్పుడు సమాచారాన్ని ఇలాగే అడ్డుఅదుపు లేకుండా వదిలేస్తారా? ముఖ్యమంత్రి, హోంమంత్రి రేవంత్ రెడ్డి గారి కింద ఈ దుష్ప్రచారం చేస్తున్న వారికి రాజకీయ అండదండలు ఉన్నందువల్లే మీరు ఇలా ఎంపిక చేసుకుని మరీ మౌనంగా ఉంటున్నారా? పోలీసు శాఖ గురించి ఫేక్ న్యూస్ వ్యాప్తి చేస్తున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం" అంటూ హరీశ్ రావు ట్వీట్ చేశారు.

## 'రాష్ట్ర సంపదను కాంగ్రెస్ అధిష్ఠానానికి
# రేవంత్‌రెడ్డి ధారపోస్తున్నారు

హైదరాబాద్: ఏఐసీసీకి తెలంగాణను ఏటీఎంలా సీఎం రేవంత్‌రెడ్డి మార్చారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. గత రెండేళ్లుగా ఈ విషయాన్ని చెబుతున్నామని, ఇప్పుడు రేవంత్‌రెడ్డి స్వయంగా ఒప్పుకొన్నారని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు. 'రాష్ట్ర సంపదను కాంగ్రెస్ అధిష్ఠానానికి రేవంత్‌రెడ్డి ధారపోస్తున్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దిల్లీ వీధుల్లో తాకట్టు పెడుతున్నారు. రైతులు, మహిళలు, యువత, విశ్రాంత ఉద్యోగులకు ఇచ్చిన 420 హామీల అమలుకు నిధులు లేవని సాకులు చెబుతున్నారు. రాష్ట్ర అభివృద్ధికి నిధులు లేవంటున్న ప్రభుత్వం.. ఈ రెండేళ్లలో అప్పుగా రూ.3 లక్షల కోట్లను తెచ్చింది. రాష్ట్రంలో ఒక్క ఇటుకను కూడా పేర్చిన దాఖలాలు లేవు. ప్రజల సొమ్మును ప్రజాప్రయోజనాలకు వాడకుండా పక్కదారి పట్టిస్తున్నారు. మూసీ సుందరీకరణ పేరిట పేదల ఇళ్లను, లగచర్ల గిరిజన భూములను, చివరకు హెచ్‌సీయూ విశ్వవిద్యాలయ భూములను కూడా వదలడం లేదు. హిల్ట్ పాలసీ పేరిట పరిశ్రమల భూములను లూటీ చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి తన పదవిని కాపాడుకోవడం, దిల్లీకి సంచులు మోయడమే ఏకైక ఎజెండాగా పెట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి' అని కేటీఆర్ పేర్కొన్నారు.

## మమతా బెనర్జీ నాయకత్వంతోనే
# ఇండియా కూటమికి మనుగడ

ఢిల్లీ: ప్రతిపక్షాల 'ఇండియా' కూటమిపై కాంగ్రెస్ పార్టీ బహిష్కృత నేత మణిశంకర్ అయ్యర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కూటమికి బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీయే అసలైన నాయకురాలని, ఆమె లేకపోతే కూటమి ఉనికే ఉండదని ఆయన పేర్కొన్నారు. నాయకత్వ బాధ్యతలను ప్రాంతీయ పార్టీలకు వదిలేయాలని ఆయన రాహుల్ గాంధీకి సూచించారు. గతంలో ప్రధాని మోదీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసినందుకు రాహుల్ గాంధీ మణిశంకర్ అయ్యర్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల ఆయన కేరళ సీఎం పినరయి విజయన్‌ను కూడా ప్రశంసించడంతో కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారారు.


అయ్యర్ ఏమన్నారంటే..

కోల్‌కతాలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న అయ్యర్, విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కూటమి నాయకత్వ బాధ్యతల్లో ప్రాంతీయ పార్టీల నేతలకు అవకాశం ఇవ్వాలని రాహుల్ గాంధీకి ఆయన హితవు పలికారు. ఈ కూటమికి మమతా బెనర్జీ వెన్నెముక వంటి వారు. ఆమె లేని 'ఇండియా' కూటమిని ఊహించలేమని వ్యాఖ్యానించారు. స్టాలిన్, మమతా దీదీ, అఖిలేశ్ యాదవ్, తేజస్వి యాదవ్ వంటి నేతలు కూటమిని నడిపించే సామర్థ్యం ఉన్నవారని మణిశంకర్ అయ్యర్ అభిప్రాయపడ్డారు.

భగ్గుమన్న బెంగాల్ కాంగ్రెస్..

అయ్యర్ వ్యాఖ్యలపై పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందించారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుమన్ రాయ్ చౌదరి మాట్లాడుతూ.. అయ్యర్‌కు పార్టీ కార్యకలాపాలతో సంబంధం లేదని తేల్చిచెప్పారు. "మమతా బెనర్జీ తెర వెనుక బీజేపీకి సహకరిస్తున్నారని అయ్యర్‌కు తెలియదా? రాజ్యసభ సీటు కోసమే ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారేమో అని మాకు అనుమానంగా ఉంది" అని చౌదరి విమర్శించారు. కాగా, ప్రస్తుతం తమ దృష్టి అంతా బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని ఓడించడంపైనే ఉందని, అయ్యర్ వంటి సీనియర్ నేతల వ్యాఖ్యలపై ఇప్పుడు స్పందించలేమని టీఎంసీ నాయకుడు కునాల్ ఘోష్ పేర్కొన్నారు.

# ట్రంప్ కొత్త సుంకాల అమలుపై సందిగ్ధత
## 15 శాతం టారిఫ్ లు విధిస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్




అమరావతి: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇతర దేశాల ఉత్పత్తులపై విధించిన వివాదాస్పద టారిఫ్ ల (సుంకాలు)కు బ్రేక్ పడింది. ట్రంప్ నిర్ణయాలు చట్టవిరుద్ధమని ఆ దేశ సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇవ్వడంతో నేటి నుంచి ఆ వసూళ్లను నిలిపివేస్తున్నట్లు అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ విభాగం అధికారికంగా ప్రకటించింది.

నేటి నుంచే నిలిపివేత..

'అంతర్జాతీయ అత్యయిక ఆర్థిక అధికారాల చట్టం' (ఐఈఈపీఏ) కింద ఇప్పటివరకు వసూలు చేస్తున్న టారిఫ్‌లను అమెరికా కాలమానం ప్రకారం ఫిబ్రవరి 24వ తేదీ అర్ధరాత్రి 12:01 గంటల నుంచి నిలిపివేస్తారు. ఈ పరిణామంతో భారత్ నుంచి ఎగుమతి అయ్యే వస్తువులపై సుంకాలు 15 శాతానికి తగ్గే అవకాశం ఉంది. ఇది భారతీయ ఎగుమతిదారులకు పెద్ద ఊరటనిచ్చే అంశం. ఇప్పటివరకు దిగుమతిదారులు చెల్లించిన వేల కోట్ల టారిఫ్ సొమ్మును తిరిగి చెల్లిస్తారా (రిఫండ్) లేదా అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు.

ట్రంప్ పంతం..

సుప్రీంకోర్టు తీర్పును తప్పుబట్టిన ట్రంప్.. ఎలాగైనా 15 శాతం సుంకాలు అమలు చేస్తానని మళ్లీ ప్రకటించారు. అయితే దీనికి సంబంధించిన అధికారిక 'ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్' ఇంకా వెలువడకపోవడంతో కొత్త టారిఫ్‌లు రేపటి నుంచి అమలవుతాయా లేదా అన్నది సందిగ్ధంలో పడింది.



# తెలంగాణ ప్రయోజనాలపై రాజీపడేది లేదు

రాష్ట్ర నీటి హక్కుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని ఉద్ఘాటించారు. ములుగు జిల్లాలో దేవాదుల ప్రాజెక్టుపై జరిగిన సమీక్షా సమావేశంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. నీటి సమస్యలపై చౌకబారు ఆరోపణలు చేస్తూ ప్రజలకు సంబంధించిన అంశాలను రాజకీయం చేయవద్దని బీఆర్ఎస్ నేతలకు హితవు పలికారు. అవసరమైతే తాము పొరుగు రాష్ట్రాలతో చర్చిస్తామని, కానీ తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో వెనకడుగు వేయబోమని అన్నారు. గోదావరి జలాల అంశంపై బడ్జెట్ సమావేశాల్లో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కేసీఆర్, హరీశ్ రావు తమ విలువైన సలహాలు ఇవ్వాలని సూచించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఈ వివాదాలు ఉండేవి కావని సీఎం చురకలంటించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేసి, ఇతర ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడంతో కాళేశ్వరం నుంచి నీటిని లిఫ్ట్ చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. "కాళేశ్వరం వారి సొంత ఆస్తి కాదు. అది ప్రజల డబ్బు. దాన్ని వృథాగా పోనివ్వం. తిరిగి వినియోగంలోకి తెస్తాం" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుపై ఇప్పటికే నిపుణుల కమిటీని ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. నిధుల కొరత ఉన్నప్పటికీ, రెండేళ్లలో రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. దేవాదుల ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 6,000 కోట్ల నుంచి రూ. 18,500 కోట్లకు పెరిగిందన్నారు. భూసేకరణ కోసం జూన్ 2 లోగా రూ. 600 కోట్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. అన్ని ప్రాజెక్టుల భూసేకరణకు ప్రత్యేక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి, గ్రీన్ ఛానల్ ద్వారా పరిహారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ఎంపీ బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

భూ సేకరణకూ నిధుల కొరత

దేవాదుల ప్రాజెక్టును 2001లో నాటి ఉమ్మడి రాష్ట్ర సీఎం చంద్రబాబు మొదలు పెట్టారు. నాటి నుంచి నేటి వరకు పనులు కొనసాగుతూనే ఉన్నాయి. భూసేకరణకు నిధులు ఇవ్వడానికీ వెతుక్కునే పరిస్థితి వచ్చింది. రాష్ట్రంపై రూ.8.11 లక్షల కోట్లు అప్పుల భారం ఉంది. 70–80 శాతం పనులైన నిర్మాణాల పూర్తికీ నిధుల కొరత ఉంది. రాబోయే రెండేళ్లలో ఎట్టి పరిస్థితుల్లో ఈ ప్రాజెక్టులు పూర్తి చేయాలన్న చిత్తశుద్ధితో, ప్రజలకు భరోసా ఇవ్వడానికి మంత్రులతో కలిసి ఇక్కడికి వచ్చి సమీక్షించాం. భూసేకరణ, నిర్మాణం, నిర్వహణకు అవసరమైన నిధులు సత్వరమే విడుదల చేస్తాం. 2001లో రూ.6 వేల కోట్లతో ప్రారంభమైన దేవాదుల అంచనాలు రూ.18,500 కోట్లకు పెంచితే తప్ప పూర్తికాదని అధికారులు చెబుతున్నారు. సవరించిన అంచనాలను మంత్రివర్గ సమావేశంలో ఆమోదింపచేసుకోవాలని ఆదేశిస్తున్నా.

# ఏపీ మోడల్‌గా ఉండాలి

'మిమ్మల్ని చూస్తే నాకు పాతరోజులు గుర్తుకొస్తున్నాయి. నేను చదువుకునే రోజుల్లో మేమంతా పోస్టుమ్యాన్‌పైనే ఆధారపడేవాళ్లం. ఉత్తరాలు పంపాలన్నా, ఫిర్యాదులు చేయాలన్నా పోస్టాఫీసుకు వెళ్లేవాళ్లం. ఏ వార్త అందాలన్నా, పార్సిల్ తేవాలన్నా పోస్టే ఆధారం. అలాంటి గ్రామీణ డాక్‌సేవక్‌ల సేవలు దేశచరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. స్టాన్‌ఫర్డ్, హార్వర్డ్ వర్సిటీల్లో చదివిన జ్యోతిరాదిత్య సింధియా కేంద్రమంత్రిగా ఉండడం గొప్ప విషయం. ఆయన కుటుంబంతో నాకు, తెదేపా వ్యవస్థాపకులు ఎన్టీఆర్‌కు విడదీయరాని అనుబంధం ఉంది' అని పేర్కొన్నారు. 'దేశంలో 1.64 లక్షల పోస్టాఫీసుల్లో 3 లక్షల మంది గ్రామీణ డాక్‌సేవక్‌లు ఉన్నారు. మన రాష్ట్రంలో 9,100 పోస్టాఫీసుల్లో 17వేలకు పైగా జీడీఎస్‌లు ఉన్నారు. నేను పెట్టిన సూపర్–6 సూపర్‌హిట్ అవడానికి ప్రధాన కారణం మీరు. 33% డీబీటీ మీ ద్వారానే జరిగింది. బ్యాంకింగ్, బీమా సేవలు, డీబీటీ అనుసంధాన సేవలు, డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు, పౌరసేవలు, ఈ–కామర్స్ లాజిస్టిక్ సేవలు.. ఇలా అనేకం మీద్వారా అందుతున్నాయి. జ్యోతిరాదిత్య సింధియా మీకో డ్రెస్‌కోడ్ డిజైన్ చేసి మీ గౌరవాన్ని పెంచడానికి ప్రయత్నిస్తున్నారు. డబ్బులే కాదు. గౌరవం కూడా ఉండాలి. జీడీఎస్‌లు జాతి కోసం, ప్రధాని మోదీ వికసిత భారత్ 2047 కోసం పనిచేస్తున్నారు. 11 ఏళ్లలో నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఎదిగిన మనం.. అందరం కలిసి పనిచేస్తే 2047కు తప్పకుండా మొదటిస్థానాన్ని అందుకుంటాం. యంత్రాలు, ఏఐ ఏది వచ్చినా మానవస్పర్శకు ప్రత్యామ్నాయం కాదు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు ఏ పార్సిల్ వెళ్లాలన్నా మీరుండాల్సిందే. ఇంత గొప్ప వ్యవస్థకు ఒక విజన్ ఇచ్చి మార్గనిర్దేశం చేస్తే అద్భుతాలు చేయగలరు. వికసిత భారత్, స్వర్ణాంధ్రప్రదేశ్‌కు వెన్నెముకగా మారగలరు' అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

## శ్రీవారి లడ్డూ కల్తీపై పూర్తి వివరాలను
# నేడు అసెంబ్లీలో వెల్లడిస్తాం

తిరుపతి: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో జరిగిన అపచారానికి సంబంధించి కీలక వాస్తవాలను అసెంబ్లీ వేదికగా బహిర్గతం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. సోమవారం ప్రారంభమైన ఎనిమిదవ రోజు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో కలియుగ దైవానికి జరిగిన మహాపచారంపై పూర్తి వివరాలను రేపు సభ ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో దోషులెవరో, కల్తీ నెయ్యి వినియోగం వెనుక ఉన్న వాస్తవాలేమిటో ఆధారాలతో బయటపెడతామని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా తప్పించుకుంటున్న వైసీపీ ఎమ్మెల్యేల తీరుపై మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చట్టసభకు రావడం, ప్రజా సమస్యలపై చర్చించడం శాసనసభ్యులుగా వారి ప్రాథమిక బాధ్యత అని గుర్తు చేశారు. "అసెంబ్లీకి రమ్మని ఎవరూ బొట్టుపెట్టి పిలవరు" అంటూ వైసీపీ నేతలకు చురకలంటించిన ఆయన... సభను బహిష్కరించడం ద్వారా ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం దేవుడిని సైతం రోడ్డు మీదకు తీసుకురావడం బాధాకరమని, దేవుడి ఫొటోలతో చట్టసభల ప్రాంగణంలో ర్యాలీలు చేయడం అత్యంత అభ్యంతరకరమని ఆయన వ్యాఖ్యానించారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడారన్న ఆరోపణలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్) ఇప్పటికే తన విచారణను పూర్తి చేసి నివేదికను అందజేసింది. అయితే తమ తప్పేమీ లేదని, ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని వైసీపీ నేతలు వాదిస్తున్న తరుణంలో... ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టబోయే నివేదికపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది.

## అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే టార్గెట్ చేస్తున్నారు: విజయ్

: ప్రభుత్వాల అవినీతిని, అక్రమాలను ప్రశ్నిస్తూ.. వాటికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నందుకే అందరూ తనను లక్ష్యంగా చేసుకుంటున్నారని టీవీకే చీఫ్ విజయ్ ఆరోపించారు. తమ పార్టీ నిర్వహించే బహిరంగ సభలకు కూడా డీఎంకే ప్రభుత్వం అనుమతి ఇవ్వట్లేదన్నారు. అందువల్లే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలను కలవలేకపోతున్నానని వెల్లడించారు. టీవీకే ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన అనంతరం ప్రతి గ్రామాన్ని సందర్శిస్తానని హామీ ఇచ్చారు. ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా.. వెనక్కి తగ్గనని అవినీతిని ప్రశ్నిస్తూనే ఉంటానని అన్నారు. వేలూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో విజయ్ మాట్లాడుతూ..ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో అవినీతి, నేరాలను అరికట్టడంలో స్టాలిన్ ప్రభుత్వం విఫలమయ్యిందని విజయ్ ఆరోపించారు. త్వరలో జరగనున్నవి ఎన్నికలు కాదని తమిళనాడు ప్రజలకు, అవినీతి ప్రభుత్వానికి మధ్య యుద్ధమని అన్నారు. ఈ యుద్ధంలో ప్రజలే విజయం సాధిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో తనను ఎలాగైనా ఓడించాలనే ఆలోచనతో స్టాలిన్ కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేకు ఓటు వేస్తే భాజపాకు వేసినట్లేనని అన్నారు. ఎన్నికల్లో ఓటమి భయంతో స్టాలిన్ ప్రభుత్వం భాజపాతో పొత్తు పెట్టుకోవాలని చూస్తుందని ఆరోపించారు. పరిస్థితులకు అనుగుణంగా మారిపోవడం ఆ పార్టీ నేతలకు అలవాటేనని దుయ్యబట్టారు.

## డిజిటల్ మోసాలను అరికట్టే విషయంలో
# ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

దిల్లీ: లావాదేవీల్లో ఓటీపీలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఎవరికీ చెప్పొద్దని, కాలాలకు అనుగుణంగా దుస్తులు, ఆహారంలో మార్పులు చేసుకున్నట్లే పాస్‌వర్డ్‌లను మార్చుకోవడం తప్పనిసరి అని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. డిజిటల్ మోసాలను అరికట్టే విషయంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. సైబర్ నేరాల గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఓటీపీలనే కాదు.. ఆధార్ సంఖ్య, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరికీ వెల్లడించవద్దు. డిజిటల్ అరెస్టులు, ఆర్థిక మోసాల బారినపడి అనేకమంది తమ జీవితకాల సంపాదనను పోగొట్టుకుంటున్నారు. 'మీ ఖాతాదారును తెలుసుకో' (కేవైసీ) అనే నిబంధనను పూర్తి చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. బ్యాంకు శాఖలకు వెళ్లి, లేదా బ్యాంకు యాప్‌లలో, ఇతరత్రా అధికారిక వేదికల ద్వారానే దీనిని పూర్తిచేయాలి. పింఛన్, రాయితీ, బీమా సొమ్ము, యూపీఐ.. అన్నీ బ్యాంకు ఖాతాతో అనుసంధానమై ఉన్నాయి. అందుకే బ్యాంకులు తరచూ కేవైసీ, రీ–కేవైసీ కోసం అడుగుతుంటాయి. మోసగాళ్లు ఈ విషయంలోనూ తప్పుడు కాల్స్, ఎస్ఎంఎస్‌లు, మోసపూరిత లింకుల ద్వారా రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు" అని మోదీ వివరించారు.

మన సాంకేతికత ఆశ్చర్యపరిచింది .. ఏఐ శిఖరాగ్ర సదస్సు ప్రపంచ దేశాలను ఆకర్షించిందని, మన సాంకేతికత వాటిని ఆశ్చర్యపరిచిందని మోదీ చెప్పారు. ఏఐ వినియోగంలో ఇదొక కీలక మలుపు అవుతుందన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కేరళకు చెందిన 10 నెలల చిన్నారి అలిన్ షెరిన్ అవయవాలను దానం చేయడానికి ముందుకొచ్చిన తల్లిదండ్రులను ప్రశంసించారు. టి–20 ప్రపంచ కప్‌లో భారత మూలాలున్న క్రికెటర్లు ఇతర దేశాల తరఫున ఆడి రాణిస్తుండటం ప్రజలకెంతో ఆనందాన్నిస్తోందని చెప్పారు. రాష్ట్రపతిభవన్‌లో బ్రిటిష్ ఆర్కిటెక్ట్ లుట్యెన్స్ విగ్రహం స్థానంలో భారతదేశ తొలి గవర్నర్ జనరల్ సి.రాజగోపాలాచారి విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించనున్నామని చెప్పారు.

పిల్లలు పరీక్షల యోధులు ... పిల్లలంటే పరీక్షల యోధులని, మార్కుల పత్రమే వారి విలువకు ప్రామాణికం కాదని మోదీ చెప్పారు. 'చదివినవన్నీ గుర్తుంటాయా లేదా? జవాబులు రాయడానికి సమయం సరిపోతుందా? అనే సందేహాలు తలెత్తడం సహజం. మీరు మాత్రమే కాదు.. ప్రతి తరంలోని పిల్లలూ ఎదుర్కొనే పరిస్థితే ఇది. మీపై మీరు నమ్మకం ఉంచండి' అని చెప్పారు.

## తిరుమల అప్‌డేట్: 25 కంపార్ట్‌మెంట్లలో భక్తులు..

తిరుపతి: తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తుల రద్దీ కొనసాగుతోంది. సర్వదర్శనం కోసం భక్తులు 25 వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్‌మెంట్లలో వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు స్వామివారి దర్శనానికి సుమారు 15 గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. టీటీడీ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆదివారం మొత్తం 76,506 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. వీరిలో 28,049 మంది తలనీలాలు సమర్పించుకోగా, హుండీ ద్వారా రికార్డు స్థాయిలో రూ. 4.20 కోట్ల ఆదాయం లభించింది. అంతకుముందు రోజు (శనివారం) 82,043 మంది భక్తులు దర్శనం చేసుకోగా, రూ. 3.74 కోట్ల ఆదాయం వచ్చిన విషయం తెలిసిందే. శనివారంతో పోలిస్తే భక్తుల సంఖ్య స్వల్పంగా తగ్గినా, హుండీ ఆదాయం పెరగడం గమనార్హం.

## బంగారం, వెండి దిగుమతులపై ఆందోళన లేదు

ముంబయి: దేశంలోకి బంగారం, వెండి దిగుమతులు ఆందోళనకర స్థాయిలో ఏమీ లేవని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వాటిని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎప్పటికప్పుడు పరిశీలిస్తోందని పేర్కొన్నారు. కేంద్ర బ్యాంకులు పెద్ద మొత్తంలో పసిడి కొనుగోలు చేస్తుండడమే బంగారం ధరల పెరుగుదలకు కారణమని చెప్పారు. బంగారం దిగుమతులపై ఆందోళన చెందడం లేదని, కరెంట్ ఖాతా లోటు నిర్వహించదగిన స్థాయిలోనే ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రాతో కలిసి ఏర్పాటు చేసిన సంయుక్త విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. బ్యాంకులు తమ కోర్ బిజినెస్‌పై దృష్టి సారించాలని నిర్మలా సీతారామన్ సూచించారు. బీమా ఉత్పత్తులను మిస్ సెల్ చేయొద్దన్నారు. భారత్ వృద్ధి పథంలో పయనిస్తోందని, ఇందులో అందరూ భాగస్వాములు కావాలన్నారు. పారిశ్రామికవేత్తలు తమ పెట్టుబడులను పెంచాలని కోరారు. ఈ సందర్భంగా టారిఫ్‌ల అంశం ప్రస్తావనకు వచ్చింది. వివిధ దేశాలపై ట్రంప్ విధించిన టారిఫ్‌లను అక్కడి సుప్రీంకోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే. దీంతో భారత్ సహా అన్ని దేశాలపై 15 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ మార్పుల వల్ల భారత్‌పై ఎలాంటి ప్రభావం ఉండబోతోందని మీడియా ప్రశ్నించగా.. వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ అంశాన్ని సమీక్షిస్తోందని నిర్మలా సీతారామన్ అన్నారు. దీనిపై అప్పుడే వ్యాఖ్యానించడం తొందరపాటు నిర్ణయం అవుతుందన్నారు.

ఐడీఎఫ్‌సీ ఫస్ట్‌లో మోసంపై ఆర్‌బీఐ.... హరియాణాలోని చండీగఢ్ ఐడీఎఫ్‌సీ బ్యాంక్ శాఖలో జరిగిన రూ.590 కోట్ల మోసం ఘటనపై ఆర్‌బీఐ స్పందించింది. ఈ అంశాన్ని తాము పరిశీలిస్తున్నామని, ఇందులో వ్యవస్థీకృత మోసం ఏమీ గుర్తించలేదని గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. హరియాణా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఖాతాల్లో తమ ఉద్యోగులు, ఇతరులు చేసిన రూ.590 కోట్ల మోసాన్ని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ బయటపెట్టిన సంగతి తెలిసిందే


# పెద్దల సభ కు ఎవరు..?

ఈ షెడ్యూల్ ప్రకారం వచ్చే నెల 5లోపు నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంది. అసెంబ్లీలో బలాబలాల ప్రకారం ఈ రెండు స్థానాలు ఈసారి కాంగ్రెస్ పార్టీకి వచ్చే అవకాశాలుండటంతో అధికార పార్టీ ఎవరిని రాజ్యసభకు పంపుతుందన్నది చర్చనీయాంశమవుతోంది. అయితే, ఈ రెండింటిలో ఒకటి అధిష్టానం కోటాకు వెళ్లనుంది. తెలంగాణకు సంబంధించిన కీలక కేసుల్లో న్యాయవాదిగా ఉన్న ఆ పార్టీ నేత సింఘ్విని రాష్ట్రం నుంచి మరోమారు పెద్దల సభకు పంపే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇక, రెండో స్థానం కోసం తీవ్ర పోటీ నెలకొంది. రాష్ట్ర కాంగ్రెస్‌లోని పలువురు నేతలు ఎవరికి వారు రాజ్యసభ కోసం ప్రయత్నాలు చేసుకుంటుండగా, ఈసారి రెడ్డి, బీసీ, ఎస్టీ వర్గాల్లో ఒకరికి చాన్స్ ఉందనే చర్చ గాంధీభవన్ వర్గాల్లో జరుగుతోంది.

ఎవరిని పంపుతారో?

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రెండు దఫాలుగా ముగ్గురిని (రేణుకా చౌదరి, అనిల్‌కుమార్ యాదవ్, అభిషేక్ సింఘ్వి) రాజ్యసభకు పంపింది. ఈ జాబితాలో రేణుకా చౌదరి, అనిల్‌కుమార్ యాదవ్, అభిషేక్ సింఘ్వి ఉన్నారు. సింఘ్వికి రెన్యువల్ కావడం దాదాపు ఖరారు కాగా, రెండో సభ్యుడిగా రాష్ట్రం నుంచి రెడ్డి, బీసీ లేదంటే ఎస్టీ వర్గాల నేతల పేర్లను పరిగణనలోకి తీసుకునే అవకాశాలున్నాయి. ముఖ్యంగా మంత్రివర్గంలో స్థానం లేని లంబాడా సామాజిక వర్గానికి ఈ సీటు కేటాయించే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో గణనీయ సంఖ్యలో ఓటర్లున్న లంబాడా సామాజిక వర్గానికి మంత్రివర్గంలో స్థానం లేకపోవడం, ఇప్పటివరకు నల్లగొండ జిల్లాకు చెందిన శంకర్‌నాయక్‌ను మాత్రమే ఎమ్మెల్సీగా నియమించడం, కార్పొరేషన్ చైర్మన్ల విషయంలో పెద్దగా ప్రాధాన్యం కల్పించని నేపథ్యంలో ఈసారి బంజారా నాయకుడిని పెద్దల సభకు పంపే విషయాన్ని తీవ్రంగా పరిశీలిస్తున్నట్టు సమాచారం.

ఈ కోటాలో తెలంగాణ ఉద్యమకారుడు, ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ చైర్మన్, ప్రస్తుత ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. తెలంగాణ ఉద్యమకారుడిగా



ఆయనకు అటు బంజారా సామాజిక వర్గంలోనూ, ఇటు రాజకీయ వర్గాల్లోనూ గుర్తింపు కూడా ఉంది. సీఎం రేవంత్ ఆశీస్సులు కూడా ఆయనకున్నాయని, రాహుల్ కోటరీలో తనకున్న సంబంధాలతో ఈసారి తనకు అవకాశం ఇవ్వాలని బెల్లయ్య ఢిల్లీలో ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇదే సామాజికవర్గం నుంచి మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ పేరు కూడా వినిపిస్తోంది.

రేసులో పలువురు

సామాజిక సమీకరణల్లో భాగంగా బీసీలకు మరో అవకాశం ఇచ్చే అంశాన్నీ కాంగ్రెస్ పరిశీలిస్తోంది. ఈ జాబితాలో మాజీ ఎంపీ వి.హనుమంతరావు, అధిష్టానంతో సన్నిహిత సంబంధాలున్న టీపీసీసీ ప్రచార కమిటీ మాజీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ పేర్లు వినిపిస్తున్నాయి. మరోవైపు దేశవ్యాప్తంగా సామాజిక న్యాయం అంశాన్ని ఎజెండాగా చేసుకుని వెళుతున్న కాంగ్రెస్... బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు సముచిత ప్రాధాన్యం ఇస్తోందని, ఇప్పటికే పలు కీలక స్థానాల్లో ఆయా వర్గాల నేతలను నియమించిన నేపథ్యంలో ఈసారి రాజ్యసభకు అగ్రవర్ణాలకు చెందిన నాయకులను పంపుతారనే చర్చ కూడా జరుగుతోంది. ఇందులో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతల పేర్లు తెరపైకి వస్తున్నాయి. రేవంత్‌కు అత్యంత సన్నిహితుడు, ఆయన సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి పేరు ఈ జాబితాలో ప్రముఖంగా వినిపిస్తోంది. ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి కూడా ఇప్పటికే ఢిల్లీ పెద్దలను కలిసి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఇక, రైతు కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి కూడా తన సేవలకు గుర్తింపుగా పెద్దల సభకు పంపుతారని ఆశిస్తున్నారు. జగిత్యాల నియోజకవర్గ రాజకీయ పరిణామాల్లో అసంతృప్తితో ఉన్న సీనియర్ నేత టి.జీవన్‌రెడ్డి పేరును కూడా పార్టీ పరిశీలిస్తున్నట్టు సమాచారం. వీరితో పాటు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, ఉప రాష్ట్రపతిగా ఇండియా కూటమి నుంచి పోటీ చేసిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పేరు కూడా వినిపిస్తున్నా ఆయన రాజకీయ అడుగు వేస్తారా అన్నది తేలాల్సి ఉంది. అయితే, ఆయన్ను ఒప్పించేందుకు రేవంత్‌రెడ్డి యత్నిస్తున్నారనే చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతోంది. ఇక, మరో ట్విస్ట్ ఏమిటంటే.. టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ గౌడ్ పేరు కూడా రాజ్యసభ రేసులో వినిపిస్తోంది. మంత్రిగా అజహరుద్దీన్ బాధ్యతలు స్వీకరించి నాలుగు నెలలు కావస్తోంది. మరో రెండు నెలల్లో ఆయన ఎమ్మెల్సీ లేదంటే ఎమ్మెల్యేగా ఎన్నిక కావాల్సి ఉంటుంది. కానీ, ఆయనను ఎమ్మెల్సీగా నియమించే విషయం ఇప్పటివరకు ఎటూ తేలలేదు. ఈ నేపథ్యంలో అవసరమైతే మహేశ్‌గౌడ్‌ను రాజ్యసభకు పంపి, ఆయన స్థానంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా అజహరుద్దీన్‌ను ఎంపిక చేసే అవకాశాలను కూడా పార్టీ పరిశీలిస్తున్నట్టు సమాచారం

## డాక్టర్స్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆర్కే హాస్పిటల్ ను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి.

**ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఇటువంటి ప్రైవేటు వైద్య సంస్థలు కీలకపాత్ర పోషిస్తాయి. రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి .**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్)నల్లగొండ పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆర్కే హాస్పిటల్ను రాష్ట్ర రోడ్లు, భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆధునిక వైద్య సదుపాయాలను పరిశీలించిన మంత్రి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఇటువంటి



ప్రైవేట్ వైద్య సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. స్థానిక ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ బుర్రి చైతన్య డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ , మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి ,వార్డు కార్పొరేషన్ వేణుగోపాల్ రెడ్డి, ఆసుపత్రి మేనేజర్ బండ. శ్రీకాంత్ రెడ్డి ,వంగాల. అనిల్ రెడ్డి, వైద్యులు ఏ .రాఘవేందర్ రెడ్డి ,ఏ .కీర్తి రెడ్డి మాజీ కౌన్సిలర్ వనజాత వెంకటరెడ్డి. ఇతర ప్రజాప్రతినిధులు, వైద్యులు, ఆసుపత్రి నిర్వాహకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణలో 2029 లో బీజేపీ ప్రభుత్వం ఖాయం

**దేశ గౌరవం దెబ్బతిస్తున్న కాంగ్రెస్**

**బీజేపీ మండల అధ్యక్షుడు నరేష్ నాయక్**



మిడ్జిల్ ఫిబ్రవరి 23:(లోకల్ గైడ్ ):తెలంగాణ రాష్ట్రం లో 2029 లో బీజేపీ ప్రభుత్వం ఖాయమని దేశ గౌరవన్ని కాంగ్రెస్ పార్టీదెబ్బతిస్తున్నదని బీజేపీమండల అధ్యక్షుడు నరేష్ నాయక్



అన్నారు సోమవారం మిడ్జిల్ మండలకేంద్రంలో బీజేపీమండల అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ మాట్లాడుతూ, దేశ అభివృద్ధి కోసం ప్రధాని నాయకత్వంలో ఢిల్లీలో నిర్వహించిన 'ఇూ× గ్లోబల్ సమ్మిట్' దేశ ప్రతిష్ఠను ప్రపంచ వేదికపై మరింత పెంచిందని పేర్కొన్నారు. దేశ భద్రత, యువతకు ఉద్యోగావకాశాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం వంటి కీలక అంశాలపై చర్చించేందుకు ఈ సమ్మిట్ను నిర్వహించారని తెలిపారు, ఇలాంటి ప్రతిష్ఠాత్మక కార్యక్రమం జరుగుతున్న సమయంలో కాంగ్రెస్ నేతలు అర్ధనగ్న ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా దేశ గౌరవాన్ని దెబ్బతీసేలా దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. దేశ ప్రతిష్ఠను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కామారెడ్డిలో కాంగ్రెస్ నాయకుడు షబ్బీర్ అలీ, వెంకట రమణారెడ్డి క్యాంపు కార్యాలయంలో దౌర్జన్యానికి పాల్పడిన ఘటన కాంగ్రెస్ పార్టీ నేతలు అహంకార రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. బీజేపీ నాయకులు పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని బీజేపీ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయిస్తున్నదని ఆరోపించారు. పరామర్శించేందుకు వెళ్తున్న రామచంద్రరావు సహా పలువురు బీజేపీ నాయకులపై కేసులు పెట్టడం అసమర్థ పాలనకు నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కనపెట్టి ప్రతిపక్షాలపై దాడులు చేస్తోందని విమర్శించారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని మార్చుకోకపోతే, గతంలో టీఆర్ఎస్కు ప్రజలు ఇచ్చిన తీర్పును మళ్లీ కాంగ్రెస్కు కూడా ఇచ్చే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు. దేశాన్ని 2047 నాటికి వికసిత భారత్గా తీర్చిదిద్దే లక్ష్యంతో బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తోందని, అట్టడుగు వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని నరేష్ నాయక్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం రాజకీయ ప్రతీకారంతో బీజేపీ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఆరోపించారు. 2029లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం రావడం ఖాయం అని నరేష్ నాయక్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి మండల ప్రధాన కార్యదర్శులు వాసుదేవ్, శేఖర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ఆంజనేయులు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు శేఖర్, మండల నాయకులు దేవేందర్, నాగయ్య, నవీన్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## అనాథ ఆశ్రమంలో దుస్తుల పంపిణీ

**ఉదయ్ టైలర్ ఉచితంగా కుట్టిన దుస్తులను రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్ చేతుల మీదుగా అందజేత**



మిడ్జిల్ ఫిబ్రవరి 23:(లోకల్ గైడ్ ):జడ్చర్ల పట్టణంలోని సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. జల్లి ఉదయ్ కుమార్ తన వృత్తి అయిన కుట్టు పనిని జీవనాధారంగా కొనసాగిస్తూ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద దివ్యాంగుల




అనాథ పిల్లలకు నయా పైసా తీసుకోకుండా ఉచితంగా దుస్తులు కుట్టిఅందిస్తున్నారు. సేవా కార్యక్రమం గురించి సోషల్ మీడియా, వాట్సాప్ ద్వారా తెలుసుకున్న వనపర్తి వస్త్రధాత డి-హబ్ ఉచిత కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ , పొలిశెట్టి అనుసుయమ్మ కుటుంబ సభ్యులు టైలర్ ఉదయ్ కుమార్నుసంప్రదించి వస్త్రదానం చేశారు. అందిన వస్త్రాలను ఉదయ్ కుమార్ స్వయంగా కుట్టి, బాదేపల్లి లోని శ్రీ సత్యేశ్వర సేవ ఆశ్రమంలో ఉన్న డెబ్బై మందికి పైగా మానసిక వికలాంగులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్ హాజరై, దుస్తులను ఆశ్రమ వాసులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి యువత రెడీమేడ్ దుస్తులు వినియోగించడం వల్ల కుట్టు వృత్తిదారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఉదయ్ కుమార్ తన వృత్తి ద్వారా సేవాభావంతో అనాథ పిల్లలకు ఉచితంగా దుస్తులు కుట్టి ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఆర్గాన్ బాడీ డొనేషన్ సంఘం అధ్యక్షుడు రామచంద్ర రావు, ఆశ్రమ స్థాపకుడు చిట్టనూరి ఈశ్వర్, రామకృష్ణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## భైరంపల్లిలో ఘనంగా బీరప్ప బోనాలు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్



మిడ్జిల్ ఫిబ్రవరి 23:(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండల పరిధిలోని భైరంపల్లి గ్రామంలో బీరప్ప బోనాల పండుగను భక్తి శ్రద్ధలతో, సంప్రదాయ వైభవంతో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, బీరప్ప స్వామివారి ఆశీస్సులతో గ్రామంలో సుఖశాంతులు నెలకొనాలని ఆకాంక్షించారు. సంప్రదాయాలు, ఆచారాలు గ్రామీణ సంస్కృతికి ప్రతీకలని, యువత ఈ పండుగలను కాపాడాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు. సంప్రదాయాల పరిరక్షణకు పండుగలు వేదిక అని అన్నారుబోనాల సందర్భంగా గ్రామస్తులు సంప్రదాయ దుస్తులతో ఊరేగింపుగా పాల్గొని భక్తిశ్రద్ధలతో బీరప్ప స్వామివారికి బోనాలు సమర్పించారు. డోలు వాయిద్యాలు, జానపద నృత్యాలు, మహిళల కోలాటాలతో గ్రామం పండుగ వాతావరణంలోకళకళలాడింది. మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ గ్రామ ప్రజలతో కలిసిమెలిసి పండుగలో పాల్గొనడం విశేషంగా నిలిచింది. గ్రామాభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. పండుగ అనంతరం గ్రామ సర్పంచ్ గోపాల్ మరియు మాజీ ఎంపీటీసీ శివప్రసాద్ కలిసి మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భారీగా భక్తులుభైరంపల్లి పరిసర గ్రామాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై బీరప్ప స్వామివారి ఆశీస్సులు పొందారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పండుగ ప్రశాంతంగా ముగిసింది.

# గోపాల్పూర్ పరిధిలోని పలు కాలనీలలో 4.5 కోట్ల రూపాయల నిధులతో రోడ్లు డ్రైనేజీల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు... వెల్లడి**

హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి(లోకల్ గైడ్ న్యూస్):గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ గోపాలపురం పరిధిలో ప్రగతి నగర్, ఎస్సీ కాలనీ, ఎల్ఐసి కాలనీ, బ్యాంక్ కాలని, ఎఫ్ సి ఐ కాలని, సాయి కృష్ణ కాలనీ, సదశివ కాలనీ, మారుతీ కాలనీ, సురేంద్ర పురి కాలనీ- 1, ఉషోదయ కాలనీ, సాయి నగర్ కాలనీ, సురేంద్రపురి కాలనీ -2, పోలీస్ కాలనీ, సప్తగిరి కాలని, పరిమళ కాలనీల లో సుమారు 4.5 కోట్ల రూపాయల నిధులతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు, ఈ కార్యక్రమాలలో మేయర్





గుండు సుధారాణి తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు..తొలుత బైక్ ర్యాలీగా ప్రతి కాలనీకి వెళ్ళగా తమ అభిమాన నాయకుడికి మహిళలు మంగళ హారతులతో డప్పు సప్పుల నడుమ ఘన స్వాగతం పలికారు..అనంతరం పరమల కాలనీలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో గజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.."ప్రగతి నగర్, ఎల్ఐసి కాలనీ, సాయి నగర్, సురేంద్రపురి, పోలీస్ కాలనీ, ఎస్సీ కాలనీ, బ్యాంక్ కాలనీ, ఎఫ్ సి ఐ కాలనీ, సాయి కృష్ణ కాలనీ, సదశివ కాలనీ, మారుతీ కాలనీ, సురేంద్రపురి కాలనీ-1, ఉషోదయ కాలనీ, సురేంద్రపురి కాలనీ-2, సప్తగిరి కాలనీ, పరిమళ కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలను త్వరితిగ ఒక్కొక్కటి పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు..రోడ్లు డ్రైనేజీల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా 4.5 కోట్ల నిధులను కేటాయించింది అన్నారు. ఈ నిధులతో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభమైయ్యాయి మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకుల సమన్వయం ద్వారా పనులు వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తయిన తర్వాత, కాలనీల ప్రజలకు రవాణా సౌలభ్యం, భద్రత, నీటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడుత అన్నారు, ప్రతీ కాలనీ, ప్రతి పౌరుడికి మరింత సౌకర్యం, మంచి జీవన ప్రమాణాలు అందించేలా చర్యలు చేపడతామన్నారు."రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించడం ద్వారా అభివృద్ధి చేసే వ్యక్తికి ప్రజా ప్రభుత్వానికి ప్రతీ ఒక్కరు అండగా నిలవాలి అన్నారు. కాలనీ వాసులందరూ భవిష్యత్తు కోసం అనుసరించాల్సిన ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరుతున్నాను అన్నారు. అభివృద్ధి, మౌలిక సౌకర్యాల పనులు వేగవంతంగా సాగేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి అందరూ అండగా నిలువాలని ప్రజలను కోరారు...ఈ కార్యక్రమంలో పరిమళ కాలనీ, టి వీరన్న,ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,మహిళలు, యూత్, కాలనీ వాసులు,సురేంద్రపురి కాలనీ ఫేస్- కంకణాల శ్రవణ్ రెడ్డి, అధ్యక్షులు ఇట్టే రవీంద్ర రెడ్డి, కార్యదర్శి రామారావు, కోశాధికారి, ఇతర కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు...

## ఓటమి తాత్కాలికమే కార్యకర్తలకు అండగా ఉంటాం

**మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు**



మిర్యాలగూడ ఫిబ్రవరి 23 (లోకల్ గైడ్ తెలంగాణ )మిర్యాలగూడ టౌన్ 15వ, 17వ వార్డుల బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సిపిఎం అభ్యర్థులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు నైతిక విజయం మనదేనని అభ్యర్థుల్లో ధైర్యం నింపిన నేత.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని పిలుపు.



సోమవారం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని మిర్యాలగూడ టౌన్ 15వ వార్డు 17వ వార్డు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సిపిఎం కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేసి, స్వల్ప ఓట్లతో ఓటమి పాలైన అభ్యర్థుల నివాసాలకు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు స్వయంగా వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన అభ్యర్థులను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అభ్యర్థులతో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపోటములు సహజం. కేవలం కొన్ని సాంకేతిక కారణాల వల్ల, స్వల్ప ఓట్ల తేడాతో మనం వెనుకబడ్డామే తప్ప, ప్రజల్లో మన పట్ల ఆదరణ తగ్గలేదు. అభ్యర్థులు అధైర్యపడాల్సిన అవసరం లేదు. ప్రజల కోసం మీరు చేసిన కృషి వృధా పోదు."కార్యకర్తలకు దిశానిర్దేశం:వార్డుల్లోని పార్టీ కార్యకర్తలతో మాట్లాడిన ఆయన, ఫలితాలతో సంబంధం లేకుండా ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన మాజీ ఎంపీటీసీ అంజమ్మకు పరామర్శ

**నివాసానికి వెళ్లి ఆరోగ్య వివరాలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్**



మిడ్జిల్ ఫిబ్రవరి 23:(లోకల్ గైడ్ ):జడ్చర్ల మండలం గుట్టకాడి పల్లె గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ అంజమ్మ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాలయ్యాయి ఈ విషయం తెలుసుకున్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ సోమవారం ఉదయం ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించారు. అంజమ్మ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యుల సూచనలు, చికిత్స వివరాలు కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకున్నారు, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదం అనంతరం కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్న తరుణంలో వారికి ధైర్యం చెప్పి, ఎలాంటి సహాయం అవసరమైనా అందుబాటులో ఉంటానని హామీఇచ్చారుమాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేసిన నాయకులను ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఆదుకోవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. అంజమ్మ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని స్పష్టం చేశారు.

## శేరిలింగంపల్లి ఫుట ఓవర్ బ్రిడ్జ్లలో ఎస్కలేటర్లు, లిఫ్ట్ల మరమ్మతులకు

**-తక్షణ చర్యలు తీసుకోవాలి అని సైబరాబాద్ కమిషనర్ జి.శ్రీజనకి**

**-ప్రజావాణిలో పిర్యాదు చేసిన..మిరియాల ప్రీతమ్**




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ల దుస్థితిపై కాంగ్రెస్ పార్టీ నాయకుడు మిరియాల ప్రీతమ్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.శ్రీజనకి వినతిపత్రం సమర్పించారు. ప్రజల భద్రత కోసం నిర్మించిన ఈ వంతెనలలో ఎస్కలేటర్లు ప్రారంభోత్సవం నుంచే సక్రమంగా పనిచేయకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. ప్రత్యేకంగా దీప్తిశ్రీ నగర్ కాలనీ ప్రవేశద్వారం (క్రోమా ఎదురుగా), పీజేఆర్ ఎన్క్లేవ్ ప్రవేశద్వారం చందానగర్ (జీఎస్ఎమ్ మాల్ ఎదురుగా) వద్ద ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జ్లలో ఎస్కలేటర్లు పూర్తిగా నిలిచిపోయిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు. లిఫ్ట్లు ఉన్నప్పటికీ అవి పరిమిత సంఖ్యలో ఉండటంతో రద్దీ సమయాలలో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయ ని, తరచూ లిఫ్ట్లు పాడవుతూ మరమ్మతులకు ఆలస్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యల కారణంగా పలువురు పాదచారులు రోడ్డు పై మీదనే దాటాల్సి వస్తోందని, ఇది ప్రమాదాలకు దారితీసే అవకాశముందని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలతో ఉన్న మహిళలు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నార ని పేర్కొన్నారు. ఎస్కలేటర్లను తక్షణమే మరమ్మతు చేసి పునరుద్ధరించడంతో పాటు లిఫ్ట్లకు క్రమం తప్పని నిర్వహణ చేపట్టి, ఫిర్యాదుల పరిష్కారానికి వేగవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని మిరియాల ప్రీతమ్ కోరారు. ప్రజల భద్రత దృష్ట్యా ఈ అంశాన్ని అత్యవసరంగా పరిగణించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాదాల కారణంగా దేశ భవిష్యత్తైన యువతను కోల్పోతున్నాం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్...వెల్లడి**



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి23(లోకల్ గైడ్ న్యూస్):రోడ్డు నిబంధనలు పాటించకుండ పోవడంతో ఎంతో మంది దేశ భవిష్యత్తైన యువతను రోడ్డు ప్రమాదాల్లో కోల్పోతున్నారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ప్రతి నెల చివరి వారం నిర్వహించే " అరైవ్ అలైవ్ " రెండవ



విడత కార్యక్రమములో భాగంగా వరంగల్ ట్రాఫిక్ అధ్వర్యంలో హన్మకొండలోని వాగ్దేవి కళాశాల విధ్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ " అరైవ్ అలైవ్ " ఏర్పాటు చేశారు. ముందుగా ఈ కార్యక్రమములో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా విధ్యార్థులకు ప్రతి వాహనదారుడు పాటించాల్సిన ట్రాఫిక్ నిబందనలు, వాటిని అతి క్రమిస్తే జరిగే పరిణాలపై ట్రాఫిక్ అధికారులు విద్యార్థులకు వివరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గోన్న వరంగల్ పోలీస్ కమిషనర్ విద్యార్థులను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు వాహనం నడిపేటప్పుడు తగు జాగ్రత్తలను తీసుకుంటూ వాహనం నడపాలని,ఇదే వాహనదారుడు తన ప్రాణాన్ని కాపాడుకుంటూ ఇతరుల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత వాహనదారుడిపై వుందని, వాహనదారుడు నిబంధనలు పాటించకుండా వాహనాలు నడపటం ద్వారా ప్రమాదాలకు గురైయ్యే అవకాశాలు ఎక్కువని, తన థ్రిల్ కోసం వాహనదారుడు వాహనం నడపటం చాలా ప్రమాదకమని, కొన్ని సందర్బాల్లో ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. ఇలాంటి చర్యల కారణంగా కుటుంబ సభ్యులు ఎంతో నష్టాపోతారని, కావున ప్రతి వాహనదారుడు తన ప్రాణాన్ని కాపాడుకుంటూ డిఫెన్సీ డ్రైవింగ్ చేయాలని సిపి విద్యార్థులకు సూచించారు. గత సంవత్సరంలో హత్యలు లేదా ఇతర కారణాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఏనిమిది వందల మంది మరణించారని తెలియజేశారు. కాని రోడ్డు ప్రమాదాల కారణంగా గతే ఏడాది 7,500 మంది రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడటం చాలా బాధకరమని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనం నడపాల్సిందిగా తెలియజేయాలని పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు. అనంతరం ట్రాఫిక్ రూల్స్ పాటిస్తామంటూ విద్యార్థుల చేత ట్రాఫిక్ అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమములో సెంట్రల్ డిసిపి దార కవిత, ట్రాఫిక్ అదనపు డిసిపి ప్రభాకర్ రావు, ఏసిపి సత్యనారయణ, ఇన్స్పెక్టర్లు వెంకన్న,సీతరెడ్డి,సుజాత, వాగ్దేవి కళాశాల ప్రిన్స్పాల్ శేషాచలం, కరస్పాడెంట్ శ్రవణ్ రెడ్డి హరిచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

## సీఎం కప్ లో గీతం విద్యార్థికి మూడు బంగారు పతకాలు

**పికిల్ బాల్ పోటీలలో ప్రతిభ చాటిన బీ.ఆర్క్.విద్యార్థిని ఆశ్రిత రాజు**






పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు లోని బీ.ఆర్క్. తొలి ఏడాది విద్యార్థిని ఆశ్రిత రాజు తెలంగాణ ముఖ్యమంత్రి కప్ 2025-26 పికిల్ బాల్ పోటీలలో ప్రతిభ చాటి మూడు బంగారు పతకాలను గెలుచుకుంది. సీఎం కప్ రెండో ఎడిషన్ తుది దశ పోటీలను ఫిబ్రవరి 20-21 తేదీలలో హైదరాబాదులోని లాల్ బహదూర్ శాస్త్రి స్టేడియంలో నిర్వహించారు. పికిల్ బాల్ ఉమెన్స్ సింగిల్స్, ఉమెన్స్ డబుల్స్, మిక్స్ డ్ డబుల్స్ పోటీలలో ఆశ్రిత నెగ్గి మూడు బంగారు పతకాలను కైవసం చేసుకుంది. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంటును తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ జనవరి 8 నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు నిర్వహిస్తోంది. ఈ ఛాంపియన్ షిప్ లో హ్యాండ్ బాల్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, బిలియర్డ్స్, ఫెన్సింగ్, లాన్ టెన్నిస్, పికిల్ బాల్ వంటి పోటీలను బహుళ-స్థాయి ఫార్మాట్ లో జరుపుతున్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రారంభమై, తరువాత మండల, పట్టణ స్థానిక సంస్థల రౌండ్లను నిర్వహించారు. చివరిగా హైదరాబాదులో రాష్ట్ర స్థాయి ఫైనల్స్ నిర్వహిస్తున్నారు. ఆశ్రిత రాజు సాధించిన అద్భుతమైన విజయానికి గీతం నాయకత్వం అభినందనలు తెలియజేసింది. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, ఆతిథ్య విభాగం- క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తదితరులు ఆమె అంకితభావం, క్రమశిక్షణ, క్రీడా నైపుణ్యాలను ప్రశంసించారు. భవిష్యత్తు పోటీలలో కూడా గొప్ప మైలు రాళ్ల కోసం కృషిచేయాలంటూ ఆమెను ప్రోత్సహించారు. గీతం కమ్యూనిటీ ఈ విజయం పట్ల అపారమైన గర్వాన్ని వ్యక్తం చేసింది. ఇటువంటి విజయాలు విద్యా నైపుణ్యంతో పాటు క్రీడా స్ఫూర్తి, జట్టు కృషి, సమగ్ర అభివృద్ధిని పెంపొందించడంలో విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తాయని పేర్కొంది.

# రెండు నెలల పసిబిడ్డ హత్య ఘటనపై ఆగ్రహం

-నిందితులపై మర్డర్ కేసు నమోదు చేసి తక్షణమే

-అరెస్టు చేయాలి..ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



నాగర్ కర్నూల్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కుమ్మెర గ్రామంలో చాకలి కులానికి చెందిన గణేష్, చంద్రకళ, మౌనికలపై జరిగిన దారుణ దాడిలో రెండు నెలల పసిబిడ్డ మృతి చెందడం తీవ్ర విషాదానికి గురిచేసింది. ఈ ఘటనపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ తుకారాం రెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధు రెడ్డి లపై మర్డర్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిరపరాధులపై దాడి చేసి పసిబిడ్డ ప్రాణం తీసిన ఘటనను కఠినంగా ఖండించారు. దళిత, బలహీన వర్గాలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ తక్షణ సహాయంగా తెలంగాణ రాజ్యాధికారి పార్టీ తరఫున రూ.2 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి లక్ష రూపాయలు బాధిత కుటుంబానికి ఇచ్చారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు, గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మర్రి జనార్దన్ రెడ్డి, టిఆర్పి ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్, గ్రామస్తులు ఎస్సీ, ఎస్టీ, బిసి సంఘాల నాయకులు, టిఆర్పి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి శనివారం హనుమాన్ చాలీసా పారాయణం

-స్వరలహరి అకాడమీ సేవా కార్యక్రమంలో

-విశ్రాంత ప్రభుత్వ అధికారి వి.నారాయణ చారిని సన్మానించిన నిర్వాహకులు



మహబూబ్ నగర్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మహబూబ్‌నగర్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ఉన్న బ్రహ్మంగారి దేవాలయంలో స్వరలహరి అకాడమీ ఆధ్వర్యంలో ప్రతి శనివారం భక్తి కార్యక్రమంగా హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తున్నారు. గత ఆరు నెలలుగా ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతూ భక్తుల ఆదరణ పొందుతోంది. దేవాలయ ప్రాంగణంలోని హనుమాన్ ఆలయంలో భక్తి భావంతో నిర్వహిస్తున్న ఈ పారాయణంలో స్థానిక భక్తులు, యువత, మహిళలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. హనుమాన్ చాలీసా పారాయణం ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడం, సమాజంలో ఐక్యతను బలపరచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్వరలహరి అకాడమీ అధ్యక్షుడు బాగన్నగౌడ్ (రిటైర్డ్ ఎస్.ఐ.) మాట్లాడుతూ..భక్తి మార్గంలో యువతను నడిపించడం, సాంస్కృతిక విలువలను పరిరక్షించడం అకాడమీ ప్రధాన ధ్యేయమని తెలిపారు. ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్ (ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, కొస్గి లెక్చరర్) మాట్లాడుతూ..గత ఆరు నెలలుగా జరుగుతున్న ఈ కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందని, భవిష్యత్తులో మరిన్ని ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రతి శనివారం సాయంత్రం నిర్వహించే ఈ హనుమాన్ చాలీసా పారాయణం భక్తులకు ఆత్మశాంతిని కలిగిస్తూ, సమాజంలో ధార్మిక చైతన్యాన్ని పెంపొందిస్తున్నదని భక్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రభుత్వ అధికారి వి.నారాయణ చారి తో పాటు స్థానిక ప్రముఖులు, దేవాలయ కమిటీ సభ్యులు, స్వరలహరి అకాడమీ సభ్యులు, భక్తులు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు.

# సంపద కంటే సంస్కారాలే పిల్లల అసలైన ఆస్తి అని సూచిస్తున్న

-విశ్రాంత ప్రభుత్వ అగ్నిమాపక శాఖ అధికారి బి. నారాయణ



మెహదీపట్నం, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఉప్పరి పల్లి కి చెందిన విశ్రాంత ప్రభుత్వ అగ్నిమాపక శాఖ అధికారి బి.నారాయణ తెలియజేస్తూ.. పిల్లలకు ఆస్తులు సంపాదించి అందించడమే ప్రేమ అని భావించడం ఒక అపోహ మాత్రమేనని, నిజమైన ప్రేమ అనేది వారికి మంచి సంస్కారాలు, ఉన్నతమైన విలువలను అందించడంలోనే ఉందని పలు విద్యావేత్తలు, సామాజికవేత్తలు పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం భౌతిక సంపదను కూడబెట్టడంలో ఎక్కువగా దృష్టి పెట్టుతున్నప్పటికీ, వారి మనో వికాసం, నైతిక విలువలు, ఆధ్యాత్మిక అవగాహన వంటి అంశాలు సమానంగా ప్రాధాన్యం పొందాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. సంపద ఎప్పుడైనా సంపాదించ వచ్చు కానీ చిన్న వయసులో అలవడే సంస్కారాలు జీవితాంతం దారి చూపే దిక్సూచి వంటివని తెలిపారు. తల్లిదండ్రులు ఇచ్చే ఆస్తి పిల్లల వ్యక్తిత్వ వికాసానికి అడ్డంకిగా మారకూడదని, స్వయంకృషి, క్రమశిక్షణ, బాధ్యతాభావం వంటి లక్షణాలను చిన్నప్పటి నుంచే పెంపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. సరైన సంస్కారాలు లేకుండా పెద్దవారైనా జీవితం అగమ్యగోచరంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఆధ్యాత్మిక విలువలతో కూడిన పెంపకం పిల్లలకు పరమాత్ముని ఆశీర్వాదం మాత్రమే కాకుండా సమాజంలో గౌరవం, మన్ననలు కూడా అందిస్తుందని పేర్కొన్నారు. అలాంటి విలువలే పిల్లలను ఉన్నత లక్ష్యాల వైపు నడిపించే బలమైన పునాది అవుతాయని తెలిపారు. కాబట్టి తల్లిదండ్రులు భౌతిక సంపద కంటే మంచి మనస్సు, మంచితనం, నైతికత, సేవాభావం వంటి గుణాలను పిల్లలలో నాటాలని, అదే వారి జీవిత విజయానికి అసలైన మూలమని స్పష్టం చేశారు.

# రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించిన పోలీస్ క్రీడాకారులకు అభినందన సభ

మరింత శ్రమిస్తే జాతీయ స్థాయిలోను రాణించగలం

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్...వెల్లడి


విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్న పతకాలను సాధించడం అభినందనీయం




హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి23(లోకల్ గైడ్ న్యూస్):రాబోవు రోజుల్లోమరింత శ్రమిస్తే జాతీయ స్థాయిలో కూడా పతకాలను సాధించగలమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. సైబరాబాద్ కమిషనరేట్ వేదికగా జరిగిన రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో పతకాలను సాధించిన వరంగల్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులకు అభినందన సభను సోమవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము లో ఏర్పాటు చేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ అభినందన కార్యక్రమములో పోలీస్ కమిషనర్ ముందుగా పతాకాలను సాధించిన క్రీడాకారులను వ్యక్తిగతంగా కలిసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా హకీ క్రీడాకారులు సంయుక్తంగా కలసి వరంగల్ పోలీస్ కమిషనర్‌కు హకీ జెర్సీని బహుకరించడంతో పాటు,తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రీడ టెబుల్ టెన్నిస్ క్రీడలో కాంస్య పతకాన్ని సాధించిన వరంగల్ పోలీస్ కమిషనర్‌కు ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్ కుమార్ చేతుల మీదుగా సీపీ పతకాన్ని అందజేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ క్రీడాకారులను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ ముందుగా పతకాలను గేలిచిన క్రీడాకారుల తో పాటు, ఈ క్రీడల్లో పాల్గోన్న క్రీడాకారులకు సైతం అభినందనలు తెలియజేస్తూ, వరంగల్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు ఈ రాష్టా స్థాయిలో క్రీడల్లో అద్భుత ప్రదర్శనతో గత ఏడాది కంటే ఎక్కువ సంఖ్యలో పతకాలను కైవసం చేసుకోవడం చాలా సంతోషాన్ని కలిగిస్తోందని. ఇదే ప్రదర్శన రాబోవు రోజుల్లో కనబర్చాలని, ముఖ్యంగా జాతీయ స్థాయిలో జరిగే క్రీడల్లో పతకాలను సాధించేందుకుగా ముమ్మరంగా సాధన చేయాలని, క్రీడల్లో రాణించే వారికి తప్పక సహకారం అందించడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో డిసిపిలు దార కవిత, అంకిత్ కుమార్, ట్రైనీ ఐపిఎస్ మనిషా నేహ్రా, అదనపు డిసిపిలు సురేష్ కుమార్, రవి,శ్రీనివాస్, ఏసిపిలు నాగయ్య,సురేంద్ర,జితేందర్ రెడ్డి, మధుసూదన్, అంతయ్య, ఆర్.ఐలు స్పర్జన్ రాజ్, సతీష్,ఇన్స్‌స్పెక్టర్ షూకూర్, ఆర్.ఎస్.ఐ శరత్,మణికృష్ణ ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గోన్నారు.

# మదీనాగూడ డివిజన్ అభివృద్ధి కోసం మిద్దెల మల్లారెడ్డి ఆందోళన

-మంజీరా రోడ్డుపై కల్వర్టు నిర్మాణం, డ్రైనేజీ మరమ్మతులకు ప్రజావాణిలో వినతి






శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మదీనాగూడ డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా బీఆర్ఎస్ నాయకుడు మిద్దెల మల్లారెడ్డి మరోసారి ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మంజీరా రోడ్డుపై తక్షణమే కల్వర్టు నిర్మాణం చేపట్టాలని ఆయన సోమవారం జిహెచ్ఎంసి ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించారు. గత రెండు నెలలుగా మంజీరా రోడ్డుపై ఉన్న సమస్యలపై ప్రజావాణిలో పలుమార్లు అధికారులను కోరినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమని ఆయన పేర్కొన్నారు. రోజూ దాదాపు 50 వేల మంది రాకపోకలు సాగించే ప్రధాన రహదారి అయిన మంజీరా రోడ్డుకు ఇటీవల సీసీ రోడ్ వేశారు. అయితే, రోడ్డు పనులకు ముందు తవ్విన డ్రైనేజీ పనులను పూర్తి చేయకుండా వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. డ్రైనేజీ పూర్తి కాకపోవడంతో వర్షాకాలంలో నీరు నిల్వ ఉండే ప్రమాదం ఉందని, ప్రమాదాలకు కూడా అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే డ్రైనేజీ మరమ్మతులు పూర్తి చేసి, కల్వర్టు నిర్మాణం చేపట్టి ప్రజలకు సురక్షిత రాకపోకలు కల్పించాలని మిద్దెల మల్లారెడ్డి డిమాండ్ చేశారు. ప్రజాక్షేమమే తన లక్ష్యమని, సమస్యలు పరిష్కారం అయ్యే వరకు నిరంతరం పోరాటం కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 36




జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23 ( లోకల్ గైడ్ ) :ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 36 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్. లత, జగిత్యాల, కోరుట్ల,మెట్ పెల్లి ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ ఉద్యోగుల పెండింగ్ డీఏ, వాయిదాల బకాయిలను వెంటనే చెల్లించాలి



జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23 ( లోకల్ గైడ్ ) :తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగులకు రావాల్సిన డిఏ వాయిదాల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సారంగాపూర్ మండల కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో జరుగుతున్న పాఠశాల సముదాయ సమావేశం లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్ మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగులకు రావాల్సిన డీఏలను వాయిదాల రూపంలో చెల్లించడం బాధాకరమని, ప్రభుత్వం సకాలంలో వీటిని చెల్లించకుండా వాయిదాల సంఖ్యను పెంచుకుంటూ పోవడం వల్ల వాయిదాల ద్వారా రావలసిన మొత్తం సుమారు 1200 కోట్లకు చేరడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతి నెల విడుదల చేస్తున్న 700 కోట్ల నిధులలో భాగంగా ఫిబ్రవరి నెల తప్పనిసరిగా సీపీఎస్ బకాయిల కోసం కేటాయించాలని కోరారు. అలాగే గత ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణలో పాత పెన్షన్ విధానాన్ని ( ఓ పి ఎస్ ) అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన ప్రసాద్, జకిలేటి శ్రీనివాస్,శంకర్,శ్రీనివాస్, ప్రవీణ్,ఉమేష్, మురళి, మునీందర్, రాజు,శ్రవణ్, నవీన్,రేఖ,హేమలత,శ్రీలత,వాసవి పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



మిర్యాలగూడ ఫిబ్రవరి 23 (లోకల్ గైడ్ తెలంగాణ )అల్ ఇండియా బంజారా సేవా సంఘం మిర్యాలగూడ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజన ఆరాధ్య దైవంలిశ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిలి ఉత్సవాలలో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్,సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ ,మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలు వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ గిరిజన నాయకులు, కమిటీ సభ్యులు.. మిర్యాలగూడ ఎంపీడీవో కార్యాలయం నుండి మొదలై బంజారా భవన్ వరకు సేవాలాల్ మహారాజ్ స్వామి ఉత్సవ ర్యాలీ నిర్వహించారు.అనంతరం బంజారా భవన్ నందు గిరిజన సంప్రదాయ బద్దంగా భోగ్ బండార్ నిర్వహించి ప్రత్యేక పూజల .. అనంతరం మినీ రవీంద్ర భారతి నందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోర్ బంజారా సమాజానికి నిజమైన దైవం, ఆధ్యాత్మిక మార్గదర్శకుడు సంత్ సేవాలాల్ మహారాజ్.18వ శతాబ్దంలోనే బంజారాల సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడేందుకు ఆయన ఎనలేని కృషి చేసారన్నారు..కర్ణాటకలో జన్మించిన సేవాలాల్ అహింస, శాకాహారం, ధర్మం, మరియు క్రమశిక్షణను పాటించాలని బోధించారు... మతమార్పిడులను, మూఢనమ్మకాలను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు...సేవాలాల్ మహారాజ్ కేవలం ఆధ్యాత్మిక గురువు మాత్రమే కాదు, ఒక గొప్ప దార్శనికుడు. భవిష్యత్తులో వాహనాల వాడకం ఎడ్లు లేని బండ్లు, నీటి ఎద్దడి గురించి ఆయన ఆనాడే చెప్పారు...అంత ముందు చూపు కలిగిన మహా జ్ఞానీ వారు అని అన్నారు..సేవాలాల్ మహారాజ్ మనకు ఆత్మగౌరవాన్ని ప్రసాదించారు. ఆయన తండాల అభివృద్ధికి, విద్యకు, స్త్రీల గౌరవానికి ఎంతో ప్రాధాన్యతనిచ్చారు అని అన్నారు.సేవాలాల్ మహారాజ్ చూపిన అహింసా మార్గంలో నడుస్తూ, బంజారా సమాజం విద్యావంతంగా, ఆరోగ్యంగా, ఐకమత్యంతో ముందడుగు వేయాలి. ఆయన ఆశయాలను సాధించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా మీ అందరికీ తెలియజేస్తున్నాను అని అన్నారు..నేను గిరిజన జాతికి చెందిన బిడ్డను కాకపోయినా మిర్యాలగూడ గిరిజన సోదర సోదరిమణులు అందరూ నన్ను వారి సొంత కుటుంబ సభ్యుడిలా చూసుకుంటూ నాతో పాటు నడిచి ఈరోజు నన్ను ఈ శాసనసభ్యుడిగా మీ ముందు నిలబెట్టారు... వారి ఋణం నేను ఇప్పటికి మరచిపోను వారికి వారి కుటుంబాలకు, నా ఊపిరి ఉన్నంతవరకు అండగా ఉంటానాని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను అని అన్నారు..ప్రజా ప్రభుత్వం లో గిరిజనులకు ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు.. మన గిరిజన నాయకుడు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో పాటు, కాంగ్రెస్ పార్టీ ఆదివాసి చైర్మన్ పదవిని కూడా ఇచ్చి గిరిజనులను గౌరవించింది అని అన్నారు.ఈరోజు మీ ఆరాధ్య దైవం మాత్రమే కాదు నాకు కూడా ఆరాధ్య దైవం ఐనటువంటి సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు మీ అందరితో కలిసి జరుపుకుంటునందుకు నేను అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు..అనంతరం గిరిజన నాయకులు, కార్యకర్తలతో కలిసి భోజనం చేసారు..ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గం గిరిజన నాయకులు, గిరిజన ఉద్యోగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఈడబ్ల్యూఎస్ 10శాతం రిజర్వేషన్లు పూర్తి స్థాయిలో అమలు చేయాలి

ఢిల్లీ ధర్నాలో ఓసి జేఏసీ జిల్లా కన్వీనర్ రాజన్న



జగిత్యాల జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 23 ( లోకల్ గైడ్ ) :దేశంలో అగ్రవర్ణాలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక అన్యాయాలను ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని ఓసి సామాజిక సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా కన్వీనర్ మహంకాళి రాజన్న డిమాండ్ చేశారు.ఓసీ సంక్షేమ సంఘాల ఐక్యవేదిక,న్యూఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద సోమవారం మహా ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాలో రాజన్న, సిహెచ్ వెంకట ప్రభాకర్ రావులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లకు పైగా గడిచినా ఓసి వర్గాలు అనేక రంగాల్లో వెనుకబాటుకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, ఉద్యోగాలు, ఉపాధి, సంక్షేమ పథకాల విషయంలో సరైన అవకాశాలు లేక ఆర్థికంగా బలహీన స్థితిలో ఉన్న ఓసి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని వారు విమర్శించారు. ఈ రిజర్వేషన్లు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, వాస్తవంగా ఓసి యువతకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.న్యాయమైన రాజ్యాంగం హామీ ఇచ్చిన సమానత్వ సూత్రాలను అమలు చేయకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని రాజన్న ప్రభాకర్ రావులు ఆరోపించారు.ఓసి వర్గాల సమస్యలపై అన్ని రాజకీయ పార్టీలు స్పష్టమైన వైఖరి ప్రకటించాలని, రాబోయే కాలంలో ఈ అంశాన్ని ప్రజా ఉద్యమంగా తీసుకెళ్తామని వారు హెచ్చరించారు. ఓసి వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని, యువత, ఉద్యోగార్థులు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు.ఈ ధర్నాలో జాతీయ ఓసి జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, చైర్మన్ నల్ల సంజీవరెడ్డి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి, బద్దురి వెంకటేశ్వర్ రెడ్డి,జగిత్యాల జిల్లా ఓసి ప్రతినిధులు సిరిసిల్ల రాజేందర్ శర్మ, బద్దం నారాయణ రెడ్డి, కటకం చంద్రమౌళి, తెలుగు రాష్ట్రాల ప్రతినిధులతో పాటు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ఓసి నేతలు,తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకులపై దాడులు, అక్రమ అరెస్టులకు నిరసనగా

-శేరిలింగంపల్లిలో భారీ ర్యాలీ, కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరిక



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలపై జరుగుతున్న దాడులు, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచందర్ రావు అక్రమ అరెస్టును తీవ్రంగా నిరసిస్తూ శేరిలింగంపల్లి అసెంబ్లీ పరిధిలో నిరసన ర్యాలీ నిర్వహించారు. చందానగర్ గాంధీ విగ్రహం నుండి జీహెచ్ఎంసీ మియాపూర్ సర్కిల్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ఈ ర్యాలీ సాగింది. భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుకొండ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద మౌన నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా తోపుకొండ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులు, పోలీసుల నిర్బంధాలు కాషాయ ప్రభంజనాన్ని ఆపలేవని స్పష్టం చేశారు. అధికార అహంకారం, ప్రభుత్వ బెదిరింపులకు భారతీయ జనతా పార్టీ భయపడే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణ సమాజం కోసం, ప్రజల హక్కుల కోసం బీజేపీ నాయకులు, కార్యకర్తలు అలుపెరగని పోరాటం కొనసాగిస్తారని తెలిపారు. ధర్మం గెలిచే వరకు ఈ పోరు ఆగదని హెచ్చరించారు. బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు, టీఏసీ మెంబర్ పోరెడ్డి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అక్రమ అరెస్టులను ఆపాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుట్టి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు రాచమళ్ళ నాగేశ్వర్ గౌడ్, జిల్లా కార్యదర్శి మాణిక్ రావు, శేరిలింగంపల్లి డివిజన్ బీజేపీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, జిల్లా మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ అజిత్ సేనాపతి, చందానగర్ డివిజన్ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ రెడ్డి, హఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులు కైతాపురం జితేందర్, మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి విజేందర్, బీజేవైఎం నాయకులు రాజు శెట్టి, విష్ణు, మహిళా నాయకులు పద్మ, పార్వతీ, శోభా, అలాగే వనమా శ్రీనివాస్, అమరేందర్, రత్నకుమార్, రాములు, ప్రశాంత్ చారి, రాజు, రాము యాదవ్, లోకేష్, విజయ్, స్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ అరెస్టులను ఖండిస్తూ ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు బీజేపీ కట్టుబడి ఉందని నాయకులు స్పష్టం చేశారు.

# ఆశా వర్కర్ల ఉద్యమంపై నిర్బంధాన్ని ఖండించండి. ఆశ సమస్యలను వెంటనే పరిష్కరించాలి సిఐటియు అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 23. (లోకల్ గైడ్) ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెండింగ్ పారితోషకాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా చలో హైదరాబాద్ కు వెళ్లిన ఆశాలపై నిర్బంధాన్ని ప్రయోగించి అరెస్టు చేయడాన్ని ప్రజాస్వామికవాదులు ఖండించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో ఖండించారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అనేక నిరసనలు చేసిన ప్రభుత్వ స్పందన లేకపోవడంతోనే చలో హైదరాబాద్ వచ్చారని ప్రభుత్వం మాత్రం వారిని పిలిచి చర్చలు జరిపి సమస్యల పరిష్కారాన్ని కృషి చేయకుండా పోలీసులను పెట్టి ఎక్కడికక్కడ అడ్డుకొని అరెస్టు చేయడం ఏ రకమైన న్యాయమని ప్రశ్నించారు. జిల్లావ్యాప్తంగా సిఐటియు నాయకులు ఆశ వర్కర్ ని దొంగల్లాగా ఇండ్లలో చొరబడి రాత్రిపూట అరెస్టులు చేయడం అనాగరిక చర్యగా అభివర్ణించారు. ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం అని గొప్ప గొప్ప మాటలు చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్ ఉద్యమాలను సహించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందర ఆశా వర్కర్లకు 18వేల ఫిక్స్ వేతనం అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఏ ఒక్క సమస్య పరిష్కరించకుండా నాన్చుతుందని విమర్శించారు. కనీసం ఇప్పుడిస్తున్న పారితోషిగాలైన సకాలంలో ఇవ్వకపోవడంతో ఆశ వర్కర్లు ఆందోళనతో ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలతో పాటు నిరవధిక సమ్మె తప్పదని డిమాండ్ చేశారు.

# మహిళా కాంగ్రెస్ బలోపేతం దిశగా ముందుకు సాగాలి

## జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి



జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23 ( లోకల్ గైడ్ ) :జగిత్యాల జిల్లాలో మహిళా కాంగ్రెస్ బలోపేతం దిశగా ప్రతి సభ్యురాలు ముందుకు సాగాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి మహిళా కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్ లో మహిళా కాంగ్రెస్ జిల్లా ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశం ను జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్క లంబ సూచనల మేరకు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ఆదేశాల మేరకు నిర్వహించగా ఈ సమావేశం కు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర బాధ్యురాలు అపర్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ చేస్తున్న కార్యక్రమాలపై సమీక్షించారు. అనంతరం విజయలక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం లో మహిళా కాంగ్రెస్ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. తెలంగాణ లో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కూడా మహిళా సంక్షేమం,సాధికారత, స్వాలంబన దిశగా అడుగులు వేస్తుందని ప్రతి మహిళా సోదరిమణి గమనించాలని విజ్ఞప్తి చేశారు.ఒక ఇంటిని చక్కదిద్దేది ఇల్లాలు కాబట్టి, ఆ ఇల్లాలు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ఉండేందుకు, ఆమెకు భరోసా అందించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సిలిండర్ గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు మహిళల పేరున పంపిణి చేస్తుండన్నారు. మహిళా సంఘాల ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చెయ్యడమే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మహిళా అభ్యున్నతి, సంక్షేమం సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నందున ప్రజా ప్రభుత్వం ను ప్రజలు ఆశీర్వదించి అండగా నిలవాలని విజయలక్ష్మి కోరారు. ఈ సమావేశం లో రాష్ట మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ శోభరాణి , జిల్లా వైస్ ప్రెసిడెంట్ అల్లాల సరిత, మండల ప్రెసిడెంట్ లు మంజుల,విజయలక్ష్మి,లక్ష్మి, పర్వీనా,లావణ్య ,పద్మ,స్వప్న, జయశ్రీ ,ప్రియాంక,తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మెర జాతరలో జరిగిన సంఘటన పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించాలి

జిల్లా ఎస్పీ కలెక్టర్ ఆ గ్రామాన్ని వెంటనే సందర్శించి బాధితులకు భరోసా ఇవ్వాలి

సంఘటన పట్ల మౌనం వహించిన ఎమ్మెల్సీ ఎమ్మెల్యే నోరు తెరవాలి

నిందితుల అరెస్టుపై పోలీసుల నిర్లక్ష్యం వీడాలి నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా :నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిబిడ్డను అత్యంత క్రూరంగా అమానవీయంగా కాలితో తన్ని హత్య చేసిన సంఘటన పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలని ఆ గ్రామ అగ్రకుల పెత్తందారులు శ్రీనివాస్ రెడ్డి మధుసూదన్ రెడ్డి సతీష్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి కన్నిరెడ్డి మరికొందరిపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంతోపాటు హత్యా నేరం కింద కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని జిల్లా ఎస్పీ కలెక్టర్ ఆ గ్రామాన్ని సందర్శించి బాధితులకు భరోసా ఇవ్వాలని మౌనం వహించిన ఎమ్మెల్సీ ఎమ్మెల్యే నోరు తెరవాలని సంఘటన పట్ల పోలీసుల నిర్లక్ష్యం విడాలని సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లో ధర్నా శిబిరం వద్ద బాధితులను పరామర్శించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ బాధిత కుటుంబానికి భరోసాగా అండగా ఉంటామని ఆయన బాధితులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ పండగలు ఉత్సవాలలో కులవివక్ష అగ్రకుల దురహంకారంతో ప్రజల మధ్య కులవిద్వేషాలు సృష్టంచడం, దేవుడి దగ్గర అందరూ సమానము కాదని అహంకారము ప్రదర్శించడంవల్ల ఈ ఘటన జరిగిందన్నారు.. దేవుని దగ్గరికి వెళ్లడానికి 100 రూపాయలు ఫీజు ఎందుకు చెల్లించాలని ప్రశ్నించిన పాపానికి, సుమారు మూడున్నర గంటలపాటు గణేష్ అనే యువకుడిని కొట్టారని ఆయన అన్నారు తన భర్తను కొట్టవద్దని తన తమ్ముడిని కొట్టవద్దని గణేష్ అక్క కీర్తి భార్య మౌనిక ఎంతగా బ్రతిమిలాడిన కాళ్లు మొక్క డానికి ప్రయత్నం చేసిన కాళ్లతో తన్నారు తప్ప కనికరించలేదు రెండు నెలల పసిబిడ్డ ఉంది నా భర్తను కొట్టకండి చంపకండి అని వేడుకున్న చివరికి ఏమాత్రం కనికరం లేకుండా అమానవీయంగా మానవ మృగంలా రెండు నెలల పసిబిడ్డపై కూడా కాలితో తన్ని క్రూరంగా పసిబిడ్డను హత్య చేశారని ఇంత జరిగినా ఈ సంఘటన పట్ల ఈ జిల్లా వాసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించకపోవడం విడ్డురంగా ఉందని చాలా సిగ్గుగా ఉందని ఆయన అన్నారు ఈ ఘటన సమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా మానవత్వాన్ని మంటగలిపే విధంగా ఉందన్నారు సంఘటన జరిగిన నాలుగు రోజులు అవుతున్న బాధితులను ఇంకా అరెస్టు చేయకపోవడం పోలీసుల యొక్క నిర్లక్ష్యం కనిపిస్తుందని దీనికి అధికార పార్టీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ వంత పాడుతున్నారని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఆటవిక పాలన కొనసాగుతుందని ప్రజాపాలన కాదని ఆయన విమర్శించారు బాధితులకు న్యాయంచేసే క్రమంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. జరిగిన సంఘటన పట్ల స్పందించాల్సిన అధికారులు జిల్లా ఎస్పీ కలెక్టర్ బాధితులకు బాసటగా ఉండాల్సిన సమయంలో కనీసం స్పందించకపోవడం వారి యొక్క నిర్లక్ష్యానికి నిదర్శనం అని ఆయన అన్నారు. 8 మందిపై ఫిర్యాదు చేస్తే నలుగురిని మాత్రమే అరెస్టు చేశారని మిగతా వాళ్లను కాపాడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆయన అన్నారు. హత్య జరిగిందని పసిబిడ్డను చంపారని క్లియర్ గా సభ్య సమాజం గుర్తించినప్పటికీ పోలీసులు గుర్తించినట్లుగా లేదన్నారు. తక్షణమే హత్యా నేరం కింద 103 సెక్షన్ పెట్టాలని డిమాండ్ చేశారు. ఒకవైపు గ్రామీణ ప్రాంతాలలో కుల వివక్షత అంటరానితనం విచ్చలవిడిగా పెరిగిపోతున్న పట్టించుకోవాల్సిన అధికారులు ప్రభుత్వం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా జరిగిన సంఘటన పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించాలని బాధితులకు భరోసా కల్పించాలని సంఘటన పట్ల మౌనం వహించిన ఎమ్మెల్సీ ఎమ్మెల్యే నోరు తెరవాలని నిధులను వెంటనే అరెస్టు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అప్పటికి దిగి రాకపోతే డిజిపి ఆఫీస్ ముందు మహాధర్నా నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాగర్ జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు పర్వతాలు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందికొండ గీత ఆంజనేయులు దేశ్య నాయక్ జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్య నరసింహా శివ వర్మ అశోక్ తారా సింగ్ జిల్లా నాయకులు అంతటి కాశన్న మధు నరసింహా శివ శ్రీకాంత్ రాఘవేందర్ కురుమయ్య శివశంకర్ రవి తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి అంబేడ్కర్ విగ్రహం ముందు బిజెపి నిరసన

దాడులకు ప్రతిదాడులు తప్పవు

జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్



నారాయణపేట ఫిబ్రవరి 23:( లోకల్ గైడ్ ) :కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట్రమణరెడ్డి పై కాంగ్రెస్ నాయకుల దాడిని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అక్రమ అరెస్ట్ నిరసిస్తూ సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మూతికి నల్ల బట్ట కట్టుకుని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. నిరసన కార్యక్ర మంలో నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్య యాదవ్ , వైస్ చైర్ పర్సన్ మంజుల జి ఆర్ రెడ్డి, కౌన్సిలర్లు పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ మాట్లాడుతూ ఇద్దరు సీఎంల ను ఓడించిన బిజెపి కామారెడ్డి ఎమ్మెల్యే గా గెలిచిన కాటిపల్లి వెంకటరమణరెడ్డి కాంగ్రెస్ అవినీతిని బయట పెడతానని సవాల్ చేస్తే కాంగ్రెస్ నాయకులు ముందుకు రాకుండా బిజెపి ఎమ్మెల్యే ఇంటి పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఒక ఎమ్మెల్యే కూడ భద్రత లేదని ఇక సామాన్యుని పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. దీనిని తెలం గాణ సమాజం హర్షించదని అన్నారు.వెకటరమణరెడ్డి కి సంఘీభావంగా తెలిపేందుకు కామారెడ్డికి వెళుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ను ,ఎంపీలు,ఎమ్మెల్యేలను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గు చేయని అన్నారు.రాష్ట్రంలో గతంలో బి ఆర్ ఎస్ ,నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే దారిన వెళుతున్నాయని విమర్శించారు. పద్దతి మార్చుకోకపోతే బిజెపి ఉగ్రరూపం చవి చూడక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ల అపిరెడ్డిపల్లి రాము,రాఘవేంద్ర,ప్రభాకర్ ,లక్ష్మప్ప,సౌజన్య,మాణిక్యమ్మ,బిజెపి నాయకులు వెంకట్రాములు,మిర్చి వెంకటయ్య,బాలరెడ్డి,జి.రాఘవేంద్ర రెడ్డి,శ్రీనివాస్ ,నక్క సత్యనారాయణ,వడ్డేదత్తు,మండల బిజెపి అధ్యక్షుడు సాయిబన్న , కురువ శ్రీను,చలపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన సీఎం కప్ " రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

పురుషుల జట్టు విజేత వనపర్తి, మహిళల జట్టు విజేత గద్వాల

బహుమతులు ప్రధానం చేసిన మంత్రి వాకిటి శ్రీహరి




నారాయణపేట ఫిబ్రవరి 23( లోకల్ గైడ్ ) : సీఎం కప్ రెండవ ఎడిషన్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు మక్తల్ పట్టణంలో సోమ వారం ప్రశాంతంగా ఘనంగా ముగిసాయి.గత శుక్రవారం ప్రారంభమైన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలో 33 జిల్లాల నుండి 66 టీంలు సుమారు 1200 మంది క్రీడాకారు లు, కోచ్ లు,వారి సహాయకులు పాల్గొన్నారు.నేటి ముగింపు కార్యక్రమంలో మంత్రి డా.వాకిటి శ్రీహరి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నిర్వహణ బాధ్యతలను సమ ర్థవంతంగా నిర్వహించిన జిల్లా క్రీడశాఖ అధికారి శెట్టి వెంకటేష్ ను,పిడి విష్ణు,పి ఈ టి రాఘవేందర్ లను అభి నందించారు ,మక్తల్ పట్ట ణంలో త్వరలో 25 కోట్లతో స్టేడియం పనులు ప్రారంభ మవుతాయని అది పూర్తి అయితే ఇక్కడ జాతీయ స్థాయి పోటీలు నిర్వహి స్తామని తెలిపారు.నేడు ఉదయం పురుషుల,మహిళల జట్ల ఫైనల్ మ్యాచ్ లు హోరా హోరీగా జరిగాయి.మహిళల విభాగంలో గద్వాల జట్టు వర్సెస్ రంగారెడ్డి జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో 36-31 పాయింట్ల తేడాతో గద్వాల విజేతగా నిలిచిం ది,మూడవ స్తానం కోసం కరీంనగర్ హైదరాబాద్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో 37-18 పోయింట్ల తేడాతో కరీంనగర్ మూడవ స్థానం కైవసం చేసుకుంది.పురుషుల విభాగంలో వనపర్తి జట్టు రంగారెడ్డి జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో 39-16 పాయింట్ల తేడాతో వనపర్తి జట్టు విజయం సాధించి మొదటిస్థానం లో నిలిచింది. మూడవ స్థానం కోసం జరిగిన పోటీలో గద్వాల జట్టు వర్సెస్ మేడ్చల్ జట్ల మధ్య జరిగిన పోరులో 39-32 పోయింట్ల తేడాతో గద్వాల జట్టు మూడవ స్థానం కైవసం చేసుకుంది. విజేతలకు బహుమతులతో పాటు మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు ఒక లక్ష,రెండవ స్థానంలో నిలిచిన జట్టుకు 75 వేలు,మూడవ స్థానంలో నిలిచిన జట్టుకు 50వేల రూపాయలు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడ అధికారి శెట్టి వెంకటేష్,జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద రాజులు, మక్తల్ మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస, వైస్ ఛైర్మన్ శైవి రెడ్డి,బీజేపీ రాష్ట్ర నాయకులు కొండయ్య, చంద్రకాంత్ గౌడ్,నీల గౌడ్,రహీం పటేల్,కట్ట సురేష్,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి జిల్లాలోని పిడి,పిఈటి లు నాయకులు, కార్యకర్తలు వివిధ పాఠశాలల విద్యార్థులు పెద్దమొత్తంలో పాల్గొన్నారు.

## పప్పేత్రి లో ప్రథమ స్థానం జిల్లాకు గర్వకారణం

కలెక్టర్ పట్నాయక్



నారాయణపేట ఫిబ్రవరి 23:( లోకల్ గైడ్ ) :రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పప్పెట్రీ పోటీలలో నారాయణపేట జిల్లా ఉపాధ్యాయులు ప్రథమ స్థానం సాధించడం జిల్లాకు గొప్ప గౌరవకారణమని జిల్లా కలెక్టర్ గారు తెలిపారు. ఈ ఘన విజయం సాధించిన ఉపాధ్యాయులు శ్వేతా కమ్సాన్‌పల్లి, అంబిక, కుర్వవాడ, ధన్వాడ ను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సోమవా రం తన చాంబర్‌కు పిలిపించి అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయు లు చూపిన సృజనాత్మకత, అంకితభావం, వినూత్న బోధనా పద్ధతులు జిల్లాకు రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకు వచ్చాయని ప్రశంసించారు. పప్పెట్రీ వంటి సృజనాత్మక విద్యా విధానాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, వ్యక్తీకరణ నైపుణ్యం, నాయకత్వ లక్ష ణాలు పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన తెలిపారు. ఇలాంటి విజయాలు ఇతర ఉపాధ్యా యులకు స్ఫూర్తిగా నిలిచి జిల్లాలో విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.జిల్లాలో అమలవుతున్న యంగ్ ఓరేట ర్స్ క్లబ్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆంగ్ల భాషా సామర్థ్యాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ధైర్యాన్ని పెంపొందిస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల సమగ్ర వికాసానికి బలమైన పునాదిగా నిలుస్తాయని, ఇదే ఉత్సాహంతో ముందుకు సాగితే నారాయణపేట జిల్లా విద్యారంగంలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.అలాగే ఈ విజయానికి మార్గనిర్దేశం చేసిన జిల్లా విద్యాశాఖాధికారిని కలెక్టర్ అభినందిస్తూ, ఉపాధ్యా యులను ప్రోత్సహించే నాయకత్వం జిల్లాలో సృజనా త్మక విద్యా వాతావరణాన్ని ఏర్పరుస్తోందని కొనియా డారు.ఈ జిల్లాకు కీర్తి తీసుకువచ్చిన విజేత ఉపాధ్యాయులు వారిని మార్గనిర్దేశం చేసిన విద్యాశాఖాధికారిక జిల్లా పరిపాలన తరపున హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## గోల్డ్ మెడల్ సాధించిన అదన పు ఎస్పీనీ అభినందించిన జిల్లా ఎస్పీ




నారాయణపేట ఫిబ్రవరి 23:( లోకల్ గైడ్ ) : తెలంగాణ రాష్ట్ర స్థాయి4 వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో నారాయణపేట జిల్లా అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హక్ జోగులాంబ జోన్-7 నుండి లాన్ టెన్నిస్ లో విశిష్ట ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకాన్ని సాధించారు.50 ఏళ్ల పైబడిన సీనియర్ అధికారుల లాన్ టెన్నిస్ విభాగంలో పాల్గొన్న అదనపు ఎస్పీ అద్భుతమైన ఆటతీరు ప్రదర్శిస్తూ ప్రత్యర్థులను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఎస్పీ ప్రధాన కార్యాలయంలో అదనపు ఎస్పీకి గోల్డ్ మెడల్ అందజేసి హృదయపూర్వక అభినం దనలు తెలిపారు.జోగులాంబ జోన్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ నారాయణపేట జిల్లాకు స్వర్ణ పతకాన్ని తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు.క్రీడా రంగంలో పోలీస్ అధికారులు రాణించడం జిల్లా పోలీస్ విభాగానికి గర్వకారణమని, విధుల్లోనే కాకుండా క్రీడల్లో కూడా ప్రతిభ చాటడం ఇతరులకు స్ఫూర్తిదాయక మని ఎస్పీ తెలిపారు.జిల్లా పోలీస్ శాఖ తరపున అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హక్ కి జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది శుభా కాంక్షలు తెలియజేస్తూ, భవి ష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఏఐ సాంకేతికత క్లాడ్ వినియోగం ద్వారా మెరుగైన పని తీరు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం,: లోకల్ గైడ్:పరిపాలనలో ఏఐ సాంకేతికత క్లాడ్ వినియోగంపై జిల్లా అధికారులకు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్ఏఐ సాంకేతికత క్లాడ్ వినియోగం ద్వారా పాలనలో మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో పరిపాలనలో ఏఐ సాంకేతికత క్లాడ్ ను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్, ఎక్సెల్ లో ఏ విధంగా ఉపయోగించవచ్చు అనే అంశంపై జిల్లా అధికారులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏఐ సాంకేతికత క్లాడ్ వినియోగం వల్ల మన పని మరింత మెరుగ్గా, వేగంగా పూర్తి చేసే అవకాశం ఏర్పడిందని, దీనిని ప్రతి ఒక్క అధికారి వినియోగించుకోవాలని అన్నారు. క్లాడ్ తో నివేదికలు వేగంగా తయారు చేసుకునే అవకాశం ఉందని అన్నారు.క్లాడ్ అనే ఏఐ ద్వారా ఎక్సెల్, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ మెరుగ్గా తయారు చేసుకోవచ్చని తెలిపారు. మనకు ఎటువంటి ప్రెజెంటేషన్ కావాలో చెబితే క్లాడ్ వేగంగా తయారు చేస్తుందని, ఎక్సెల్ లో అవసరమైన ఫార్ములా వినియోగిస్తూ మంచి విశ్లేషణ మన ముందు ఉంచుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు సంబంధించి గత 5 సంవత్సరాల వివరాలు అప్ లోడ్ చేస్తే అధికంగా పెండింగ్ ఉన్న రైస్ మిల్లర్ల జాబితా క్షణాల్లో అందిస్తూ మనం ఎక్కడ ఫోకస్ పెట్టాలో త్వరగా చెబుతుందని అన్నారు. 2 నుంచి 3 గంటల పాటు సమయం తీసుకునే పనులు క్లాడ్ వినియోగం ద్వారా నిమిషాల వ్యవధిలో పూర్తి అవుతుందని అన్నారు. ప్రతి శాఖకు సంబంధించి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల పురోగతి, సిబ్బంది పని తీరు పర్యవేక్షణలో కూడా క్లాడ్ ను వినియోగించాలని అన్నారు. క్లాడ్ చేసే పని మనం ఎల్లప్పుడూ సూపర్ వైజ్ చేసుకుంటూ వేగంగా పనులు పూర్తి చేయవచ్చని అన్నారు.ఏఐ టూల్స్ వాడుతూ మన కార్యాలయ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. ఏఐ టూల్స్ ఉపయోగం ద్వారా తక్కువ సమయంలో మరింత మెరుగ్గా పని చేయవచ్చని, దీనిపై జిల్లా అధికారులు అవగాహన పెంచుకొని సిబ్బందికి నేర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఏఐ సాంకేతికత వినియోగం ద్వారా మన అవసరాలకు తగ్గట్టుగా యాప్ లను కూడా తయారు చేసుకోవచ్చని తెలిపారు. ఏఐ సాంకేతికత క్లాడ్ ను ప్రతి కార్యాలయంలో వినియోగించాలని, వచ్చే వారం ఏ విధంగా క్లాడ్ ను తమ శాఖలో వాడవచ్చు అనే అంశంపై కనీసం ఇద్దరు జిల్లా అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ అందించాలని అన్నారు.ప్రభుత్వం అమలు చేసే పథకాలను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం లబ్ధిదారులకు త్వరితగతిన చేర్చడంలో, శాఖాపరంగా పథకాల అమలు సమర్థవంతంగా జరిగేలా, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా ఏఐ సాంకేతికత క్లాడ్ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి.

స్వేరోస్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు మంద శ్యామ్



జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి23(లోకల్ గైడ్ న్యూస్):విద్యార్థినిలు ఆత్మవిశ్వాసంతో జీవితంలో ముందుకు సాగాలని, ఒత్తిళ్లను అధిగమించాలని స్వేరోస్ రాష్ట్ర నాయకులు మంద శ్యామ్ అన్నారు. సోమవారం రోజున దుగ్గొండి మండలం లోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినిలకు పరీక్ష ప్యాడ్ లు అందచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని అన్నారు. స్వేరోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు దూడల సిద్దు వరంగల్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ బందెల తేజస్విని, స్వేరోస్ వరంగల్ జిల్లా జాయింట్ సెక్రటరీ అంబాల అఖిల్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిళ్లు ఆందోళనకు గురి కావద్దని విద్యార్థినిలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి కస్తూర్బా గాంధీ స్పెషల్ ఆఫీసర్ మంజుల, సీ ఆర్ టి లు శ్రావణి స్పందన, సంధ్య, అనూష స్రవంతి,లావణ్య విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్ లు పంపిణీ



నారాయణపేట ఫిబ్రవరి 23( లోకల్ గైడ్ ) :పదో తరగతి పరీక్షలు రాసే కున్సీపీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 68 మంది విద్యార్థులకు సత్య సాయి సేవా సమితి ట్రస్ట్ మక్తల్ శాఖ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడుల పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా శాఖ కన్వీనర్ బి. భాస్కర్ మాట్లాడుతూ, విద్యార్థులు రాబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిం చాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పరీక్ష సమయంలో సమయ పాలన పాటించడం, ప్రశ్నప త్రాన్ని జాగ్రత్తగా పూర్తిగా చదవడం, సమా ధానాలను స్పష్టంగా, శ్రద్ధతో రాయడం వంటి కీలక సూచనలు అందించారు. మానసిక ఒత్తిడిని తగ్గించు కునే విధానాలు, ఆత్మవి శ్వాసంతో పరీక్షలను ఎదు ర్కొనే మార్గాలను వివరించా రు.ఈ కార్యక్ర మంలో రిటైర్డ్ పోస్టుమాస్టర్ శ్రీరాములు, పాఠశాల ఉపా ధ్యాయ బృంద సభ్యులు సంతోషి, నరేందర్, ఖాసీం అలీ, నర్సిములు, సత్యనారాయణ రెడ్డి, స్వాతి, గీత, సౌమ్య, నాగేష్, రాధిక, ఆరీఫ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## పేట కలెక్టరేట్ లో ప్రజావాణికి 29 ఫిర్యాదులు



నారాయణపేట ఫిబ్రవరి 23:( లోకల్ గైడ్ ) : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరిం చాలనీ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 29 ఫిర్యాదులు అందాయి. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవి స్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వ రమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పిఆర్టియు లక్ష్యం

### పిఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి



నారాయణపేట ఫిబ్రవరి 23( లోకల్ గైడ్ ) :ఉపాద్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పి ఆర్ టు యు పని చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వై.జనార్ధన్ రెడ్డి అన్నారు.సోమవారం పిఆర్టియుటిఎస్ ఉట్కూరు మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నపోర్ల లో ఉపాధ్యాయుల గుర్తింపు కార్డులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేసిన పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఏమి అవసరమో గుర్తించి వాటిని సమకూర్చడం కోసము సమస్యలను పరిష్కరించడం కోసము పనిచేస్తుందని అన్నారు ఇప్పటివరకు రాష్ట్రంలో ఉపాధ్యాయులకు సాధించబడ్డ సమస్యలన్నీ పిఆర్టియు ద్వారానే సాధ్యమైనాయని భవిష్యత్తులోనూ అపరిష్కృత సమస్యలను పరిష్కరించడం కోసం సంఘం పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాధికారి మాధవి గారు పెద్దజట్రం,ఉట్కూరు,చిన్నపొర్ల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు గౌరమ్మ, కుసుమ, సత్యనారాయణ లు మాట్లాడుతూ పి ఆర్ టి యు టి ఎస్ ద్వారానే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారము అవుతున్నా యని అన్నారు. అదేవిధంగా సంఘపక్షాన ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డులను అందజేయడం అభి నందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోవర్ధన్ ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి సీనియర్ ఉపాధ్యాయులు గుర్నాథ్,పద్మావతి ఉపాధ్యాయులు సత్యపాల్,విక్టర్ పాల్, రవికుమార్, ఆనంద్,రాజు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## గోపి చెరువు సమస్యలపై బీఆర్ఎస్ భారీ ర్యాలీ

–డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి కు ప్రజావాణిలో పిర్యాదు..రవి యాదవ్ బృందం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ వెస్ట్ జోన్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గోపి చెరువు, చాకలివాని చెరువు పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత లోపంతో దోమలు విపరీతంగా పెరిగి మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాపిస్తున్నాయని ఆరోపిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో గోపి చెరువు నుంచి జీహెచ్ఎంసీ కమిషనర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ వి.ప్రశాంతి నిరసనకారులతో చర్చించి వినతిపత్రాన్ని స్వీకరించారు. చెరువుల శుభ్రత, పరిసర ప్రాంతాలలో దోమల నివారణకు వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్య భద్రత విషయంలో నిర్లక్ష్యం సహించబోమని, సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని రవి యాదవ్ స్పష్టం చేశారు. ప్రజల కోసం–ప్రజల ఆరోగ్యం కోసం– బీఆర్ఎస్ పనులు అయ్యేంత వరకు నిరంతరం పోరాటం ఆగదు అని స్పష్టం చేసిన రవి యాదవ్. ఈ కార్యక్రమంలో కె.ఎన్.రాములు, వెంకటరెడ్డి, గడ్డం శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కౌన్సిలర్లను సన్మానించిన ఎస్ ఎస్ కే సమాజ్



నారాయణపేట ఫిబ్రవరి 23(లోకల్ గైడ్:నారాయణపేట మున్సిపాలిటీలో ఎన్నికైన ఎస్ ఎస్ కే సమాజ్ కు చెందిన ముగ్గురు కౌన్సిలర్లను సోమవారంశ్రీ సోమావంశ సహస్రార్జున క్షత్రియ సమాజ్ ధూల్ పేట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు .నూతన కౌన్సిలర్లు అంబికా శ్రీనివాస్,కే.ప్రభాకర్ ,రాజేష్ ఘూట్ లను శాలువాలతో ఘనంగా సన్మానం చేసి అభినందించారు. ప్రజలు మీపై పెట్టిన నమ్మకన్ని వమ్ము చేయకుండా మీ దృష్టి కి వచ్చిన పనులను పూర్తి చేయని అభివృద్ధి చేయాలని సమాజ పెద్దలు కోరారు.ఈ కార్యక్రమంలో సమాజ్ పెద్దలు నారాయణరావు నగరి,నాగేందర్ మిస్కిన్,సుక్దేవ్,అంబాజీ,రమేష్,రేణుక,నారాయణ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా

## కుమ్మెర ఘటనలో నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

బాధితులకు ప్రభుత్వ పరంగా యాభై లక్షల ఆర్థిక సాయం అందించాలి

బీసీ కమిషన్ చైర్మన్ సభ్యులను కలిసి విజ్ఞప్తి చేసిన.

బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్



మిర్యాలగూడ ఫిబ్రవరి 23( లోకల్ గైడ్ తెలంగాణ )అగ్రకుల దురహంకారంతో బీసీ కుటుంబానికి చెందిన వారిపై అమానుషంగా దాడి చేసి పసికందు మరణానికి కారణమైన వాళ్లపై హత్యకేసుతో పాటు నిందితులను అందరినీ వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఆధ్వర్యంలో బీసీ కమిషన్ కార్యాలయంలో బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ బీసీ కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్ రాపోలు జయప్రకాష్ ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ ఐదు రోజుల క్రితం టికెట్ లేకుండా కుమ్మెర గ్రామంలోని మల్లన్న గుడిలోకి ప్రవేశించిన కారణంగా చాకలి కులస్తులైన గణేష్ చంద్రకళ మౌనికలపై ఆ గ్రామ సర్పంచ్ తుకారం రెడ్డి,సతీష్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మధుసూదన్ రెడ్డిలు ఇంకా కొంతమంది రాయలేని భాషలో దురాహంకారంతో అతి కిరాతకంగా భయంకరంగా వారిపై దాడి చేసి మరియు రెండు నెలల పసి పాప ప్రాణాలు తీసుకున్న హంతకులను కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా యాభై లక్షల ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్ బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మ బిసి యువజన సంఘం కార్యాలయం అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రశిక్షణ అభియాన్ 2026

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శిక్షణ



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి23(లోకల్ గైడ్ న్యూస్): ప్రశిక్షణ అభియాన్ 2026 కార్యక్రమం జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి నాయకత్వంలో ఘనంగా నిర్వహించబడింది అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్ హాజరయ్యారు. మాజీ జిల్లా అధ్యక్షులు రావు పద్మా రెడ్డి, డా. విజయ్ చందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంద్ర మధు, ఇతర జిల్లా నాయకులు, డివిజన్ల నాయకులు మండల అధ్యక్షులు, కన్వీనర్లు, సహ–కన్వీనర్లు పాల్గొన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ:భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ అని, కచ్చితమైన సిద్ధాంతాలు, నియమాలు, నిబంధన లతో నడిచే ఏకైక పార్టీ అని అన్నారు. జనసంఘ్ నుండి ఇప్పటివరకు పార్టీ యొక్క ప్రాథమిక సిద్ధాంతం ఎప్పటికీ మారలేదని స్పష్టం చేశారు.ఈ శిక్షణ శిబిరాల ద్వారా కొత్త కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలు, పని విధానం, వ్యవస్థ గురించి సంపూర్ణ అవగాహన పొందుతారని తెలిపారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, కూడా ఇలాంటి శిక్షణ శిబిరాల్లో పాల్గొన్నారని గుర్తు చేశారు.భారతీయ జనతా పార్టీ వ్యక్తి లేదా కుటుంబం చుట్టూ తిరిగే పార్టీ కాదని స్పష్టమైన సిద్ధాంతాలతో నడిచే పార్టీ అని పేర్కొన్నారు. 2028లో జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడమే లక్ష్యమని ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమాలు ఆ లక్ష్య సాధనలో కీలకమైన అడుగని అన్నారు.జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ:పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ అంత్యోదయ ఏకాత్మ మానవవాదం సిద్ధాంతాలే పార్టీ బలానికి పునాది అని తెలిపారు. ఈ సిద్ధాంతాల వల్లే పార్టీ కేంద్రంలో 20కి పైగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేసిందని అన్నారు.బూత్ కమిటీలను మరింత బలోపేతం చేయాలని, సమాజంలోని అన్ని వర్గాలు యువత, మహిళలు, అన్ని కమ్యూనిటీలను కలుపుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.మండల స్థాయి శిక్షణ శిబిరాలు మార్చి 7 నుండి ఏప్రిల్ 14 వరకు ఐదు వారాల పాటు నిర్వహించబడతాయని తెలిపారు.

# కుడా వసూళ్లకు బ్రేక్..

# భద్రకాళి వాకర్లకు ఉచిత ప్రవేశం



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి23(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆరోగ్య పరిరక్షణ కోసం భద్రకాళి ట్యాంక్ బండ్‌పై ఉదయం పూట నడక (వాకింగ్) సాగించే నగరవాసులకు కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) సిబ్బంది కలిగిస్తున్న ఇబ్బందులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చెక్ పెట్టారు. ఎంట్రీ ఫీజుల పేరుతో కుడా సిబ్బంది చేస్తున్న వసూళ్లపై ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉదయం 7 గంటల వరకు వాకర్ల నుంచి ఎలాంటి రుసుము వసూలు చేయవద్దని సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించి వాకర్లకు బాసటగా నిలిచారు. సోమవారం ఉదయం భద్రకాళి వాకర్ల బృందం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యను విన్నవించగా ఆయన తక్షణమే స్పందించారు.నాడు ఏజెన్సీ.. నేడు 'కుడా' సిబ్బంది.గడచిన 20సంవత్సరాలుగా భద్రకాళి బండ్ పరిసరాలు వరంగల్ నగరవాసుల దినచర్యలో భాగమయ్యాయి. రోజూ ఉదయం వందలాది మంది ఇక్కడ నడక, వ్యాయామాలు చేస్తుంటారు. అయితే, ఆరు నెలల క్రితం బండ్ నిర్వహణ చూస్తున్న ప్రైవేట్ ఏజెన్సీ వారు వాకర్ల నుంచి కూడా డబ్బులు వసూలు చేయాలని చూడటంతో వివాదం తలెత్తింది. ఆ సమయంలో వాకర్లు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టగా.. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జోక్యం చేసుకుని, ఉదయం 7 గంటల వరకు వాకర్లకు ఉచిత ప్రవేశం కల్పించారు.తాజాగా సదరు ప్రైవేట్ ఏజెన్సీ కాంట్రాక్ట్ గడువు ముగియడంతో, భద్రకాళి బండ్ నిర్వహణను 'కుడా' తమ ఆధీనంలోకి తీసుకుంది. అయితే, గత వారం రోజులుగా కుడా సిబ్బంది మళ్లీ పాత పాటే పాడుతున్నారు.తెల్లవారుజామున వాకింగ్‌కు వచ్చే వారిని సైతం డబ్బులు అడగడం మొదలుపెట్టారు. దీంతో తీవ్ర అసహనానికి గురైన భద్రకాళి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఏకమై సోమవారం నేరుగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వద్దకు వెళ్లి తమ గోడును వెళ్లబోసుకున్నారు.ఎక్కడ లేని నిబంధనలు ఇక్కడేల?ఈ సందర్భంగా వాకర్లు పలు కీలక అంశాలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. "పచ్చని వాతావరణంలో ఆహ్లాదం, ఆరోగ్య పరిరక్షణ కోసమే పార్కులను ఏర్పాటు చేస్తారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లాంటి మహానగరాల్లోని అతిపెద్ద పార్కులలో సైతం ఉదయం పూట నడక కోసం వచ్చే వాకర్స్ నుంచి ఎక్కడా డబ్బులు వసూలు చేయడం లేదు. ఇక్కడ కూడా ఉదయం 7 గంటల వరకు వచ్చేది కేవలం వాకర్లు మాత్రమే. ఆ సమయంలో పర్యాటకులు రారు అని, కాబట్టి ఉదయం 7 గంటల తర్వాత వచ్చే విజిటర్స్ కు మాత్రమే ఫీజులు అమలు చేయాలి తప్ప, ఆరోగ్యం కోసం వచ్చే వాకర్లను ఇబ్బంది పెట్టకూడదు" అని వారు ఎమ్మెల్యేకు వివరించారు.అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలువాకర్ల వాదనలతో ఏకీభవించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. నేరుగా భద్రకాళి బండ్‌కు సంబంధించిన 'కుడా' అధికారికి ఆఫీసర్ కీ ఫోన్ చేసి మాట్లాడారు. వాకర్ల నుంచి ఎలాంటి అమౌంట్ అడగకూడదని, వెంటనే ఆ వసూళ్లను రద్దు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అధికార యంత్రాంగం ఆగడాలకు చెక్ పెట్టి, తమ దినచర్యకు ఆటంకం లేకుండా చేసిన ఎమ్మెల్యే నాయినికి వాకర్ల బృందం ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేసింది.ఈ కార్యక్రమంలో వాకర్స్ సభ్యులు భద్రకాళి వాకర్స్ మార్త రాజేందర్, బుర్రి తిరుపతి, సురేష్ రావు, దశరథం, పులుమాటి రవికుమార్, న్యాయవాది జి.వి.రావు,మండ వేణు, శ్రీధర్ చిన్నాల, సామల సురేష్, సునీల్ రెడ్డి, పర్శబోయిన విజయ్ కుమార్, సదానందం, నెమురుగొమ్ముల,అమర్‌నాథ్, మార్త రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ



తొర్రూర్ (లోకల్ గైడ్ )కాకిరాల అనసూర్యమ్మ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో,మాజీ పీఏసీఎస్ ఛైర్పర్సన్ కాకిరాల హరిప్రసాద్ పుట్టిన రోజు సందర్భంగా,మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో తొర్రూరు మండలం పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 300 మంది విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ కార్యక్రమం సోమవారం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా విద్యార్థులకు అవసరమైన పెన్నులు, ప్యాడ్లు తదితర పరీక్షా సామగ్రిని అందజేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడే ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి తోడ్పడుతున్న సంస్థ సభ్యులను,కాకిరాల హరిప్రసాద్ మరియు ఎంఈఓ బుచ్చయ్యలు ప్రశంసించారు. భవిష్యత్తులో ఏ అవసరం ఉన్నా అందుబాటులో ఉంటానని కాకిరాల హరిప్రసాద్ తెలిపారు.

## సంచార చేపల విక్రయ వాహనం ను ప్రారంభించిన ఎమ్మెల్యే



పాలకుర్తి (లోకల్ గైడ్ )పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దుబ్బా తండా గ్రామానికి చెందిన భూక్య వెన్నలాకు చెందిన సంచార చేపల విక్రయ వాహనాన్ని ఘనంగా ప్రారంభించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాలు గ్రామీణ మహిళలకు ఆర్థికంగా బలాన్ని అందిస్తున్నాయని అన్నారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబాలను అభివృద్ధి పథంలో నడిపించగలరని వారు పేర్కొన్నారు.టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.గ్రామీణ ప్రాంతాల్లోని యువత మరియు మహిళలకు ఇలాంటి ఉపాధి అవకాశాలు అందించడం ఎంతో ఆనందదాయకమని, ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు. భూక్య వెన్నలాకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆమె వ్యాపారం అభివృద్ధి చెందాలని నాయకులు ఆకాంక్షించారు.

## రజక కుటుంబంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

రజక సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య డిమాండ్



తొర్రూర్ (లోకల్ గైడ్ )నాగర్ కర్నూల్ మండలం కుమ్మెర మల్లన్న జాతరలో రజక కుటుంబంపై అమానుషంగా దాడి చేసి, రెండు నెలల పసికందు మృతికి కారణమైన అగ్రకుల అహంకారులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని రజక సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ మల్లన్న దర్శనం కోసం వెళ్లిన చాకలి చంద్రకళ కుటుంబాన్ని అడ్డుకోవడం సభ్య సమాజం తలదించుకోవాల్సిన విషయమని మండిపడ్డారు. కులం పేరుతో దూషిస్తూ, ఆలయంలోకి ప్రవేశం లేకుండా అడ్డుకోవడమే కాకుండా, ఎదురు తిరిగినందుకు కుటుంబ సభ్యులపై విచక్షణారహితంగా దాడి చేయడం దుర్మార్గమని అన్నారు. ఈ దాడిలోనే రెండు నెలల పసికందు మరణించడం అత్యంత విషాదకరమని, దీనికి బాధ్యులైన వారిపై హత్య కేసు నమోదు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## ఎస్‌జిపిఏటి తెలంగాణ

## రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ నిర్వహించిన నిరాహార దీక్షకు బీజేపీ సంఘీభావం




హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి23(లోకల్ గైడ్ న్యూస్):ఎస్‌జిపిఏటి (తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో నిర్వహించిన నిరాహార దీక్షలో పాల్గొన్న,హనుమకొండ జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు రావు పద్మా రెడ్డి, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి పాల్గొన్నారు.జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ,విరమణ పొందిన పెన్షనర్లకు వెంటనే పెన్షన్ ఫండ్, పెండింగ్ డి.ఏ బకాయిలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగస్తులు కీలక పాత్ర పోషించారని, అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఫామ్ హౌస్ పాలన చేస్తూ వారి సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి, ఖజానా ఖాళీగా ఉందని చెబుతూ బాధ్యత తప్పించుకోవడం సరికాదని అన్నారు.బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ప్రజలను మోసం చేశాయని ఆరోపించారు.ఉత్తరప్రదేశ్ గుజరాత్ రాష్ట్రాలలో పెన్షన్ నిధులు, డి.ఏలు సమయానికి విడుదల అవుతున్నాయని తెలిపారు.ఈ సమస్యను రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చంద్ర రావు దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసేలా ఒత్తిడి తీసుకువస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంద్ర మధు, జిల్లా కార్యదర్శి సొంటిరెడ్డి అరణ్య రెడ్డి, కందగట్ల సత్యనారాయణ, రుత్విక్ రెడ్డి, ఎన్. శివ కృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అభ్యసన స్నేహపూర్వక వాతావరణంలో జరగాలి.




మిర్యాలగూడ ఫిబ్రవరి 23 (లోకల్ గైడ్ తెలంగాణ ) మిర్యాలగూడ మండలంలోని యాదగిరిపల్లి అలగడప ఊట్లపల్లి పాఠశాల లలో ఉన్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల కాంప్లెక్స్ స్థాయి కాంప్లెక్స్ మీటింగ్స్ ను జడ్పీహెచ్ఎస్ యాదగిరిపల్లి పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లావూరి బాలు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ యొక్క మీటింగ్ ఉద్దేశం ఫౌండేషన్ లెర్నింగ్ స్టడీ గురించి ఎఫ్ ఎల్ ఎస్ గురించి పూర్తి స్థాయి లో కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్స్ చేత శిక్షణ నిర్వహించటం జరిగినది.ఈ యొక్క శిక్షణ ఉద్దేశించి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాలు మాట్లాడుతూ విద్యార్థులకు అభ్యసన అనేది ఒక స్నేహపూర్వక వాతావరణం జరగాలని అదేవిధంగా రేపు జరగబోయే ఎఫ్ ఎల్ ఎస్ టెస్ట్ ను విద్యార్థులు మంచి ప్రగతి సాధించే విధంగా విద్యార్థులను సన్నద్ధులుగా తయారు చేయాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలగడప కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకట రెడ్డి పాల్గొన్నారు అదేవిధంగా రిసోర్స్ పర్సన్స్ మక్బూల్ అహ్మద్ మచ్చ రఘు పాల్గొని మంచి శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ యొక్క శిక్షణ కార్యక్రమంలో మూడు కాంప్లెక్స్ లోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## బీసీలు ఏకమై రాజ్యాధికారం సాధించాలి..రాంచందర్ యాదవ్

విజయవాడలో బీసీల సింహగర్జన సభ విజయవంతం

–పలు రాష్ట్రాల నుంచి భారీగా తరలివచ్చిన బీసీ నాయకులు, కార్యకర్తలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): విజయవాడలో నిర్వహించిన బీసీల "సింహగర్జన" మహాసభ అత్యంత విజయవంతమైందని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ యాదవ్ తెలిపారు. బోడె రాంచంద్రయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి బీసీ సంఘాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాంచందర్ యాదవ్ మాట్లాడుతూ..దేశంలో బీసీలు సంఖ్యాపరంగా మెజారిటీగా ఉన్నప్పటికీ, రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం పొందలేకపోతున్నారని పేర్కొన్నారు. బీసీలకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని, అది సాధించాలంటే కుల, వర్గ భేదాలు పక్కనబెట్టి అందరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సభలో పలువురు బీసీ నాయకులు మాట్లాడుతూ.. విద్య, ఉపాధి, రాజకీయ రంగాలలో బీసీలకు సముచిత హక్కులు కల్పించే దిశగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. రాష్ట్రాల వారీగా బీసీ సంఘాలను సమన్వయం చేస్తూ జాతీయ స్థాయిలో బలమైన వేదికను నిర్మించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ మహాసభ ద్వారా బీసీల ఐక్యత, రాజకీయ చైతన్యం స్పష్టంగా ప్రతిఫలించిందని నిర్వాహకులు తెలిపారు. రాబోయే రోజులలో బీసీల హక్కుల సాధన కోసం రాష్ట్ర, జాతీయ స్థాయిలో కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో పెరుగుతున్న డిమాండ్కు అనుగుణంగా

## నిరంతర విద్యుత్ సరఫరా సూపరింటెండింగ్ ఇంజనీర్ వెల్లడి

ఖమ్మం :లోకల్ గైడ్ :ఎన్పీడీసియల్ పరిధిలో విద్యుత్ డిమాండ్ గత ఏడాది మార్చి నెలలో 5,816 మెగావాట్లు ఉండగా, ఈ సంవత్సరం ఫిబ్రవరి 21 నాటికి 5,904 మెగావాట్లకు చేరిందని ఖమ్మం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసా చారి తెలిపారు. రాబోయే వేసవిలో పీక్ డిమాండ్ ఎంత పెరిగినా దానికి అనుగుణంగా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించేందుకు అన్ని ముందస్తు చర్యలు చేపట్టామని వెల్లడించారు.వేసవి అవసరాలను దృష్టిలో ఉంచుకుని పట్టణ ప్రాంతాల్లో లోడ్ పెరుగుదల అంచనాల మేరకు ఓవర్లోడ్ అవుతున్న పంపిణీ ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యాన్ని రెండు రెట్లు పెంచినట్లు తెలిపారు. అదనంగా పలు 110 కొత్త పంపిణీ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైన చోట్ల పవర్ ట్రాన్స్ఫార్మర్లను కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు.మంచుకొండ లిస్ట్ కొత్త సబ్స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు, అవసరమైన ప్రాంతాల్లో కొత్త బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యుత్ సరఫరా నాణ్యత మెరుగుపరిచేందుకు 23 33/11 కేవీ ఇంటర్లింకింగ్ లైన్లను కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు.వేసవికాలంలో వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన , నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు అన్ని స్థాయిల్లో ముందస్తు చర్యలు పూర్తిచేసినట్లు తెలిపారు. ఎటువంటి అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో కంకణబద్ధంగా పనిచేస్తున్నారని సూపరింటెండింగ్ ఇంజనీర్ స్పష్టం చేశారు.

# ఇదేనా ప్రజా పాలన ప్రభుత్వం, ఆశాల అక్రమ అరెస్టుల కు ఖండన,

అరెస్టు చేసిన వారిని భేషరత్ గా విడుదల చేయాలి,

సీఐటీయూ జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావు,

ఖమ్మం జిల్లా ( లోకల్ గైడ్ ) :రాష్ట్రంలో అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో చర్చించి అధిక నిధులు కేటాయించి అమలు చేయాలని డిమాండ్ల పరిష్కారం కోసం ఫిబ్రవరి 24న జరిగే రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది ఆశాలు బయలుదేరి హైదరాబాద్ లోని కోఠీ కమిషనర్ కార్యాలయ ముట్టడికి వెళ్తుంటే ప్రభుత్వం తీవ్ర నిర్బంధకాండను ప్రయోగించి ముందస్తుగానే ఆశాలను అరెస్టు చేయడశీ ఇదేనా ప్రజా పాలన ప్రభుత్వ మని సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావు ప్రశ్నించారు.ఈ సందర్భంగా ప్రభాకరరావు మాట్లాడుతూ ఎక్కడికి అక్కడ ఇంటి వద్ద,ఆటోలు,బస్సులు ఆపి బూతద్దం లో పెట్టి తనిఖీ చేసి ఆశ కార్యకర్తలను దొంగలను పట్టుకున్నట్టు పట్టుకొని మహిళలు అనేది కూడా చూడకుండా అరెస్టులు చేయడం పోలీస్ స్టేషన్ లలో ఖైదీలను నిర్బంధించినట్లు నిర్బంధించటం ఇది ఎంతవరకు సమంజసం అని ఆవేదన వెళ్ళబుచ్చారు.పోలీస్ నిర్బంధాలను చేధించి వేల మంది ఆశాలు హైద్రాబాద్ కోఠీ డైరెక్టర్ ఆఫీస్ ప్రధాన గేట్ వద్ద బైఠాయించార ని వందలాది మంది పోలీసులు అడ్డుకొని అక్రమ అరెస్టులు చేశారన్నారు.మహిళలని కూడా చూడకుండా మగ పోలీసులు ఆశాలను కొట్టి,గాయపరచి బలవంతంగా వ్యానుల లో కుక్కారని ఆగ్రహాన్ని వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా అనేక మంది ఆశా వర్కర్ లు స్పృహ కోల్పోయి పడిపోయారని అయినా పోలీసులు కనికరించలేదని విమర్శించారు.అనేకమంది కాళ్ళు,చేతులకు గాయాలయ్యాయని ఆందోళన చెందారు. తమ హక్కుల కోసం పోరాటం చేసే స్వేచ్ఛ కాంగ్రెస్ ప్రభుత్వం లో లేదా అని ప్రశ్నించారు. అమానుషంగా,కర్కశంగా ప్రవర్తించి సుదూర ప్రాంతాల నుంచి హైద్రాబాద్ వెళ్లిన వారిని రాత్రి వరకు పోలీస్ స్టేషన్ నుంచి బయటికి పంపకుండా నిర్బంధిస్తున్నారు.మహిళలు రాత్రిపూట వారి గమ్యానికి ఎట్లా చేరుకోవాలో ఈ ప్రభుత్వం చెప్పాలని మండిపడ్డారు.అరెస్టైన వారిని బేషరతుగా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆశాల పోరాటంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధకాండకు,అక్రమ అరెస్టులకు నిరసనగా ఎర్రుపాలెం మండల కేంద్రశీలో మంగళవారం నిరసన కార్యక్రమశీ ఉంటుందని అన్ని ఉద్యోగ సంఘాలు పాల్గొని ఆశా కార్యకర్తలకు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు...

## ప్రజావాణికి 87 ఫిర్యాదులు

## - ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి :

# జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



మహబూబ్ నగర్ ఫిబ్రవరి 23 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ మీటింగ్ హాల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 87 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా పరిషత్ సీఈవో వెంకట్ రెడ్డి, డి.ఆర్.డి.ఓ. నరసింహులు, ఆర్డీఓ నవీన్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సమావేశం లో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు -

# జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపిఎస్



మహబూ(లోకల్ గైడ్:జిల్లా ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించడం పోలీస్ శాఖ ముఖ్య బాధ్యత అని జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపిఎస్ తెలిపారు. సోమవారం నిర్వహించిన ఫిర్యాదుల దినోత్సవం సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులను ఎస్పీ గారు స్వయంగా కలుసుకుని వారి సమస్యలను క్షుణ్ణంగా విని స్పందించారు.ఈ సందర్భంగా మొత్తం 19 ఫిర్యాదులు స్వీకరించగా, ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యంగా పరిగణించి సంబంధిత అధికారులకు వెంటనే పంపించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. కొన్ని అంశాలపై ఎస్పీ గారు స్వయంగా సంబంధిత అధికారులతో నేరుగా ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుదారులకు తక్షణ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఎస్పీ గారు మాట్లాడుతూ, ప్రజలు పోలీస్ శాఖపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టడం అత్యంత ముఖ్యం అని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం లేదా నిర్లక్ష్యం సహించబడదని తెలిపారు. ప్రతి ఫిర్యాదు దారునికి గౌరవప్రదంగా స్పందిస్తూ, సమస్యల పరిష్కారంలో పారదర్శకత, వేగం మరియు బాధ్యతాయుత వైఖరి పాటించాలని అధికారులకు సూచించారు.ప్రజల సమస్యలకు సమయానికి స్పందించడం ద్వారా విశ్వాసం మరింత బలపడుతుందని, ఫిర్యాదుదారులకు ప్రాధాన్యత ఇవ్వడం తమ విధి మరియు బాధ్యత అని జిల్లా ఎస్పీ గారు పేర్కొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను

## సత్వరమే పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక



ఖమ్మం,:లోకల్ గైడ్ :ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.వేంసూరు మండలం మర్లపాడు గ్రామానికి చెందిన భీమిరెడ్డి పుల్లారెడ్డి భరణిపాడు నుంచి పర్వతాపురం ఆర్ అండ్ బీ రోడ్డు గుంతలతో అధ్వాన్నంగా ఉందని, భరణిపాడు కాలువ మీద ఉన్న వంతెన శిథిలావస్థలో ఉందని, వీటికి అవసరమైన మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ ఆర్ అండ్ బీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం ఖానాపురం హవేలికి చెందిన ఎన్. నటరాజ్ తాను దివ్యాంగుడినని తనకు సొంత ఇల్లు లేనందున ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.నేలకొండపల్లి మండలం అప్పల నర్సింహపురం గ్రామస్తులు తమ గ్రామంలో సెల్ఫోన్ సిగ్నల్ లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, గ్రామ ప్రజల ఇబ్బందుల దృష్ట్యా జియో టవర్ నిర్మించుటకు అనుమతించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డి విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.వైరా మున్సిపాలిటీ 14వ వార్డుకు చెందిన ఎస్సీ కాలనీ వాసులు నిరుపయోగంగా ఉన్న ఎన్.ఎస్.పి. కెనాల్ స్థలంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వైరా మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

## పాలన అంశాల పట్ల అధికారులు దృష్టి పెట్టాలి.....

# జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఫిబ్రవరి 27న జరిగే దిశ సమావేశానికి ప్రతి ఒక్క అధికారి హాజరు కావాలి

పరిపాలన అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం,:లోకల్ గైడ్ :పాలన అంశాల పట్ల అధికారులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం పరిపాలన అంశాలపై జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సత్తుపల్లిలో అటవీ వస్తువులు విక్రయం కోసం ప్రత్యేకంగా మార్ట్ నిర్మాణానికి గ్రామీణ అభివృద్ధి శాఖ తరపున 10 లక్షల రూపాయలు మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. నేలకొండపల్లి, ధంసలాపురం, వెంకటగిరి వద్ద ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై రిపోర్టు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ



భారతి, సాదా బైనామ దరఖాస్తుల పరిశీలన పురోగతిపై రెగ్యులర్ రిపోర్ట్ అందించాలని, ప్రతి పి.ఓ.బి. దరఖాస్తు ఎవరి దగ్గర ఎన్ని రోజులు పెండింగ్ ఉంటుందో మానిటర్ చేసేందుకు ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భూ సేకరణ సంబంధించి పెండింగ్ కోర్టు కేసులకు సకాలంలో కౌంటర్ ఫైల్ చేయాలని అన్నారు. వైరా, ఏదులాపురం మున్సిపాలిటీ లలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు స్థలం ఫైనల్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. యూఎల్బీ పరిధిలో పెండింగ్ పనులపై రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించాలని, పీఎం శ్రీ పాఠశాలలకు సంబంధించిన పనుల బిల్లులు త్వరగా తయారు చేసి క్లెయిమ్ చేయాలని అన్నారు.ఫిబ్రవరి 27 న జరిగే దిశ సమావేశానికి ప్రతి ఒక్క అధికారి సమాచారంతో అందుబాటులో ఉండాలని, స్త్రీ నిధి రుణాల రికవరీపై దృష్టి సారించాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తారానగర్లో విషాదం..గొల్లపల్లి ఆగం రెడ్డి కన్నుమూత



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తారానగర్ సిద్ధివినాయక ఉత్సవ కమిటీ వ్యవస్థాపక సభ్యులు, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి ఆగం రెడ్డి అనారోగ్యంతో సోమవారం 4.00 లకు స్వర్గస్తులైనారు. ఈ విషాద వార్తతో తారానగర్ ప్రాంతంలో తీవ్ర విషాద ఛాయలు నెలకొన్నాయి. గొల్లపల్లి ఆగం రెడ్డి సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ప్రజల మన్ననలు పొందారు. తారానగర్ సిద్ధివినాయక ఉత్సవ కమిటీ స్థాపనలో కీలక పాత్ర పోషించి, ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంలో ముందుండే వారు. భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులుగా పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. ఆయన బీజేపీ చందానగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు గొల్లపల్లి రాంరెడ్డి తండ్రి. ఆయన మరణం పార్టీ వర్గాలకు, సామాజిక వర్గాలకు తీరని లోటుగా మారింది. ప్రాంతీయ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తమ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నారు. గొల్లపల్లి ఆగం రెడ్డి అంతిమయాత్ర 2026, ఫిబ్రవరి 24 ఉదయం 10:00 గంటలకు తారానగర్లోని వారి నివాసం నుండి ప్రారంభం కానుంది. కుటుంబ సభ్యులు, బంధువులు, పార్టీ నాయకులు, స్థానికులు అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించ నున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

## షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందేమోహన్ లకు సన్మానం

షాద్ నగర్ తాలూకా జేఏసీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికలలో గెలుపొంది చైర్మన్ గా ఎన్నికైన అగ్గనూరు బసవేశ్వర్,వైస్ చైర్మన్ అందే మోహన్, కౌన్సిలర్ గౌస్ లను షాద్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ షాద్ నగర్ తాలూకా ఆధ్వర్యంలో తాలూకా జేఏసీ చైర్మన్ ఎం జనార్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ టి కరుణాకర్, గ్రంథాలయ శాఖ వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్, బాదేపల్లి సిద్ధార్థ, అర్జునప్ప,టెలిఫోన్ వెంకటయ్య, హెల్త్ అడ్వైజర్ జక్కుల శ్రీనివాస్ యాదవ్, గోర్ల రాము,ఆర్టీసీ అర్జున్ కుమార్, వీరమల్లు బాలస్వామి,ఎర్ర నర్సింలు,భీశ్వ కృష్ణయ్య,మందారం నరసింహులు,రాజేష్ లు మున్సిపల్ లో నూతనంగా ఎన్నుకున్న చైర్మన్ వైస్ చైర్మన్ లను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు..

## సీఎం కప్ రెండో ఎడిషన్ లో భాగంగా ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం లో రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీలు ఘనంగా ముగిసాయి.




ఖమ్మం :లోకల్ గైడ్ :సీఎం కప్ రెండో ఎడిషన్ లో భాగంగా ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం లో రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీలు ఘనంగా ముగిసాయి. తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఆర్చరీ, బాల్ బాడ్మింటన్ పోటీలు నిర్వహించడం జరిగింది. 5 రోజులపాటు జరిగిన ఈ యొక్క పోటీల్లో రాష్ట్రములో 33 జిల్లాల నుండి సుమారు 800 మంది క్రీడాకారులు 200 మంది కోచ్ లు, మేనేజర్ లు, ఖమ్మం జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, ట్రైనీ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, స్టేడియం సిబ్బంది ఈ యొక్క క్రీడల్లో పాలుపంచుకున్నారు. ఖమ్మం బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ వారి సహకారంతో ఖమ్మం డి వై ఎస్ ఓ తుంబూరు సునీల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ యొక్క పోటీలు అట్ట హాసంగా ముగిసాయి. ఈ యొక్క పోటీలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి సుమారు 800 మంది క్రీడాకారులు, 200 మంది కోచ్ లు,మేనేజర్లు పాల్గొన్నారు. ఈ యొక్క పోటీలకు క్రీడాకారులకు వసతి కల్పించినటువంటి బ్లూమింగ్ మైండ్ స్కూల్ కరస్పాండెంట్ అశోక్ రెడ్డి గారికి , ప్రియదర్శిని కాలేజీ కరస్పాండెంట్ కాటేపల్లి నవీన్ గారికి అలాగే టిఎన్జీవో ఫంక్షన్ హాల్ వారికీ, ధీరజుణ కాలేజీ వారికి ఖమ్మం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.రాష్ట్ర స్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీల్లో బాలుర విభాగంలో కామారెడ్డి మొదటి బహుమతి, రంగారెడ్డి రెండో బహుమతి, మూడో బహుమతి కొమర భీమ్ ఆసిఫాబాద్, నాలుగవ బహుమతి సంగారెడ్డి, బాలికల విభాగంలో మొదటి బహుమతి మెదక్, రెండో బహుమతి ఖమ్మం, మూడో బహుమతి నిజామాబాద్, నాలుగవ బహుమతి నల్గొండ విజేతలుగా నిలిచాయి. డబుల్స్ బాలుర విభాగంలో కొమరం భీమ్ ఆసిఫాబాద్ మొదటి బహుమతి, సంగారెడ్డి రెండో బహుమతి,మూడో బహుమతి నల్గొండ, నాలుగో బహుమతి రంగారెడ్డి, బాలికల డబుల్స్ విభాగంలో మొదటి బహుమతి మెదక్, రెండో బహుమతి వరంగల్, మూడో బహుమతి ఖమ్మం, నాలుగో బహుమతి కొమరం భీమ్ ఆసిఫాబాద్ విజేతలుగా నిలిచాయి. బహుమతి ప్రధాన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధక్షులు వేజళ్ల సురేష్, కార్యదర్శి బొంతు శ్రీనివాసరావ్, సీనియర్ క్రీడాకారుడు ఎన్వి రమణ, స్కూల్ గేమ్ కార్యదర్శి వై రామారావు, క్రిస్టఫర్ బాబు, చీఫ్ రిఫరీ రామకృష్ణ, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, డివైఎస్ ఓ సిబ్బంది, ట్రైనీ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, మెడికల్ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది, వివిధ జిల్లాలనుంచి వచ్చినటువంటి కోచ్లు మేనేజర్లు, గ్రౌండ్ సిబ్బంది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయటం జరిగినది.తుంబూరు సునీల్ రెడ్డి, ఖమ్మం

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ ,పంట నమోదు పకడ్బందీగా నిర్వహించండి - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే



( లోకల్ గైడ్ షాద్ నగర్)పంట నమోదు,ఫార్మర్ రిజిస్ట్రేషన్ పకడ్బందీగా నిర్వహించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆదేశించారు.నేడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం,వ్యవసాయ శాఖ ఆదేశానుసారం వ్యవసాయ విస్తరణ అధికారులు వాలంటీర్ ల సహాయంతో గ్రామాల్లోకి వెళ్లి పంటల నమోదు చేయాలని కోరారు. అదేవిధంగా రైతు నమోదు ( ఫార్మర్ రిజిస్ట్రేషన్) వేగవంతం చేయాలని తెలిపారు.ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ తో రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని కోరారు.అలాగే యూరియా కొరత లేకుండా జాగ్రతలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ అదనపు సంచాలకులు రమాదేవి, వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ,త్రివేణిలో "విద్యార్థి టు విజ్ఞాన్"రూట్స్ టు రోబోట్సనంగా సైన్స్ ఎకోస్పో



( ఖమ్మం: లోకల్ గైడ్) జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రివేణి పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎన్ సి ఎస్ సి కోఆర్డినేటర్ శ్రీ ఎనుముల వెంకటేశ్వర్లు గారు మరియూ ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అనేక రకాలైన ప్రాజెక్టు నమూనాలను తయారుచేసి ప్రదర్శనకు ఉంచారు. సహజ నీటి శుద్ధి పద్ధతులు, కృత్రిమ అవయవాల నిర్మాణం, కృత్రిమ డ్రోన్ నిర్మాణం, త్రీడీ హాలో గ్రామ్స్, స్మార్ట్ వీల్ చైర్, వ్యవసాయ వ్యర్థాల నుంచి బయో ఇంధన తయారీ, రోబోటిక్ ఇంజనీరింగ్ టెక్నిక్స్, ఆమ్లక్షారాల గుర్తింపు, ఆహార పదార్థాల కల్తీ నివారణ , రక్త గ్రూపుల నిర్ధారణ, షుగర్ పరీక్ష విధానం,శరీర అవయవాల పనితీరును తెలిపే మోడల్స్, ఇంకా అనేక రకాలైన జీవనమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ సర్ సివి రామన్ భౌతిక శాస్త్రానికి చేసిన సేవకు గాను వారు పొందిన నోబెల్ బహుమతి ద్వారా ప్రపంచానికి భారతీయ శాస్త్రవేత్తల యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పారని ఇప్పుడున్న ఆధునిక వైద్య శాస్త్రానికి సర్ సివి రామన్ కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ అనేటువంటిది ఎంతో ఉపయోగపడుతుందని రోగనిర్ధారణ పరీక్షలలో దీని పాత్ర గొప్పదని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రం మానవుని యొక్క జీవనమని, మనిషి జీవితంలోని ప్రతి క్షణం ప్రతి విషయము, విజ్ఞాన శాస్త్రముతో ముడిపడి ఉన్నదని విద్యార్థులు ప్రతి విషయాన్ని ఎందుకు? ఏమిటి? ఎలా? అనే పరిశోధనాత్మక ధోరణిలో నేర్చుకోవాలని అన్నారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వికారాబాద్ లో ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

- 18వ శతాబ్దంలోని బంజారాల సంస్కృతిని సంప్రదాయాలను కాపాడేందుకు ఆయన కృషి చేశారు
- సేవాలాల్ మహారాజ్ చూపిన అహింస మార్గంలో నడుస్తూ బంజారా సమాజం విద్యావంతంగా ఆరోగ్యంగా ముందుకు సాగాలి డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్



వికారాబాద్ ఫిబ్రవరి 23 (లోకల్ గైడ్ తెలంగాణ ) వికారాబాద్ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజన ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న సబ్ కలెక్టర్ సుధీర్ మున్సిపల్ చైర్మన్ గడ్డం అనన్య , డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్ వికారాబాద్



ఎన్టీఆర్ చౌరస్తా నుండి మొదలై సత్య భారతి ఫంక్షన్ హాల్ వరకు సేవాలాల్ మహారాజ్ స్వామి ఉత్సవ ర్యాలీ నిర్వహించారు.అనంతరం సత్య భారత్ ఫంక్షన్ హాల్ లోని గిరిజన సంప్రదాయ బద్దంగా భోగ్ బండార్ నిర్వహించి ప్రత్యేక పూజల .. అనంతరం సత్య భారతి నందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్ మాట్లాడుతూ.....గోర్ బంజారా సమాజానికి నిజమైన దైవం, ఆధ్యాత్మిక మార్గదర్శకుడు సంత్ సేవాలాల్ మహారాజ్.18వ శతాబ్దంలోనే బంజారాల సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడేందుకు ఆయన ఎనలేని కృషి చేసారన్నారు..కర్ణాటకలో జన్మించిన సేవాలాల్ అహింస, శాకాహారం, ధర్మం, మరియు క్రమశిక్షణను పాటించాలని బోధించారు... మతమార్పిడులను, మూఢనమ్మకాలను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు...సేవాలాల్ మహారాజ్ కేవలం ఆధ్యాత్మిక గురువు మాత్రమే కాదు, ఒక గొప్ప దార్శనికుడు. భవిష్యత్తులో వాహనాల వాడకం ఎడ్లు లేని బండ్లు, నీటి ఎద్దడి గురించి ఆయన ఆనాడే చెప్పారు...అంత ముందు చూపు కలిగిన మహా జ్ఞానీ వారు అని అన్నారు..సేవాలాల్ మహారాజ్ మనకు ఆత్మగౌరవాన్ని ప్రసాదించారు. ఆయన తండాల అభివృద్ధికి, విద్యకు, స్త్రీల గౌరవానికి ఎంతో ప్రాధాన్యతనిచ్చారు అని అన్నారు.సేవాలాల్ మహారాజ్ చూపిన అహింసా మార్గంలో నడుస్తూ, బంజారా సమాజం విద్యావంతంగా, ఆరోగ్యంగా, ఐకమత్యంతో ముందడుగు వేయాలి. ఆయన ఆశయాలను సాధించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళులు అన్నారు ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా గిరిజన అభివృద్ధిఅధికారి కమలాకర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి పరశురాం నాయక్ నరేందర్ గిరిజన వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడేషన్ కార్డుల వ్యవహారాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా

షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

అర్హత గల జర్నలిస్టులందరికీ "అక్రిడేషన్లు" ఇవ్వాలనీ షాద్ నగర్ టిడబ్ల్యుజేఎఫ్ కమిటీ వినతి

పాత పద్ధతుల్లోనే కార్డులు ఇవ్వాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం.డి ఖాజాపాషా వినతి



( లోకల్ గైడ్ షాద్ నగర్)ప్రతినిత్యం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేస్తున్న బాధ్యతగల జర్నలిస్టులకు అర్హులైన వారందరికీ అక్రిడేషన్ ప్రభుత్వ కార్డులు అందుతాయని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ భరోసా ఇచ్చారు. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) డివిజన్ అధ్యక్షుడు జే రాఘవేందర్ గౌడ్, జిల్లా ప్రచార కమిటీ సభ్యులు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు జర్నలిస్టుల అక్రిడేషన్ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా (కేపీ), సీనియర్ జర్నలిస్టు కస్తూరి రంగనాథ్, రాకేష్, సాయి రెడ్డి, బూరుగుల రమేష్, మల్చలం రమేష్, షకీల్, రియాజ్, జగన్, విష్ణు, రవితేజ, రాకేష్, శివ, ఆవుల రమేష్, సమీ, నరేందర్, భాస్కర్, శ్రావణ్ గౌడ్ తదితరులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ వినతిపత్రం స్వీకరించి మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను ఆకలింపు చేసుకొని వారికి తగిన విధంగా గౌరవ మర్యాదలతో వారికి కావలసిన రీతిలో నూతన నిబంధనలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో మాదిరిగా విచ్చలవిడిగా ఎవరికి పడితే వారికి అర్హత లేని వారికి ఎంతో మందికి కార్డులు మంజూరయ్యాయని జర్నలిస్ట్ సంఘాలు ప్రభుత్వం తీసుకువచ్చాయన్న విషయాన్ని వివరించారు. ఇలాంటి సమయంలో ప్రక్షాళన చేపట్టి జర్నలిస్ట్ సంఘాల అనుమతి వారి సూచన సలహాలతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. నూతన నిబంధనల వల్ల ఏవైనా లోటుపాట్లు ఉంటే వాటిని సవరించి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు అందే విధంగా కృషి చేస్తామని ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా కేపి, డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి తమ సమస్యల తో కూడిన వినతి పత్రాన్ని అందజేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం జర్నలిస్టులో సంబంధించిన అక్కడ వ్యవహారంలో ఎలాంటి వివాదాలు లేకుండా ఆయా సంఘాలతో మాట్లాడి మీడియా అకాడమీతో చర్చించి అందరికీ అర్హులైన వారికి కార్డులు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అనేక సందర్భాల్లో ముఖ్యమతి రేవంత్ రెడ్డి మీడియా విలువల గురించి ప్రస్తావించారని వాటిని అన్ని జనుల సంఘాలు ఆహ్వానించాయని తప్పకుండా విలువలతో కూడిన ప్రయత్నం చేసి అర్హులైన జర్నలిస్టులకు కార్డులు అందజేయాల్సిన అవసరం ఉందన్నారు. అక్కడేషన్ కార్డులలో నియోజకవర్గస్థాయిలో కోత విధించకుండా హెడ్ క్వార్టర్ల పేర్లు వచ్చే విధంగా కార్డులు ఉండాలని కేవలం మండలాలను పేరు పెట్టడం ఒకటే సరికాదని నియోజకవర్గస్థాయిలో ఉన్న పేర్లను కూడా పట్టణ రూరల్ స్థాయి విలేకరులకు కూడా అక్కడేషన్ కదులు మంజూరు చేయాలని కోరారు..

# నేలకొండపల్లి మార్కెట్ యార్డులో "కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ చెక్కుల పంపిణి



ఖమ్మం: లోకల్ గైడ్) కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ "తుంబూరి దయాకర్ రెడ్డి గారు పాల్గొని లబ్దిదారులకు చెక్కలు అందించారు ,ఈ కార్యక్రమంలో అధికారులు,వీణా గారు మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు గారు,కాంగ్రెస్ పార్టీ జిల్లా




నాయకులు కొడాలి గోవిందా రావు,నెల్లూరి భద్రయ్య గారు,సర్పంచ్ లు,బోదులబండా సర్పంచ్ నాగార్జున్,కుక్కల నరేష్, రాణి,బోయిన వేణు,బచ్చులకూర నాగరాజు,కుక్కల హన్మంతరావు,మాదు,మదారు సాహెబ్,జెరిపోతుల అంజానీ ఉపేందర్ పసుపులేటి,కొడిరెక్క వినోద్,కొమ్మూరి నరేష్,వాకా శ్రీనాథ,మార్తి కోటి,రెడ్డి బోయిన నవిన్,వెంకన్న,నల్లాని మల్లికార్జున్,కోటేశ్వరరావు,పూర్ణ,కిషన్,జెర్రపోతుల సత్యనారాయణ,వెంకటేశ్వర్లు, శేకర్, యల్లయ్య, నారాయణరావు, రెడ్డి,గండు సతీష్,మరియు గ్రామాల సర్పంచ్ లు,ఉప సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు....

# సమిష్టి కృషితో మాదకద్రవ్యాల నియంత్రణ
# జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23 ( లోకల్ గైడ్ ) :జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు సమిష్టి కృషితో ముందుకెళ్తామని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ , జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా విద్యాసంస్థల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. యువతలో మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణను అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. విద్యాసంస్థల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, యువతను దారి తప్పించే వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి యువతను రక్షించే బాధ్యత వహించాలని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలోనూ ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, బాధితులకు అవసరమైన పునరావాస సేవలు అందించేందుకు కూడా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. సమాజంలోని ప్రతి ఒక్కరి సహకారంతో




మాదకద్రవ్యాల రహిత జిల్లాను నిర్మించగలమని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు పోలీసు శాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై కఠిన నిఘా ఏర్పాటు చేశామని వెల్లడించారు. విద్యాసంస్థల పరిసరాల్లో ప్రత్యేక పోలీసు బృందాలను మోహరించి, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. యువతను లక్ష్యంగా చేసుకుని మాదకద్రవ్యాల విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా సరిహద్దుల వద్ద తనిఖీలు మరింత కట్టుదిట్టం చేసి, అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమాచారం అందించే వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచి, వారి భద్రతకు పూర్తి హామీ ఇస్తామని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు పోలీసు శాఖతో సమన్వయం చేసి యువతలో అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని కోరారు. సమాజ సహకారంతోనే మాదకద్రవ్యాల రహిత జిల్లాను నిర్మించగలమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీవోలు శ్రీనివాస్, జివాకర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కె. రాజ్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి సుజాత, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి నారాయణ, జిల్లా విద్యాధికారి కె. రాము, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల కట్టు కథలు హాస్యస్పదం.

- బిఆర్ఎస్ లో చేరిన వారికి ఎన్ఎస్ యుఐ తో సంబంధం లేదు.
- దమ్ముంటే ఆధారాలు చూపండి.
- ఎన్ఎస్ యుఐ నియోజకవర్గ నాయకులు ప్రేమ్ కుమార్.



లోకల్ గైడ్/తాండూర్: బిఆర్ఎస్ నాయకుల కట్టు కథలు హాస్యస్పదం అని తాండూర్ నియోజకవర్గ ఎన్ఎస్ యుఐ నాయకులు ప్రేమ్ కుమార్ వ్యాఖ్యానించారు. సోమవారం తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సమక్షంలో ఎన్ఎస్ యుఐ నాయకులమంటూ బిఆర్ఎస్ పార్టీలో చేరిన మాట అవాస్తవం. పార్టీలో చేరిన వారికీ ఎన్ ఎస్ యుఐతో ఎలాంటి సంబంధం లేదు. కాంగ్రెస్ పట్ల పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తుందని వ్యాఖ్యానించారు.ఒకవేళ వారు ఎన్ఎస్ యుఐ నాయకులమని అనుకుంటే ఆధారాలు చూపాలని సవాల్ విసిరారు. రాజకీయ ఉనికి కోసం ఎన్ఎస్ యుఐ సంఘం గురించి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# గతంలో ఎన్నడు లేని విధంగా ఎమ్మెల్యే దౌర్జన్యాలు?


- ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న ఎమ్మెల్యే.- ఎమ్మెల్యే చర్యలపై ప్రజల్లో ఆగ్రహం.
- ఆయనపై తక్షణమే కేసు నమోదు చేయాలి.- మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి.



లోకల్ గైడ్/తాండూర్: గతంలో ఎన్నడూ లేని విధంగా కనివిని ఎరుగని రీతిలో ఎమ్మెల్యే,ఆయన అనుచరులు దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం తాండూర్ పట్టణంలోని ఆయన నివాసంలో విలేకారుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మొదలుకొని, ఫలితాలు వెలువడే వరకు బిఆర్ఎస్ నాయకులపై దాడులు, దౌర్జన్యాలు చేశారని ఆరోపించారు. ఇలాంటి రాజకీయాలను తాండూర్ ప్రజలు ఎన్నడూ చూడలేదని అన్నారు. కౌంటింగ్ రోజు అయితే ఫలితాలు వెలువడక ముందే... కౌంటింగ్ హాల్లోకి చొరబడి పోలీసులను భయభ్రాంతులకు గురి చేశారని దుయ్యబడ్డారు. తక్షణమే ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, వారి అనుచరుల పైన కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వెంటనే వారి ఖాతాలలో రైతు భరోసా డబ్బులు వేయాలి.

బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి బి. ఫిబ్రవరి 23.(లోకల్ గైడ్ )రైతులకు వెంటనే రైతు భరోసా డబ్బులు వారి ఖాతాలలో జమ చేయాలని బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధున్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ రైతు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని రైతులకు బోనస్ చెల్లించాలని, యూరియా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు వెంకటరెడ్డి మాట్లాడుతూ పెండింగ్ ఉన్న రైతు భరోసా డబ్బులు ఎకరానికి 15వేల రూపాయల చొప్పున వెంటనే జమ చేయాలని రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని 11 రకాల పంటలకు క్వింటాలకు 500 రూపాయల చొప్పున బోనస్ చెల్లించాలని రైతులకు తగినంత యూరియా అందుబాటులో ఉంచాలని వచ్చే రబి వరి పంట ధాన్యం కొనుగోలుకు అన్ని రకాల ఏర్పాట్లు ముందస్తుగా ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి పసల్ భీమా రాష్ట్రంలో అమలు చేయాలని రైతులకు వ్యవసాయ పరికరాలను సబ్సిడీపై అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుండా నవీన్ రెడ్డి,భవనం మధుసూదన్ రెడ్డి,నూకల కరుణాకర్ రెడ్డి, భీపంగి జగ్జీవన్ రామ్,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,మండల వెంకన్న, దాసోజు యాదగిరి చారి,మారం వెంకట్ రెడ్డి,ఎన్నమల్ల మహేష్,కొప్పు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమము లో వచ్చిన ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



లోకల్ గైడ్, వికారాబాద్ :సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశము హాలు నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 106 ఫిర్యాదులు వచ్చాయని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు ఇంచార్జి అదనపు కలెక్టర్ రాజేశ్వరి, అదనపు కలెక్టర్ సుదీర్, ఆర్ డి ఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు అట్టి ఫిర్యాదులను సంబంధిత అధికారులు దరఖాస్తు లను పెండింగ్ లో ఉంచ కుండా ప్రజ ల సమస్యలను సత్వరమే పరిష్కరించెందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

మొదటి ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అందజేసిన సేవాలాల్ ఆలయ కమిటీ సభ్యులు



( లోకల్ గైడ్ షాద్ నగర్) ఈనెల 26 నుంచి 27 28. తేదీలలో షాద్నగర్ పట్టణంలోని శ్రీ సేవాలాల్ మహారాజు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి షాద్నగర్కు సేవాలాల్ ఆలయ కమిటీ సభ్యులు మొదటి ఆహ్వాన పత్రికను అందజేశారు ఈ సందర్భంగా ఆహ్వాన కమిటీ సభ్యులు మాట్లాడుతూ షాద్నగర్ నియోజకవర్గం కేంద్రంలో ఉన్న గిరిజన సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు విద్యార్థులు మేధావులు మహిళలు ప్రజలు పాల్గొని ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు మంగులాల్ నాయక్ రాములు నాయక్ రఘు నాయక్ ఎన్ రాజు ధరంసోత్ రాజు నాయక్ ఈశ్వర్ నాయక్ శ్రీను నాయక్ బాలు నాయక్ శంకర్ నాయక్ నెహ్రూ నాయక్ మోహన్ నాయక్ బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు....

# రాజ్యంగా విరుద్ధంగా క్యాతనపల్లిలో పాలకుల వికృత చేష్టలు ...

సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం. తక్షణమే చైర్పర్సన్ ఎన్నిక నిర్వహించాలి...సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం క్యాతనపల్లి మున్సిపాలిటీలో రాజ్యాంగబద్ధంగా జరగాల్సిన మున్సిపల్ చైర్పర్సన్ ఎన్నికలను అధికార బలంతో అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ ధ్వజమెత్తారు.మెజార్టీ సభ్యుల బలం చూసి వణికిపోతున్న పాలకపక్షం,ప్రభుత్వ యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని వికృత చేష్టలకు తెరలేపిందని ఆయన ఆరోపించారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 243కె,243యు ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్ణీత సమయానికి,పారదర్శకంగా జరగాలని స్పష్టంగా ఉన్నప్పటికీ అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారి చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు.ఫిబ్రవరి16న పోలీసు జోక్యం పేరుతో ఎన్నికలను అర్థాంతరంగా నిలిపివేయడం,అడుగడుగునా ఆటంకాలు సృష్టించడం వెనుక ముమ్మాటికీ రాజకీయ కుట్ర దాగి ఉందని ఆరోపించారు.సభలో అనవసరమైన విరామాలు తీసుకుంటు సభ్యులను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నం చేయడం చట్టపరమైన ప్రశ్నలకు దారితీస్తుందని హెచ్చరించారు.అహ్మదాబాద్ మున్సిపల్ చట్టం2006 నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను అధికారులు బేఖాతరు చేయడం అప్రజాస్వామికమని ధ్వజమెత్తారు.స్థానిక ఎన్నికల్లో జాప్యం చేయరాదని,మెజార్టీ పరీక్షను కేవలం సభలోనే నిర్వహించాలని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసినప్పటికీ,ఇక్కడ పాలకుల కనుసన్నల్లో రాజ్యాంగ విరుద్ధమైన చర్యలు సాగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.బయట ఒత్తిళ్లు ఉన్నా,గొడవలు జరుగుతున్నా ఎన్నికలను వాయిదా వేయడం రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందని స్పష్టం చేశారు.ఇటీవల బాల్క సుమన్‌పై పెట్టిన కేసులు,పీటీ వారెంట్లు జారీ చేయడం వంటివి కేవలం రాజకీయ కక్షసాధింపు చర్యలేనని అభివర్ణించారు.అణచివేతతో ఉద్యమ గొంతుకలను నొక్కలేరని,ఇలాంటి బెదిరింపులకు భయపడకుండా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చట్టబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.క్యాతనపల్లి ప్రజల ఆశయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని,అనుమానాలకు తావులేకుండా తక్షణమే ఎన్నిక నిర్వహించాలని డిమాండ్ చేశారు.చైర్పర్సన్ ఎన్నికను వీడియో రికార్డింగ్ సమక్షంలో తక్షణమే నిర్వహించాలి.మెజార్టీ బల నిరూపణను కేవలం సభలోనే (ఫ్లోర్ టెస్ట్)చేపట్టాలి.ఫిబ్రవరి 16న జరిగిన పోలీసుల అతిజోక్యంపై ఉన్నత స్థాయి న్యాయ విచారణ జరపాలి.మెజార్టీ సభ్యులపై రాజకీయ కక్షతో పెట్టిన అక్రమ కేసులు,ఒత్తిళ్లను వెంటనే ఉపసంహరించుకోవాలి.ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే వరకు,క్యాతనపల్లిలో పాలకుల అరాచకాలను ఎండగట్టే వరకు సిపిఐ విశ్రమించదని ఆయన స్పష్టం చేశారు.

## పసిపాప మృతికి కారకులను శిక్షించాలి

-సీఎం ఇప్పటికైనా నోరు విప్పి.. బహుజనులకు న్యాయం చేయాలి

-మీడియా సమావేశంలో బీసీ జేఏసీ నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్



పెద్దపల్లి , ఫిబ్రవరి 22: (లోకల్ గైడ్)నాగర్ కర్నూల్ జిల్లా కమ్మెర గ్రామంలో మల్లన్న దర్శనం కోసం వెళ్లిన రజక కులానికి చెందిన చంద్రకళ కుటుంబంపై దాడిచేసి, రెండు నెలల పసిపాప మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని బీసీ జేఏసీ నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కుమ్మెర కొండ పై ఉన్న ఆలయాన్ని కొందరు పెత్తందారులు తమ గుప్పిట్లో ఉంచుకొని అక్రమ వసూళ్లకు పాల్పడుతూ, ఆలయం దేవాదాయ శాఖ పరిధిలోకి రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. చిన్నారి తల్లి ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోకుండా, దాడి చేసిన పెత్తందారులు ఇచ్చిన ఫిర్యాదును ముందుగా పరిగణనలోకి తీసుకోవడం వారి కుల వివక్షపూరిత వైఖరిని స్పష్టం చేస్తోందన్నారు. సీఎం సొంత జిల్లాలో బహుజనులపై దాడులు జరిగిన, ఇప్పటికీ రేవంత్ రెడ్డి స్పందించకపోవడం కుల దురాహంకారమని మండిపడ్డారు. ఇందుకు కారకులైన వారిని కఠినంగా శిక్షించి, బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రజక సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి రామ్మూర్తి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలసాని లెనిన్, టీఆర్ పీ పార్టీ రాష్ట్ర నాయకులు గుండవేన స్వామి యాదవ్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు, ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కట్కూరి సందీప్,కేవీపీఎస్ నాయకులు శ్రావణ్, కళ్లపల్లి అశోక్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా నిర్మించిన సీసీరోడ్డును తొలగించాలి

## - ప్రజావాణిలో కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన బాధితుడు



పెద్దపల్లి , ఫిబ్రవరి 22: (లోకల్ గైడ్)ఎటువంటి అనుమతులు లేకుండా, అక్రమంగా నా సొంత భూమిలో నిర్మించిన సీసీ రోడ్డును తొలగించాలని జూలపల్లి మండలం పెద్దపూర్ గ్రామానికి చెందిన ఇస్కిల్ల నవీన్ కుమార్ ప్రజావాణి లో కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం పెద్దపూర్ గ్రామములో ఎలాంటి గ్రామ పంచాయితీ తీర్మాణము లేకుండా, ముందస్తుగా ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, గ్రామ పంచాయితీ రికార్డులలో ఎలాంటి నక్షా (మ్యాప్) లేకుండా నా స్వంత భూమిలో సీసీ రోడ్డు నిర్మించారు. మాజీ సర్పంచ్ గొట్టిముక్కుల రవీందర్ రెడ్డి, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు మరియు మరికొందరు కలిసి మా స్వంత గుడిసె స్థలంలో నుండి 10 ఫీట్ల రోడ్డును నిర్మాణం చేశారు. ఇట్టి సీసీ రోడ్డు నిర్మాణం కేవలం ఒకే ఇల్లు కొరకు (కేవలం కాంపెల్లి శంకర్) ప్రయోజనం కొరకు మాత్రమే నిర్మించారు. ఈ సీసీ రోడ్డుకు ఇరువైపుల ఎలాంటి ఇండ్లు గానీ, రాకపోకలు గానీ లేవు. అయినప్పటికి నా స్వంత భూమిలో నుండి సీసీ రోడ్డు నిర్మాణం చేసి నా భూమి దాదాపు ముప్పావు గుంట వరకు కాంపెల్లి శంకర్ గారి ప్రయోజనం కొరకు మాత్రమే నా భూమిలో సీసీ రోడ్డు ఉద్దేశ్యపూర్వకముగా నిర్మించారు. అలాగే వర్క్ లొకేషన్ పర్మిషన్ ఒక దగ్గర ఉండగా... వేరొక చోట ప్రారంభించి నిర్మాణాలు చేశారు.కావున నా యందు దయతలచి తల్లిదండ్రులను కోల్పోయి చదువుకున్న నిరుద్యోగినైన నా భూమి నాకు ఇప్పించి అలాగే అక్రమంగా, చట్ట విరుద్ధంగా నా భూమిలో నుండి సీసీ రోడ్డు నిర్మించిన గొట్టిముక్కుల రవీందర్ రెడ్డి, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, మరియు వీరికి సహకరించిన కాంపెల్లి శంకర్ తదితరుల పై విచారణ జరిపించి చట్టపరంగా, శాఖపరంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## జనహిత అన్నపూర్ణ ఆద్వర్యంలో అన్నదానం...



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో జనహిత సేవా సమితి జనహిత అన్నపూర్ణ ఆద్వర్యంలో 387వ సారి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద సోమవారం అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతు అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 2021న ప్రారంబించామని,దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.సోమవారం అన్నదాన కార్యక్రమం కొరకు దాత కీర్తిశేషులు శ్రీమతి దాసి రమాదేవి12వ వర్ధంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు శ్రీమతి దాసి ఉమాదేవి సదానందం దంపతులు యాచకులు,నిరుపేదలు,కూలీలు,చిరువ్యాపారులు,బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదానం నిర్వహించడానికి సహకరించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు దాసి సతీష్,చిప్ప అజయ్,జనహిత సేవా సమితి సహాయ కార్యదర్శి గొడిసెల శేఖర్,కార్యవర్గ సభ్యులు భీమిని కనకయ్య,నిచ్చకోల గురుస్వామి,సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరి బాధ్యత.

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ . అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా గుర్రంపోడు మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 23 .( లోకల్ గైడ్).నల్గొండ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం కల్పించే ఉద్దేశంతో "అరైవ్ అలైవ్" కార్యక్రమం భాగంగా గుర్రంపోడు మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది..ఈ అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు చాలా వరకు నిర్లక్ష్యం, అతివేగం, ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన లోపం వలననే జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ముఖ్యంగా హెల్మెట్ , సీట్ బెల్ట్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు.యువత అధిక వేగంతో వాహనాలు నడపడం వలన ప్రాణ నష్టం జరుగుతోందని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా శిక్షార్హమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదేవిధంగా, వాహనదారులు తమ వాహన పత్రాలు సక్రమంగా కలిగి ఉండాలని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు..పాఠశాలలు, కళాశాలలో, యువతకు గ్రామస్థాయి రోడ్డు సేఫ్టీ కమిటీల సహకారంతో రోడ్డు భద్రతపై మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ప్రమాదవశత్తు గాయపడిన వ్యక్తికి ప్రథమ చికిత్సగా తక్షణ చర్యలో భాగంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై డాక్టర్లచేత సిపిఆర్ పై అవగాహన కల్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో దేవరకొండ డి.ఎస్.పి శ్రీనివాసరావు, మల్లెపల్లి సీఐ నవీన్ కుమార్, గుర్రంపోడి ఎస్ఐ వెంకన్న, డిటిఆర్బి రిటైర్ సీఐ అంజయ్య స్థానిక ప్రజలు, యువత, ఆటో మరియు ఇతర వాహనదారులు, పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ఆర్ ఆర్ బీ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ఫిబ్రవరి-23:(లోకల్ గైడ్)ఆర్ అండ్ బి శాఖ ద్వారా జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆర్ &బీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ , ఆర్ అండ్ బి శాఖ కింద ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, నాన్ ప్లాన్ నిధులు, డిజాస్టర్ మేనేజ్మెంట్ క్రింద మంజూరైన నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి, మరమ్మత్తు పనులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ ఆర్ అండ్ బీ భావ్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలి.

# గుడిసెల కాలనీలోమౌలిక సదుపాయాలు కల్పించాలి.

-సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్.

పేదలకు ఇళ్ల స్థలాలు, పట్టా సర్టిఫికేట్ ల కోసం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన సీపీఐ నాయకులు.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): తెలంగాణ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకోవడం కాదు, చిత్తశుద్ధి ఉంటే పేదలకు వెంటనే ఇళ్ల స్థలాలు సర్టిఫికేట్లను అందజేయాలని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు. సోమవారం కొంగర కలాన్ లోని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి కే రామస్వామి అధ్యక్షుడు జరిగిన ఈ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చేవెళ్ల పట్టణంలో సర్వే నెంబరు 75 లోని నాలుగు ఎకరాల ప్రభుత్వ భూములో 2022 లో నియోజకవర్గంలోని నిరుపేదలందరూ గుడిసెలు వేసుకోని నివాసముంటున్నా నేటికీ పట్టాలు ఇవ్వలేదని, వారందరికీ ఇండ్ల స్థలాల పట్టాలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఆయా గుడిసెల కాలనీలో మౌలిక వసతులు లేక పేదలు ఎంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. వారికి ఆ కాలనీ



వెంటనే మౌలిక వసతులు కల్పించాలన్నారు. అదే విధంగా శంకర్పల్లి మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో 500 మందికి ఇళ్ల స్థలాల పట్టాలను ఇచ్చారే తప్పా స్థలాలు నేటికి చూపించలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకోవడం కాదు చిత్తశుద్ధి ఉంటే ఇళ్ళు లేక గుడిసెలు వేసుకొని నాలుగు సంవత్సరాలుగా ఇంటి స్థలం సర్టిఫికెట్ కోసం ఎదురుచూస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఇళ్ళు లేని పేదలందరికి ఇళ్ల స్థలాలు ఇచ్చి పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మోకిలా పొన్నగుట్ట తండాలో గిరిజన రైతుల భూములను ల్యాండ్ పోలింగ్లో తీసుకున్న ప్రభుత్వం వారికి కేటాయించాల్సిన 800 గజాల స్థలాన్ని ఇవ్వకుండా వీరి పేరుతో ఉన్న భూమికి సంబంధం లేని వ్యక్తులకు ఎంజాయ్మెంట్ సర్వేలో వారి పేర్లను చేర్చి ఒరిజినల్ గిరిజన రైతులకు అన్యాయం చేశారని విమర్శించారు. తక్షణమే ఒరిజినల్ రైతుల పేర్లను జాబితాలో చేర్చి ఎనిమిది వందల గజాల స్థలాన్ని ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈ ధర్నాలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ పేదలకు న్యాయం జరిగే వరకు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు లింగం, వడ్ల సత్యనారాయణ, బాతరాజు నరసింహ, సిపిఐ చేవెళ్ల మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి, మొయినాబాద్ మండల కార్యదర్శి కే శ్రీనివాస్, శంకర్ పల్లి మండల కార్యదర్శి పి సుధీర్, జిల్లా సమితి సభ్యులు మంజుల సుధాకర్ గౌడ్, సక్రు నాయక్ తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.

# పార్టీల పంచాయితీలకు జర్నలిస్టులను బలి చేస్తారా..?

అక్రిడియేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగాలి..

టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ కేపి.

జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున హాజరైన జర్నలిస్టులు

డిఆర్ఓ సంగీతకు వినతి పత్రం అందజేసిన జర్నలిస్టులు.

జీవో సవరణ అయ్యేంతవరకు జిల్లా అక్రిడియేషన్ కమిటీ వేయొద్దని డిపిఆర్ఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన జర్నలిస్ట్ నాయకులు.

జర్నలిస్ట్ ధర్నాకు సంఘీభావం తెలిపిన సిపిఐ నాయకులు




రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): రాష్ట్రంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడియేషన్ కార్డులను ఇవ్వాలని, గుర్తింపు లేని జర్నలిజం ఎందుకు..? ఎవరిని ఇబ్బంది పెట్టేందుకు ఈ నిర్ణయం.. అంటూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా (కేపి) ప్రశ్నించారు. అక్రిడియేషన్ కార్డులలో కోత విధించడంపై రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు శేరీబాయి గణేష్, సైదులు ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘు, కౌన్సిల్ సభ్యులు, సురేష్ ఎండి ఖాజా పాషా, జిల్లా నాయకులు సుదర్శన్, ఎలికట్ట శ్రీశైలం తదితరులు హాజరయ్యారు. జిల్లా నలుమూలల నుండి జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఉన్న ఒక్క గుర్తింపు కార్డును తొలగిస్తే ఇక వారికి ప్రయోజనం ఏముంటుందని? ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అర్హత లేని వారికి కార్డులు ఇవ్వమంటూ ప్రకటించిన ప్రభుత్వం ఇప్పుడు అర్హత ఉన్న వారిని సైతం పక్కన పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ నిర్ణయం కారణంగా 20 నుంచి 30 సంవత్సరాల పాటు పనిచేస్తున్న పాత్రికేయులు కూడా గందరగోళంలో పడ్డారని, తీవ్ర నిరాశకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే దీనిపై స్పందించి అర్హత ఉన్నవారికి అందజేయాలని కోరారు. లేదంటే ఊరుకునేది లేదని ఆందోళన మరింత పెద్దది అవుతుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య ఉన్న ప్రచండ యుద్ధాన్ని జర్నలిస్టులపై ప్రయోగించోదని పేర్కొన్నారు. పట్టణ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న జర్నలిస్టులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. వారందరికీ న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ సమస్యపై వెంటనే స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జీవోలు సవరించాలని లేదా రద్దు చేయాలని పాత విధానం ప్రకారమే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి డిఆర్ఓ సంగీతకు వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం జిల్లా నాయకులతోపాటు డిపిఆర్ఓ ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. అదేవిధంగా అక్రిడియేషన్ జిల్లా కమిటీ ఏర్పాటుకు ముందే ప్రభుత్వ నిబంధనలు సవరణ జరగాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఐ రాష్ట్ర నాయకులు పనుగంటి పర్వతాలు తదితరులు పెద్ద ఎత్తున జర్నలిస్టులకు సంఘీభావం తెలియజేస్తూ అక్రిడేషన్ కార్డులను వెంటనే రాతగల జర్నలిస్టులకు మంజూరు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని తెలిపారు.

### భారీగా తరలిన జర్నలిస్టులు..

అక్రెడియేషన్ కార్డులపై ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా కలెక్టరేట్ వద్ద జరిగిన ఆందోళనకు షాద్ నగర్ మంచి భారీ ఎత్తున జర్నలిస్టులు తరలారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు జర్నలిస్ట్ కేపీ, టి డబ్ల్యూ జె ఎఫ్ అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాహనాలలో ఆందోళన కార్యక్రమానికి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తరలి వెళ్లారు. షాద్ నగర్ జర్నలిస్టులు లక్కాకుల రమేష్ కుమార్, ఎలికట్ట శ్రీశైలం, రంగనాథ్, బూర్గుల రమేష్, మల్చలం రమేష్, నరసింహారెడ్డి, రాకేష్, సాయినాథ్ రెడ్డి, జగన్, రవితేజ, రాకేష్, దర్శనం శంకర్, జగన్, ధరంపాల్ సింగ్, షకీల్, రియాజ్, ఆవుల రమేష్, సిటీ కేబుల్ శివ, సికె న్యూస్ శేఖర్, కేశంపేట విలేకరులు నరేందర్, భాస్కర్, రాజశేఖర్, నరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌లో భోజనంపై విద్యార్థినుల ఆందోళన

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆకస్మిక తనిఖీ, అధికారులకు కఠిన ఆదేశాలు.



పాలకుర్తి (లోకల్ గైడ్ )పాలకుర్తి మండలంలోని గూడూరు ట్రైబల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్‌లో సరైన భోజనం అందించడం లేదని ఆరోపిస్తూ విద్యార్థినులు సోమవారం హాస్టల్ ప్రాంగణంలో ఆందోళన చేపట్టారు. మెనూ ప్రకారం ఆహారం ఇవ్వడం లేదని, నాణ్యత లేని భోజనం అందిస్తున్నారని, పలు రోజులుగా సమస్యను తెలియజేసినా పరిష్కారం కాలేదని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఆరోగ్యం దెబ్బతింటోందని, చదువుపై కూడా ప్రభావం పడుతోందని వారు పేర్కొన్నారు.విషయం స్థానిక శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి దృష్టికి వెళ్లగా వెంటనే స్పందించారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా హాస్టల్‌ను ఆకస్మికంగా సందర్శించిన వారు, నేరుగా విద్యార్థినులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఒక్కో విద్యార్థినితో మాట్లాడి భోజన నాణ్యత, మెనూ అమలు, వసతి సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం హాస్టల్ వంటశాలను పరిశీలించి, ఆ రోజు సిద్ధం చేసిన భోజనాన్ని తనిఖీ చేశారు. బియ్యం, కూరగాయలు, ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లు, సరఫరా రికార్డులు, హాజరు పట్టికలు తదితర పత్రాలను కూడా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. మెనూ ప్రకారం ఆహారం అందించడంలో లోపాలు ఉన్నట్లు గుర్తించినట్లు సమాచారం.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే గారు, గూడూరు హాస్టల్ పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియజేశారు. విద్యార్థినులకు నాణ్యమైన, పోషకాహారం అందించడం ప్రభుత్వం బాధ్యత అని స్పష్టం చేశారు. తక్షణమే విచారణ జరిపి, అవసరమైన చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.విద్యార్థుల ఆరోగ్యం, చదువు విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. ప్రభుత్వ పథకాల అసలు ఉద్దేశ్యం విద్యార్థుల సంక్షేమం. అందుకు అనుగుణంగా హాస్టళ్లలో ఆహారం, వసతి, పరిశుభ్రత విషయంలో ప్రమాణాలు తప్పక పాటించాలి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇకపై హాస్టల్ నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఎమ్మెల్యే తక్షణ స్పందనతో విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యను ప్రత్యక్షంగా విని, వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్య త్వరితగతిన పరిష్కారమవుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ఘటనతో గూడూరు ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌లో ఆహార నాణ్యత, నిర్వహణ విధానంపై అధికార యంత్రాంగం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. విద్యార్థినుల సంక్షేమం కోసం తీసుకున్న ఈ చర్యలు ఇతర హాస్టళ్లకు కూడా మార్గదర్శకంగా నిలవనున్నాయి.




## 'ఏంటో విజయాలన్నీ మాకే దక్కుతున్నాయ్'.. ఎల్ మెంచో హతంపై ట్రంప్ సరదా పోస్ట్..!



చెందిన మోస్ట్ వాంటెడ్ డ్రగ్ మాఫియా డాన్ నెమెసియో ఒసెగుయెరా అలియాస్ 'ఎల్ మెంచో ' ను హతమార్చిన ఘనతను పూర్తిగా తన ఖాతాలో వేసుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తోంది. నెమెసియో ఒసెగుయెరా అలియాస్ 'ఎల్ మెంచో (జుశ్రీ వీవఅష్ట్రశీ)' ను హతమార్చిన ఘనతను పూర్తిగా తన ఖాతాలో వేసుకునేందుకు అమెరికా (ఖూూ) ప్రయత్నిస్తోంది. కానీ మెక్సికో మాత్రం ఎల్ మెంచో అంతానికి పక్కా ప్లాన్ చేసింది అమెరికా కాదని, తమ స్పెషల్ ట్రూప్స్ అని చెబుతోంది.ఆదివారం మెక్సికో సైన్యం చేపట్టిన స్పెషల్ ఆపరేషన్‌లో ఎల్ మెంచో హతమయ్యాడు. దీనిపై తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సొంత సోషల్ మీడియా నెట్‌వర్క్ ట్రూత్ సోషల్‌లో స్పందించారు. 'ఏంటో అన్నింటిలో మేమే గెలుస్తున్నాం. ఇలా అన్నింటిలో విజయం సాధించడం కూడా న్యాయం కాదు' అని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా నిఘా వర్గాల సమాచారంతోనే మెక్సికో డ్రగ్ మాఫియా డాన్ ఎల్ మెంచోను మెక్సికో సైన్యం హతమార్చిందని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రెటరీ కరోలిన్ లివిట్ పేర్కొన్న తర్వాత ట్రంప్ ఈ పోస్ట్ చేశారు.అమెరికాకు మాదకద్రవ్యాలను సరఫరాచేసే వారిపై కఠిన చర్యలు అమలయ్యేలా ట్రంప్ యంత్రాంగం చర్యలు చేపట్టిందని కరోలిన్ లివిట్ చెప్పారు. అందులో భాగంగానే మాదక ద్రవ్యాల అక్రమ రవాణాలో కీలకపాత్ర పోషించిన ఎల్ మెంచోను పట్టుకోవడం కోసం మెక్సికో ప్రభుత్వానికి అమెరికా ఇంటెలిజెన్స్ సహకారం అందించిందని తెలిపారు. అయితే అమెరికా నిఘా వర్గాల సమాచారం మేరకు ఈ ఆపరేషన్‌ను నిర్వహించినట్లు వస్తున్న వార్తలను వాషింగ్టన్‌లోని మెక్సికో రాయబార కార్యాలయం తోసిపుచ్చింది.డ్రగ్ మాఫియా డాన్‌ను బంధించడానికి చేపట్టిన ఆపరేషన్‌ను మెక్సికన్ ప్రత్యేక దళాలు ప్లాన్ చేసి నిర్వహించాయని తెలిపింది. ఈ విషయంలో అగ్రరాజ్యం కొంత సమాచారం ఇచ్చిన మాట వాస్తవమేనని, కానీ ఆపరేషన్‌లో వారి పాత్ర ఏమీలేదని వెల్లడించింది.

## రాజగోపాలాచారి ప్రతిమను ఆవిష్కరణ రాష్ట్రపతి ముర్ము




తొలి గవర్నర్ జనరల్ చక్రవర్తి రాజగోపాలాచారి ప్రతిమను రాష్ట్రపతిపభవన్ వద్ద ఇవాళ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవిష్కరించారు. అశోక మండపం వద్ద ఉన్న గ్రాండ్ ఓపెన్ స్టెయిర్‌కేస్ దగ్గర చక్రవర్తి రాజగోపాలాచారి బొమ్మను ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి భవన్‌ను నిర్మించిన ఎడ్విన్ లుటెన్స్ స్థానంలో రాజగోపాలాచారి ప్రతిమను ఓపెన్ చేశారు. న్యూఢిల్లీ: బ్రిటీష్ రాజ్యాధికారానికి చిహ్నాలుగా ఉన్న ఆనవాళ్లను ప్రభుత్వం తొలగిస్తున్నది. దీనిలో భాగంగా ఇవాళ ఎడ్విన్ లుటెన్స్ ప్రతిమను తొలగించి, దాని స్థానంలో తొలి గవర్నర్ జనరల్ రాజగోపాలాచారి ప్రతిమను ప్రతిష్టించారు. రాష్ట్రపతిపభవన్ వద్ద చక్రవర్తి రాజగోపాలాచారి ప్రతిమను ఇవాళ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవిష్కరించారు. అశోక మండపం వద్ద ఉన్న గ్రాండ్ ఓపెన్ స్టెయిర్‌కేస్ దగ్గర చక్రవర్తి రాజగోపాలాచారి బొమ్మను ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి భవన్‌ను నిర్మించిన ఎడ్విన్ లుటెన్స్ స్థానంలో రాజగోపాలాచారి ప్రతిమను ఓపెన్ చేశారు.బ్రిటీష్ మైండ్‌సెట్‌ను పారద్రోలి, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేయనున్నట్లు రాష్ట్రపతి భవన్ ఓ ప్రకటనలో పేర్కొన్నది. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ మాట్లాడారు. రాజాజి ప్రతిమను ఆవిష్కరించడం అంటే.. బ్రిటీష్ పాలకుల ప్రభావాన్ని పారద్రోలడమే అవుతుందని అన్నారు. సీ రాజగోపాలాచారిని గుర్తు చేసుకోవడం అటే రాజాజి ఉత్సవాన్ని నిర్వహించడమే అన్నారు. బ్రిటీష్ ప్రాబల్యం నుంచి బయటపడే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. గులామీకి మనసిక్తా సే ముక్తి అన్న విజన్‌తో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇది ప్రభుత్వ సేవా భావనను ప్రతిబింబిస్తుందన్నారు.

## కలుషిత ఆహారం పెడుతున్నారని విద్యార్థుల ఆందోళన



హైదరాబాద్ : రాష్ట్రంలో ప్రభుత్వ గురుకుల, ఆశ్రమ పాఠశాలల పరిస్థితితులు రోజురోజుకు దిగజారుతున్నాయి. నాణ్యత లేని, కలుషిత ఆహారం పెడుతున్నారని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తరచుగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలతో వందలాది మంది విద్యార్థినులు అస్వస్థతకు గురై దవాఖానల పాలవుతున్నారు.ఇటీవలే నాగర్‌కర్నూల్ సంఘటన మరవకముందే జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడురు గిరిజన బాలికల వసతి గృహంలో విద్యార్థినులు ఆందోళన బాట పట్టారు. కలుషిత ఆహారం పెడుతున్నారని ఆరోపిస్తూ తరగతులు బహిష్కరించి రోడ్డెక్కారు. మంచి ఆహారం పెట్టి, కనీస వసతులు కల్పించాలని, ప్రిన్సిపాల్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ నిరసనకు దిగారు.

## జమ్ముకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. ముగ్గురు ఉగ్రవాదులు హతం



జమ్మూకశ్మీర్ లోని కిస్ట్‌వార్ జిల్లా లో భద్రతాబలగాల కు, ఉగ్రవాదుల కు మధ్య భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. ఆ ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన జైష్ ఎ మహమ్మద్ (జీవవీ) కోసం పనిచేస్తున్నారని భద్రతాబలగాలు గుర్తించాయి.మంచుతో నిండిన ఛత్రూ అడవుల్లో ఓ కొండ దిగువన గల మట్టి ఇంట్లో ఉగ్రవాదులు దాగి ఉన్నారన్న కచ్చితమైన సమాచారం అందుకున్న భద్రతాబలగాలు.. ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి ఆ స్థావరాన్ని చుట్టుముట్టాయి. భద్రతాబలగాలు లొంగిపోవాలని హెచ్చరించగా.. తొలుత ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దాంతో భద్రతాబలగాలు ఎదురుకాల్పులు జరిపాయి.ఈ కాల్పుల్లో ఆ ఇంట్లో దాగి ఉన్న ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. మృతి చెందిన ఉగ్రవాదుల్లో కరుడుగట్టిన ఉగ్రవాది, జేఈఎం కమాండర్ సైఫుల్లా కూడా ఉన్నట్టు అనుమానిస్తున్నారు.

## ఆదిలాబాద్ బస్సు ప్రమాదంపై ఆరా తీసిన మంత్రి పొన్నం ప్రభాకర్

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం శ్యామ్‌పూర్‌లో ఆసిఫాబాద్ డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సు బ్రిడ్జిపై నుంచి కిందపడ్డ ఘటనపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విచారం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం శ్యామ్‌పూర్‌లో ఆసిఫాబాద్ డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సు బ్రిడ్జిపై నుంచి కిందపడ్డ ఘటనపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విచారం వ్యక్తం చేశారు. ప్రమాదానికి సంబంధించిన కారణాలపై ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఇరుకైన బ్రిడ్జిపై ప్రొటెక్షన్ వాల్ లేకపోవడం వల్లే ఘటన జరిగినట్లుగా ప్రాథమికంగా నిర్ధారించినట్లుగా మంత్రికి ఆర్టీసీ ఎండీ వివరించారు.కాగా, ఈ ఘటనపై ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్, ఎస్పీతోనూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్‌లో మాట్లాడారు. క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు ఘటనాస్థలంలో ఆదిలాబాద్, ఆసిఫాబాద్ ఆర్టీసీ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. కాగా, సోమవారం తెల్లవారుజామున ఆర్టీసీ బస్సు బోల్తా పడటంతో ఐదుగురు గాయపడ్డారు.c

# అమెరికా దాడుల భయం.. ఇరాన్‌లో పరిస్థితి ఉద్రిక్తం..

### భారత పౌరులకు ఎంబసీ అడ్వయిజరీ..!



ఏ క్షణమైనా ఇరాన్ పై అమెరికా దాడులు చేయవచ్చునన్న అంచనాలు, విద్యార్థుల ఆందోళనలతో ఆ దేశంలో పరిస్థితులు మళ్లీ ఉద్రిక్తంగా మారాయి. ఈ నేపథ్యంలో ఇరాన్‌లోని భారత పౌరులకు అక్కడి మన ఎంబసీ తాజాగా అడ్వయిజరీ జారీచేసింది. తక్షణమే ఆ దేశాన్ని వీడాలని సూచించింది. ఏ క్షణమైనా ఇరాన్ పై అమెరికా దాడులు చేయవచ్చునన్న అంచనాలు, విద్యార్థుల ఆందోళనలతో ఆ దేశంలో పరిస్థితులు మళ్లీ ఉద్రిక్తంగా మారాయి. ఈ నేపథ్యంలో ఇరాన్‌లోని భారత పౌరులకు అక్కడి మన ఎంబసీ తాజాగా అడ్వయిజరీ జారీచేసింది. తక్షణమే ఆ దేశాన్ని వీడాలని సూచించింది.'ఇరాన్‌లో మారుతున్న పరిస్థితుల దృష్ట్యా జనవరి 5న భారత ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలకు కొనసాగింపుగా మళ్లీ అడ్వయిరీ జారీ చేస్తున్నాం. ప్రస్తుతం ఇరాన్‌లో ఉన్న భారతీయులు (విద్యార్థులు, యాత్రికులు, వ్యాపారవేత్తలు, పర్యాటకులు) కమర్షియల్ విమానాలతో సహా అందుబాటులో ఉన్న ప్రయాణ మార్గాల ద్వారా ఇరాన్‌ను తక్షణమే విడిచిపెట్టి వెళ్లండి. భారత పౌరులు, భారత సంతతి వ్యక్తులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించండి. ఆందోళనలు జరిగే ప్రాంతాలకు దూరంగా ఉండండి. ఇరాన్‌లోని భారత ఎంబసీతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ ఉండండి' అని ఇరాన్‌లోని భారత ఎంబసీ తన అడ్వయిజరీలో పేర్కొన్నది.అలాగే తాజా పరిణామాల సమాచారం కోసం స్థానిక మీడియాను గమనిస్తూ ఉండాలని సూచించింది. భారతీయులంతా పాస్‌పోర్ట్‌లు, ఐడీ కార్డులతో సహా తమ ప్రయాణ, ఇమిగ్రేషన్ పత్రాలను ఎల్లప్పుడూ తమవద్ద సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పింది. ఈ విషయంలో ఎలాంటి సాయం కోసమైనా భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొంది. ఇప్పటివరకు ఎంబసీ వద్ద మీ పేర్లు నమోదు చేసుకోకపోతే వెంటనే రిజిస్టర్ చేయించుకోవాలి' అని భారత ఎంబసీ తన అడ్వయిజరీలో తెలిపింది.ఇరాన్-అమెరికా దేశాల మధ్య అణు చర్చలు ఇప్పటికీ కొలిక్కిరాలేదు. ఈ చర్చలు విఫలమైతే ఇరాన్‌పై దాడికి వెనుకాడబోమని అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ సంకేతాలిచ్చారు. ఇప్పటికే అమెరికా పలు విమాన వాహక నౌకలు, జలాంతర్గాములు, ఫైటర్ జెట్‌లను పశ్చిమాసియాలో మోహరించింది. ఈ నేపథ్యంలోనే టెహ్రాన్‌లో మరోసారి ఆందోళనలు చెలరేగాయి. పలు యూనివర్సిటీలకు చెందిన విద్యార్థులు నిరసనలు చేపట్టారు. ఈ పరిణామాలతో ఇరాన్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాగా, ఇరాన్‌లో తొలిదశ అల్లర్లలోనే 7,105 మంది ప్రాణాలు కోల్పోయారని అమెరికాకు చెందిన ఒక మానవ హక్కుల సంఘం తెలిపింది.

## కర్ల రాజేష్ మృతదేహానికి రీ పోస్టుమార్టం నిర్వహించాలి

- ఈనెల 26న రీ పోస్టుమార్టం చేస్తామని నల్గొండ ఎస్పీ హామీ ఇచ్చారు

- చట్టం వెలుగులో రాజ్యాంగాన్ని గౌరవించి పోలీసులు పని చేయాలి

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 .( లోకల్ గైడ్)కోదాడలో పోలీసుల చిత్ర హింసలతో లాకప్ డెత్ కు గురైన కర్ల రాజేష్ మృతదేహానికి రి పోస్టుమార్టం నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ను కలిసి ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలను తెలియజేశారు. అనంతరం మందకృష్ణ మాదిగ మీడియాతో మాట్లాడారు. సూర్యాపేట జిల్లా చిలుకూరు, కోదాడ రూరల్ పోలీసులు కర్ల రాజేష్ పై అక్రమ కేసులు బనాయించి అదుపులోకి తీసుకొని చిత్రహింసలు పెట్టారని పోలీసుల వేధింపులతోనే రాజేష్ లాకప్ డెత్ కు గురయ్యాడని ఆరోపించారు. ఈ కేసులో బాధ్యులైన ఎస్ఐ ని సస్పెండ్ చేయకుండా అణగారిన వర్గాలకు చెందిన సిఐని సస్పెండ్ చేయడం తో పోలీసు ఉన్నతాధికారులు ఎస్పై సురేష్ రెడ్డిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎస్పై ని కాకుండా సిఐని సస్పెండ్ చేయడం చూస్తే వివక్షత స్పష్టంగా కనిపిస్తుందని, కొన్ని వర్గాలు ఎస్సైకి కొమ్ముకాస్తూ కాపాడే ప్రయత్నం చేస్తున్నా యన్నారు. కోర్టు ప్రాంగణంలోనే రాజేష్కు హై కార్డు అనే ఇంజక్షన్ ఇచ్చి పంపారని, సాక్షులను కనుమరుగు చేసే కుట్రలో భాగంగానే దాటవేస్తున్నారని ఆరోపించారు. జాతీయ కమిషన్ నుంచి రాష్ట్ర చీఫ్ సెక్రటరీకి డిజిపి కి నోటీసులు ఇచ్చినా కానీ నేటికీ రీపోస్టు మాత్రం నిర్వహించడం లేదంటే నిర్లక్ష్యం ఎలా ఉందో అర్థమవుతుందన్నారు. పోలీస్ శాఖతో మాకు ఎలాంటి విభేదం లేదని గత 32 సంవత్సరాలుగా శాంతియుతంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని నడిపే మె తప్ప ఏ రోజు కూడా చిన్న ఇబ్బంది కూడా పెట్టలేదని గుర్తు చేశారు. పోలీస్ శాఖలో చట్టాన్ని గౌరవించకుండా రాజ్యాంగాన్ని ధిక్కరించి పనిచేసే పోలీసులపైనే మా పోరాటం తప్ప ఆ శాఖతో ఎలాంటి విభేదం లేదన్నారు. పోలీస్ అధికారులు చట్టం వెలుగులో రాజ్యాంగాన్ని గౌరవించి తమ విధులను నిర్వర్తించాలి తప్ప అధికారంలో ఉన్న వారి మాటలు విని పనిచేస్తే అధికారుల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. రాజేష్ కేసు విచారణ నల్లగొండ ఎస్పీ పర్యవేక్షణలో జరుగుతుందని ఉన్నతాధికారులు చెప్పడంతో విషయాన్ని ఎస్పీకి తెలియజేశామని నల్లగొండ జిల్లాలో పనిచేస్తున్న డీఎస్పీని విచారణ అధికారిగా నియమించినట్లు ఎస్పీ తెలిపారన్నారు. విచారణ చేస్తున్న డిఎస్పి సూర్యపేట పోలీసు ఉన్నతాధికారుల ప్రమేయం లేకుండా నిష్పక్షపాతంగా విచారణ చేయాలని ఆకాంక్షించారు. ఈ విషయంపై నల్లగొండ ఎస్పీ ఈనెల 26వ తేదీన బీబీనగర్ ఎయిమ్స్ వైద్యులతో రాజేష్ మృతదేహానికి రి పోస్ట్ మార్టం నిర్వహిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. పక్క రాష్ట్రం ఏపీలో మర్డర్ కేసును దాసిన పోలీస్ ఉన్నతాధికారులను సస్పెండ్ చేయడంతో పాటు ఓ అధికారిని అరెస్టు కూడా చేయడం జరిగిందని చట్టం ముందు పాలకవర్గం లోని కొంతమంది పాలకులు చెప్పిన మాటలు విని నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేసే అధికారులకు ఇబ్బందులు తప్పవని విషయాన్ని గుర్తు తెచ్చుకోవాలని స్పష్టం చేశారు. సమావేశంలో ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్, ఎం ఈ ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న మాదిగ, లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ జిల్లా నరసింహ, ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు మేడి శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తరి ఏడుకొండలు, నల్లగొండ నియోజకవర్గం ఇంచార్జి బొజ్జ దేవయ్య మాదిగ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయితగోనీ జనార్దన్ గౌడ్, ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ఏర్పుల శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మేరా జాతరలో అమానుష ఘటనపై డీజీపీకి ఫిర్యాదు చేసిన మాజీ మంత్రి

### కుమ్మేరా జాతరలో అమానుష ఘటనపై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డీజీపీకి ఫిర్యాదు చేశారు.




నాగర్ కర్నూల్: కుమ్మేరా జాతర లో అమానుష ఘటనపై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ( డీజీపీకి ఫిర్యాదు చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని కార్యాలయంలోకి వెళ్లి డీజీపీ శివధర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.కాంగ్రెస్ అగ్రకులానికి చెందిన నాయకుడు రజక కులానికి చెందిన రెండు నెలల పసికందును తన్ని చంపినా వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి నిజాలు వెలికితీయాలని , బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట బీసీ కమిషన్ మాజీ సభ్యులు కిషోర్ గౌడ్, ఉపేందర్ చారి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ బాలరాజు యాదవ్, నేతలు స్వామి యాదవ్ ,రాజు తదితరులున్నారు.

## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుపై స్పష్టత ఇవ్వాలని రైతుల విమానాశ్రయం ఏర్పాటులో భాగంగా

భూసేకరణ విషయంలో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట రైతులు బైటాయించి నిరసన తెలిపారు. ఆదిలాబాద్ : విమానాశ్రయం ఏర్పాటులో భాగంగా భూసేకరణ విషయంలో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట రైతులు బైటాయించి నిరసన తెలిపారు. ఎకరాకు రూ.2 కోట్లు పరిహారం ఇవ్వాలని నినాదాలు చేశారు. విమానాశ్రయం ఏర్పాటు చేస్తున్నామని బీజేపీకి ఎంపీ నగశ్ , ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రకటించి మ్యాపు విడుదల చేశారని, దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు .భూముల విషయంలో సర్వే నెంబర్లతో పాటు ఎన్ని ఎకరాలు తీసుకుంటారనే విషయం వెల్లడించాలని కోరారు. ప్రస్తుతం మార్కెట్ విలువ ఎకరాకు రూ.2 కోట్లు ఉందని, భూసేకరణ జరిపితే ప్రభుత్వం ఆ ధర చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు.తమ అవసరాల కోసం భూములను విక్రయించుకుందామంటే ఎయిర్‌పోర్టులో పోతున్నాయ ని ప్రచారం జరగడంతో ఎవరు కొనుగోలు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. భూములు ఏ మేరకు పోతున్నాయి అనే విషయాన్ని కలెక్టర్ స్పష్టం చేయాలంటూ రైతులు డిమాండ్ చేశారు.c

## సిఎస్ఆర్ నిధుల ద్వారా గ్రామ, విద్య అభివృద్ధికి చర్యలు - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### హిందూస్తాన్ కోకో కోలా కంపెనీ ప్రతినిధులతో సిఎస్ఆర్ నిధుల క్రింద చేపట్టె పనులపై ఎం. ఓ.యూ కుదుర్చుకున్న జిల్లా కలెక్టర్



పెద్దపల్లి , ఫిబ్రవరి- 23: (లోకల్ గైడ్)సిఎస్ఆర్ నిధుల ద్వారా గ్రామీణ అభివృద్ధి, విద్యాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హిందుస్థాన్ కోకో కోలా కంపెనీ ప్రతినిధులతో సిఎస్ఆర్ నిధుల క్రింద చేపట్టాల్సిన పనులపై ఎం. ఓ.యూ కుదుర్చుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, హిందుస్థాన్ కోకో కోలా కంపెనీ వారు జిల్లా లో వివిధ ప్రాంతాలలో సిఎస్ఆర్ నిధుల కింద చేపట్టాల్సిన పనుల గురించి ఎంఓయూ కుదుర్చుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.తెలంగాణ రాష్ట్రం సమగ్ర అభివృద్ధి దిశగా బలమైన పరిపాలనతో పాటు సమాజ కేంద్రిత చర్యల ద్వారా ముందుకు సాగుతోంది. పెద్దపల్లి జిల్లాలో మా ప్రధాన ప్రాధాన్యత గ్రామీణ మౌలిక వసతులను దృఢపరచడం, ప్రజా సంస్థలను బలోపేతం చేయడం మరియు స్థానిక వ్యాపారవేత్తలకు అవకాశాలు కల్పించడం. మహిళా సాధికారత, ఉమెన్& యూత్ స్కిల్ డెవలప్మెంట్ ఈ భాగస్వామ్యం ద్వారా విశ్వసనీయ కార్పొరేట్ భాగస్వామ్యాన్ని వినియోగించి, నీటి భద్రత, విద్య మరియు మహిళల ఆధ్వర్యంలోని అభివృద్ధి కార్యక్రమాల వంటి జిల్లా ప్రాధాన్య అంశాలను ముందుకు తీసుకెళ్లడానికి మాకు సహకారం లభిస్తోంది. ప్రాజెక్ట్ రాన×చీజు కింద హెచ్‌సీసీబీ (ఎజజదీ) యొక్క సమగ్ర విద్యాభివృద్ధి గ్రామీణ అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యత కల్పించమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముకుంద్ త్రివేది క్లస్టర్,జూ= హెడ్ శ్వేత పునీత,ప్రజా వ్యవహారాల మేనేజర్ తెలంగాణ కె. కృష్ణ, డీఎంఓ పెద్దపల్లి ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

## సేవా పథంలో 20వ వార్డ్ కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు..

విద్యార్థులకు అండగా, దివ్యాంగులకు తోడుగా..

వార్డు అభివృద్ధికి, పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత..



ఖమ్మం/ వైరా :లోకల్ గైడ్ :నేడు 20వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి ఉండ్రు వరలక్ష్మి, ఉండ్రు శ్యాంబాబు ఆధ్వర్యంలో మానవత్వంతో కూడిన ఒక గొప్ప సేవా కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ " డాక్టర్ కాపా చంద్రకళ", "డాక్టర్ కాపా మురళీకృష్ణ సమక్షంలో ఈ కార్యక్రమం వైభవంగా సాగింది.విద్యార్థులకు ప్రోత్సాహం:వైరా మున్సిపాలిటీ శాంతినగర్ ఎస్టీ కాలనీ తండాలోని ఎం పిపిఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠశాల బ్యాగులను పంపిణీ చేశారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు విద్యే మార్గమని ఈ సందర్భంగా గుర్తుచేశారు.దివ్యాంగులకు ఊతం: నడవలేని స్థితిలో ఉన్న కేలోత్ చంద్రు అనే దివ్యాంగుడికి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు వీల్ చైర్‌ను అందజేశారు.అభివృద్ధిపై హామీ: ఈ సందర్భంగా" డాక్టర్ కాపా మురళీకృష్ణ " మాట్లాడుతూ.. రాబోయే ఐదు సంవత్సరాల కాల పరిధిలో 20వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు మరియు వార్డు అభివృద్ధి కొరకు పూర్తి స్థాయిలో సహకరిస్తానని ప్రకటించారు.ముఖ్య అతిథులు పాల్గొన్న వారు:ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రామకృష్ణ రెడ్డి తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వంకాడోత్ బిక్య, గుగులోత్ లక్ష్మీ బాయి, ఎస్ కె. రహీం (పండు), తేజవత్ నాగేశ్వరరావు, గడసందుల దర్గయ్య, కొర్ర వెంకటేశ్వర్లు, బానోత్ కృష్ణ బాబు, తేజవత్ బాలమ్మ, వంకాడోత్ మని, భూక్యా లక్ష్మి తదితరులు ఈసేవలోభాగస్వాములయ్యారుపేదల సేవయే పరమావధిగా.. వార్డు అభివృద్ధే లక్ష్యంగా మా ప్రయాణం సాగుతుంది.

## ప్రజావాణి కార్యక్రమము లో వచ్చిన ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి - అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్.



సిద్దిపేట జిల్లాలోకల్ గైడ్ తెలంగాణ:సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశము హాలు నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 210 ఫిర్యాదులు వచ్చాయని, జిల్లాలోని



వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ గారికి విన్నవించారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ -ఫ్యూచర్ సిటీ కమిషనర్, సుధీర్ బాబు, డి.ఆర్.ఓ సంగీత.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్చి 4వ తేదీన మహిళా ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం ఆటలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా టి జీ ఓ అధ్యక్షులు డాక్టర్ కే. రామారావు తెలిపారు. ఈ మహిళా దినోత్సవానికి సంబందించిన గోడ పత్రికను సోమవారం కలెక్టరెట్ ఆవిష్కరించారు. ఈ మహిళా దినోత్సవ కార్యక్రమం కోసం మహిళా అధికారులు, సిబ్బందికి మార్చి 7వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడానికి ప్రత్యేక అనుమతినివ్వాలని కలెక్టర్ సి. నారాయణ రెడ్డికి డిఆర్ఓ ద్వారా వినతి పత్రాన్ని సమర్పించిన్నట్లు రంగారెడ్డి జిల్లా టిజీఓ అధ్యక్షులు డాక్టర్ కే రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా అధికారులు శాంతి శ్రీ, రేవతి, అలివేలు, మహేశ్వరి, సైదమ్మ, బాలేశ్వరి, డా.నరేందర్, మసూద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులకు సిద్ధమైన న్యూ సర్పంచ్ లు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 23 : తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం (టి పి ఆర్ ఎ సీ టీ - 2018) ప్రకారం, నూతన సర్పంచ్‌లకు శిక్షణ తరగతులను ప్రారంభించడం జరిగింది. ఈ శిక్షణ తరగతుల ప్రధాన ఉద్దేశ్యం గ్రామ పాలనలో పారదర్శకత, సామర్థ్యాన్ని పెంపొందించడం. సర్పంచ్‌లు తమ విధులు, అధికారాలు, గ్రామసభల నిర్వహణ, నిధుల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండటం, గ్రామాభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం ఈ శిక్షణ తరగతుల ముఖ్య లక్ష్యం అనీ కారేపల్లి మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్ అన్నారు.అదేవిధంగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018లోని నిబంధనలు, సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యుల అధికారాలు, బాధ్యతలపై అవగాహన కల్పించడం.గ్రామ పాలన : గ్రామసభల సక్రమ నిర్వహణ, జనన, మరణాల నమోదు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా మరియు ప్రజారోగ్యం వంటి ప్రాథమిక అంశాలపై శిక్షణ ఇవ్వడం.నిధుల నిర్వహణ: గ్రామ పంచాయతీలకు అందుబాటులో ఉండే నిధులు, బడ్జెట్ రూపకల్పన మరియు పారదర్శకంగా నిధుల ఖర్చుపై అవగాహన కల్పించడం.అభివృద్ధి పథకాలు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో సమర్థవంతంగా, అవినీతికి తావులేకుండా అమలు చేయడం.నైపుణ్యాభివృద్ధి: 24 రకాల వివిధ అంశాలపై, ముఖ్యంగా పల్లె ప్రగతి, పచ్చదనం, పరిశుభ్రత మరియు స్థానిక వనరుల వినియోగంపై సర్పంచ్‌లకు శిక్షణ ఇచ్చి, గ్రామాలను ఆదర్శంగా మార్చడం.డిజిటలైజేషన్: బయోమెట్రిక్ హాజరు మరియు ఆన్‌లైన్ పరిపాలనపై అవగాహన కల్పించడం. ఈ శిక్షణా కార్యక్రమాలు 5 రోజుల పాటు జరిగి, స్థానిక సమస్యలను పరిష్కరించడంలో సర్పంచ్‌లు చురుకైన పాత్ర పోషించేలా తీర్చిద్దిదడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అనీ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాదారం సర్పంచ్ అజ్మీరా ఉమారాణి, పొలంపల్లి సర్పంచ్ హేమలత బాలాజీ, తదితర లా సర్పంచ్ లు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ ఇవ్వాలి రెట్టింపు కార్డులు ఇస్తామని ఉన్నవాటిలో కోతలు

## జీవో 252ని సవరించాలి



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల సానుకూల నిర్ణయం తీసుకోవాలి ప్రభుత్వం నుంచి స్పష్టత వచ్చే వరకు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ నియామక ప్రక్రియను నిలిపి వేయాలి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తు ఉద్యమాలను ఉదృతం చేస్తాం జిల్లా రెవిన్యూ అధికారి సంగీత, డీపీఆర్వో బాలేశ్వరి కి వినతి అందజేత టిడబ్ల్యూజెఎఫ్ రంగా రెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జర్నలిస్టుల ధర్నాజిల్లా నలుమూలల నుంచి బారి సంఖ్యలో హాజరైన జర్నలిస్టులు....రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శేరిబాయి గణేష్, మైల సైదులు వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘు ప్రభుత్వాన్ని




డిమాండ్ చేశారు సోమవారం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట, డెస్క్ జర్నలిస్ట్ లకు , వర్కింగ్ జర్నలిస్టుల అందరికి ప్రభుత్వ గుర్తింపు కార్డును ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నాకు చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘు హాజరైయారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు గణేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, రెట్టింపు అక్రిడిటేషన్ కార్డులు ఇస్తామని చెప్పి నేడు ఉన్నవాటిలో ఎందుకు కోతలు విధిస్తుదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జర్నలిస్టులను ఉద్ధరిస్తున్నామని చెప్పుకుంటూ కొత్త జీవోలు తీసుకొచ్చి వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వకుండా కొత్త సమస్యలు సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫేక్ జర్నలిస్టులను ఏరి వేత పేరుతో వర్కింగ్ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గం మున్సిపాలిటీ మండలలో పనిచేసే జర్నలిస్టులతో పాటు డెస్క్ లో పనిచేసే వారికి కూడా అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టులకు అన్యాయం జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. జీఓ 252 సవరించాకే అక్రిడిటేషన్ కమిటీని నియమించాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. గణేష్, యం. సైదులు జిల్లా కలెక్టర్, డీపీఆర్వో లను డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 252 వర్కింగ్ జర్నలిస్టులు నష్ట పోతున్నార న్నారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వకుండా కోతలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. పనిచేసే జర్నలిస్టు అక్రిడేషన్ కార్డులు తప్ప మరి ఏవి కూడా ప్రభుత్వం ఇవ్వలేని పరిస్థితులు ఉన్నాయని తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం అక్రిడేషన్ కార్డులను సైతం ఇవ్వకుండా ఏండ్ల పాటు పనిచేస్తున్న జర్నలిస్టులను అవమానాల పాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదే విధంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ మరోసారి వర్కింగ్ జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డు లు వచ్చేలా జీవో ను సవరించిన తర్వాతే అక్రిడిటేషన్ కమిటీని నియమించాలని లేదంటే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిఆర్ఓ, డీపీఆర్వో లకు వినతిపత్రం అందజేశారు.జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులను అందించాలని డిమాండ్ చేస్తూ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర శేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలువేరు సురేష్, ఎండి కాజా పాషా, జిల్లా డెస్క్ జర్నలిస్ట్ లు సంఘం రాష్ట్ర నాయకులు అజయ్ కుమార్, రాజేందర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేష్, సుదర్శన్, మణి, నర్సింహారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు క్రాంతి, అంజి, శ్రీశైలం, శ్రీనివాస్, శివ, నియోజకవర్గాల అధ్యక్ష కార్యదర్శులు పల్లటి జగన్, రాఘవేందర్ గౌడ్, శంకర్, సురేందర్, నర్సింహా, భూచ్చన్న, భగవంతు, జర్నలిస్ట్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పెనుబల్లి మండలం - రామచంద్రరావు బంజర్ గ్రామం లో ఎమ్మెల్యే పర్యటన



పెనుబల్లి:లోకల్ గైడ్ :రామచంద్రపురం గ్రామం లో నంద్యాల కృష్ణవేణి, గోపి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన ... సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ...పేద వారికి ఇందిరమ్మ ఇల్లు అందించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్య మంత్రి మంత్రివర్యులు , తుమ్మల ప్రజలు అందరు తరుపున ధన్యవాదములు తెలియజేసిన.,రాగమయి దయానంద్ .. ఈ కార్యక్రమం లో పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు చిన్న స్వామి, రామచంద్రపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు...

## భు నిర్వాసీత రైతులకు పంట దిగుబడి చేసుకునే అవకాశం కల్పించాలి



ఖమ్మం జిల్లా,కారేపల్లి : లోకల్ గైడ్,ఫిబ్రవరి 23 : సీతారామ ప్రాజెక్ట్ కాల్వ కింద భూములు కోల్పోయిన నిర్వాసిత రైతులకు అందులో పండించిన పంట దిగుబడి తీసుకునే అవకాశాన్ని కల్పించాలని చీమలపాడు బాజీ మల్లయ్యగూడెం రెవెన్యూ గ్రామాలకు చెందిన రైతులు అధికారులను కోరారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతులు మాట్లాడుతూ.. సీతారామ ప్రాజెక్టు కింద ఈ ప్రాంతంలో 168 ఎకరాల భూమిని ప్రభుత్వం రైతుల నుండి సేకరించిందన్నారు. రైతులకు పరిహారం చెల్లించిన అధికారులు అందులో ఉన్న పంటను కూడా రైతులే దిగుమతి చేసుకునే విధంగా వీలు కల్పించాలని అధికారులను వేడుకున్నారు. ఈ విషయమై ఇటీవల వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిసి జిల్లా కలెక్టర్‌కు చెప్పిచ్చినట్లు పేర్కొన్నారు. రైతులను పంట దిగుమతి చేసుకోకుండా స్థానిక అధికారులు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో రైతులు బచ్చలి వెంకటేశ్వర్లు, గుజ్జర్లపూడి సైదులు, పాటి రమేష్, పాటి రాంబాబు, పాటి రామయ్య, షేర్ వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, సైదులు, షేర్ మల్లయ్య పాల్గొన్నారు.

## సహాయం చెయ్యడంలో ముందడుగులో ఎస్సై బి. గోపి



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 23 : కారేపల్లి మండలం అప్పాయిగూడెం పంచాయతీ తులిస్య తండ గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి గుడి పహరి నిర్మాణం కొరకు గ్రామస్తులు ఎస్సై బైరు గోపి నీ సహాయం అడగగా తక్షణమే స్పందించి 7,000 / రూపాయలు గల ఇసుక లోడ్ ను కొనుగోలు చేసుకోమని గ్రామస్తులకు సహాయం అందించినారు. గుడికి సహాయం చేసినా ఎస్సై బైరు గోపి కు తులిస్య తండా గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ సర్పంచ్ దండు ప్రవీణ్, గుడి నిర్మాణ ధాత ఎస్ ఎన్ నాయక్, భూక్యా రాములు, గుగులోత్ లచ్చిరాం, భూక్యా కాసనా, వంకుడోత్ హర్ష్య, పాలతీయ లక్ష్మణ, శివ, రాము, శ్రీను, చందర్, రాంజీ, దీ రాములు, ఎ. వినయ్, బన్నీ, లక్క వెంకన్న, తదితరులు, పాల్గొన్నారు.

## సామిని కీ హచ్చు నాయక్ ఘన నీవాళ్లు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 23 : సింగరేణి మండలం భగ్యనగర్ తండా పంచాయతీ సామ్య తండా కీ చెందిన భూక్యా సామిని మరణ వార్త తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ యూవజన అధ్యక్షుడు హచ్చు (హర్ష ) నాయక్ సామిని పారిద్థివా దేహాన్ని సందర్శించి పూల మాలలతో ఘనంగా నీవాళ్లు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి నీ వ్యక్త పరచడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు బానోత్ రాందాస్ నాయక్, స్థానిక నాయకులు హరిదాస్, సాయి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## చైర్ పర్సన్,వైస్ చైర్మన్ లను సన్మానించిన బండి ప్రభాకర్



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి,వైస్ చైర్మన్ రాగం శెట్టి సత్యనారాయణ లను టిపిసిసి ఓబిసి స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ తన స్వగృహంలో శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,బండి ప్రభాకర్ ల సహకారంతో తాను మున్సిపల్ చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు.ఆయన ఆధ్వర్యంలో 13వ వార్డును అన్నివిధాల మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 13వ వార్డు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,పెద్దఎత్తున వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఆటల, సాంస్కృతిక పోటీలలో విజేతలకు ఘన సన్మానం




ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఆటల మరియు సాంస్కృతిక పోటీలలో ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుచుకున్న ఖమ్మం ఆపరేషన్ సర్కిల్ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం ఖమ్మంలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా సూపరింటెండింగ్ ఇంజనీర్ . శ్రీనివాసచారి విజేతలకు అభినందనలు తెలియజేసి, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉద్యోగులు తమ విధుల్లో మాత్రమే కాకుండా క్రీడా మరియు సాంస్కృతిక రంగాలలోనూ ప్రతిభ చూపడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ఉద్యోగుల్లో సత్స్పర్ధ, ఐక్యత మరియు ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ప్రత్యేకంగా మహిళా విభాగంలో సిబ్బంది విశేష ప్రతిభ కనబరిచి పలు బహుమతులు గెలుచుకోవడం గర్వకారణమని అధికారులు అభిప్రాయపడ్డారు.బహుమతులు గెలుపొందినవారు:క్యారమ్స్ ఓపెన్ సింగిల్స్ తృతీయ స్థానం: లావణ్యక్యారమ్స్ ఓపెన్ డబుల్స్ ప్రథమ స్థానం: లావణ్య, లిఖితటేబుల్ టెన్నిస్ (డబుల్స్) ప్రథమ స్థానం: లావణ్య, లిఖితటేబుల్ టెన్నిస్ (సింగిల్స్) ప్రథమ స్థానం: లిఖితవాయిద్య పరికరాలు (రాష్ట్ర స్థాయి) ప్రథమ స్థానం: ఎస్. ఫణి కుమార్ఈ కార్యక్రమంలో డివిజనల్ టెక్నికల్ బాబురావు , ఖమ్మం ఆపరేషన్ డీఈ రామారావు , సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీధర్ అకౌంట్స్ ఆఫీసర్ ఈ. మురళి పీఓ తిరుపతి స్పోర్ట్స్ మెంబర్ ఎస్. జయప్రకాష్ గారు, కల్చరల్ కార్యదర్శి ఎం. ప్రసాద్ గారు పాల్గొన్నారు.విజేతలను శాఖ అధికారులు, సహోద్యోగులు అభినందించారు.

## కుల వివక్ష ప్రదర్శించిన వారిని కఠినంగా శిక్షించాలి




బెల్లంపల్లి (లోకల్ గైడ్)నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మర మండలంలో కుల వివక్ష ప్రదర్శిస్తు,2నెలల పాప మృతికి కారణమైన దుర్మార్గులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు డిమాండ్ చేశారు.సోమవారం బెల్లంపల్లి పట్టణంలో అంబెద్కర్ చౌరస్తాలో మాదిగ హక్కుల దండోరా జిల్లా ప్రధాన కార్యదర్శి అకునూరి రాజ్ కుమార్,జిల్లా అధికార ప్రతినిధి గోగర్ల శేఖర్ ల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన ప్రదర్శనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నాగర్ కర్నూల్ జిల్లాలోని కోమ్మెర మండల కేంద్రంలో మల్లన్న జాతరలో దైవ దర్శనానికి వెళ్లిన బిసి కమ్యూనిటీ రజక కుటుంబం,మరో మాదిగ సామాజిక వర్గానికి చెందిన మహిళపై రెడ్డి అగ్రకుల దురహంకారంతో దైవ దర్శనానికి వెళ్లిన వారిపై కులం తక్కువ అని తీవ్రంగా దాడి చేసి పసి పాప అని కూడా చూడకుండా కాళ్లతో తొక్కి హత్య చేయడం అమానుషమని అన్నారు.ఈ అమానుష ఘటన మన సమాజాన్ని ఎంతో కలచివేసిందని,ఇది మానవత్వాన్ని అవమానపరచే చర్య అని,ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఈ ఘటనకు బాధ్యులైన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన తుకారాం రెడ్డి,మధుకర్ రెడ్డి,శ్రీనివాస రెడ్డి అనే వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి,ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు హత్య కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం అందించడంతో పాటు,కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని అన్నారు.మొన్న సూర్యాపేట,నేడు నాగర్ కర్నూలులో కుల ఆధారిత హింసలకు తెలంగాణ రాష్ట్రంలో స్థానం లేదని ప్రభుత్వం స్పష్టమైన సందేశం ఇవ్వాలని అన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గంగారపు రమేష్,ఇడిగిరాల ప్రసాద్,ఆరేపెల్లి రమేష్,గద్దల కుమార్,పల్లె రమేష్,నాథరి భీమయ్య,కాంపెల్లి సతీష్,ఉండాడి మల్లయ్య,పల్లె రమేష్,ఆరేపెల్లి నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

